VICTORY

విక్టరీ

# అన్నాహజారే



బయోగ్రఫీ సిరీస్

దేశంలో సంచలనం సృష్టించిన ఫకీరు

# అన్నాహజారే

కిసాన్ బాబూరావ్ హజారే

✍

సి.వి.యస్. రాజు

విక్టరీ పబ్లిషర్స్

డోర్. నెం. 30-17-3ఎ, వారణాశివారి వీధి, సీతారాంపురం,

విజయవాడ- 520 002. ఫోన్ : 0866 - 2444156.

# అన్నాహజారే

**(కిసాన్ బాబూరావ్ హజారే)**


©Ln. **I. Ramakumar,** PMJF
Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.



ప్రథమ ముద్రణ - 2015

వెల. రూ. **40-00**


***Also available at:***

**www.newshunt.com**
**www.kinige.com**

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్ - ఆంధ్రప్రదేశ్**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
30-17-3A, వారణాశివారి వీధి,
సీతారాంపురం, విజయవాడ - 2.
ఫోన్ : **0866 - 2444156**

❖ ❖ ❖

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
26-27-77, బాటా షోరూమ్ ఎదురు,
గాంధీనగర్, విజయవాడ-520 003.
ఫోన్ : **(0866) 2570192, 2570309**

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్ - తెలంగాణ**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,
సాయిలక్ష్మి నికేతన్,
రామకృష్ణా హాస్పటల్ ఎదురువీధి,
కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలి అడ్డ, హైదరాబాదు-500027.
ఫోన్ : **(040) 65528228, 24653879**
**(ఫాక్స్) 24745257, సెల్ : 9346771314**

❖ ❖ ❖

**దుర్గా బుక్ డిస్ట్రిబ్యూటర్స్**
# 4-5-172, మొదటి అంతస్తు,
గోఖుల్ టవర్స్, గోఖుల్ చాట్ వెనుక,
హస్మత్‌గంజ్, కోటి,
హైదరాబాద్ - 500 095
ఫోన్ : **(040) 24752801, 64542801**

**లలితా బుక్ డిపో**
15-1-515, షాపు నెం. 1/బి. షికా ఎన్‌క్లేవ్
సిద్ధంబర్ బజార్, హైదరాబాద్ - 500012
ఫోన్ : 040-66825776
సెల్. నెం. 9290061323

**మనవి :** మాచే ప్రచురించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపులలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచిలలోను లభించును. లభించని యెడల మమ్ములను నేరుగా సంప్రదించగలరు. పుస్తకాలలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నా తెలియచేసిన తదుపరి ముద్రణలో సరిచేయగలం. ఏ విషయమైన **ramakumarimmadisetty @yahoo.com** మెయిల్‌కు తెలియ జేయవచ్చును. మీకు కావలసిన పుస్తకాలకు : **SBI online A/c. No. 31712393082** సాయి **వేంకటేశ్వర బుక్ డిపో, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.


***Published by :*** **విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ**



**We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.**

# విషయసూచిక

## పరిచయం


1. బాల్యం - ఉద్యమాలు ........ 5
2. పదవీ విరమణ తరువాత అన్నా జీవితం ........ 7
3. గ్రామ సభ ........ 12
4. మహారాష్ట్రలో అవినీతి నిరోధక ఉద్యమాలు ........ 14
5. సమాచారహక్కు ........ 17
6. బదిలీలను క్రమబద్ధీకరించే చట్టం ........ 20
7. గ్రామసభకి మరిన్ని అధికారాలు ........ 21
8. అన్నా యొక్క సిద్ధాంతం ........ 24
9. అన్నాహజారే - మహాత్మాగాంధీ ........ 25
10. లోక్‌పాల్ బిల్లు ........ 39
11. జన్‌లోక్‌పాల్ బిల్లు ........ 42
12. జన్ లోక్‌పాల్ బిల్లు యొక్క డ్రాఫ్ట్ ........ 44
13. ప్రభుత్వ లోక్‌పాల్ బిల్లుకి, సివిల్ సొసైటీ లోక్‌పాల్ బిల్లుకి తేడాలు ........ 75
14. అన్నాకి మద్దతు పలికిన వ్యక్తులు ........ 79
15. అవార్డులు ........ 80
16. అన్నాసూక్తులు (జంతర్‌మంతర్ నుండి)........ 81

# అన్నాహజారే

## పరిచయం....

అన్నాహజారే అసలు పేరు కిసాన్ బాపట్ బాబూరావ్ హజారే. అతడు తనను తాను ఫకీరు అని పిలుచుకుంటాడు. అతడు బ్రహ్మచారి. అతనికి ఒక కుటుంబం అంటూ లేదు. ఆస్తి లేదు. యాదవ్ బాబా మందిరానికి కలిసి ఉన్న చిన్న గదిలో ఉంటాడు. ఇది అహమ్మద్ నగర్‌లోని రాలేగాఁవ్ సిద్ధిగ్రామంలో ఉంది. ఈ గ్రామంలో పూణేకి 110 కి.మీ. దూరంలో ఉంది. అతని శరీరం బలహీనంగా కనిపించినా, అతని సాహసం, ధైర్యం అద్వితీయం. అతడు జాతినే కదిలించగలిగాడు. ప్రభుత్వం యొక్క అవినీతికరమైన విధానాలకి ఎదురు నిలిచాడు.

అతడు గాంధీజీ అడుగుజాడల్లో పయనించాడు. జనలోక్‌పాల్ బిల్లు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు. అతనిది అహింసాయుత పోరాటం. దేశం కోసం తాను



అంకితమయ్యాడు. జీవితం యొక్క పరమార్థానికి జవాబు దొరకక, నిరాశా నిస్పృహలకు లోనై తన జీవితాన్నే అంతం చేసుకోవాలనుకున్నాడు. కాని వివేకానంద, మహాత్మాగాంధీ, ఆచార్య వినోబాభావే రచనల వల్ల స్ఫూర్తి పొందాడు.

భారత్ – చైనా యుద్ధ సమయంలో సైన్యంలో డ్రైవరుగా చేరి పదిహేను సంవత్సరాలు పనిచేసి, 39 సంవత్సరాల వయస్సులో 1978వ సంవత్సరంలో ఐచ్ఛికంగా పదవీ విరమణ చేశాడు. తన గ్రామానికి తిరిగి వచ్చి గ్రామంలో సంస్కరణలు ప్రారంభించాడు.

అందుకే అన్నాహజారేని ఆధునిక మహాత్మాగాంధీ అన్నారు.

# 1

# బాల్యం - ఉద్యమాలు

మహారాష్ట్రలోని అహమ్మద్‌నగర్ జిల్లా, భింగార్ గ్రామంలో 1940వ సంవత్సరం జనవరి 15వ తేదీన కిసాన్‌బాపట్ బాబూరావ్ హజారే జన్మించాడు. అతడే అన్నాహజారే. అతడు పార్నర్ తాలూకాలోని రాలేగాంవ్ సిద్ధి అనే గ్రామాన్ని అభివృద్ధి చేసినందువల్ల, దానిని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దినందువల్ల గుర్తింపు తెచ్చుకున్నాడు. భారత ప్రభుత్వం 1922వ సంవత్సరంలో పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది.


ఏడుగురి పిల్లలలో అతడు జ్యేష్ఠుడు. అతని బాల్యం చాలావరకు పేదరికంలోనే గడిచిపోయింది. అతని తండ్రి ఆయుర్వేద ఆశ్రమ ఫార్మసీలో ఒక కార్మికుడు. అతని సంపాదన కుటుంబ పోషణకి సరిపోయేది కాదు. 1952వ సంవత్సరంలో అతడు తన ఉద్యోగానికి రాజీనామా చేశాడు. రాలేగాంవ్ సిద్ధి గ్రామానికి వచ్చి తన కుటుంబంతో అక్కడ స్థిరపడ్డాడు. అప్పటికి అన్నా నాలుగవ తరగతి పూర్తి చేశాడు.

తరువాత అన్నా మేనత్త అతనిని బొంబాయికి తీసుకుని పోయి అతని సంరక్షణ బాధ్యతని తీసుకుంది. అక్కడ ఏడవ తరగతి పూర్తి చేశాడు. ఆర్థిక పరిస్థితి యింకా దిగజారడం వల్ల, తన తండ్రి పూర్తి అప్పుల్లో మునిగిపోవడం వల్ల తిరిగి తన గ్రామానికి చేరుకున్నాడు. తండ్రి తనకున్న భూమిలో కొంత భాగం అమ్మివేశాడు. మిగిలిన భాగాన్ని కుదువ పెట్టాడు. అందువల్ల తన తండ్రికి సహాయం చేయడం కోసం దాదర్‌లో ఒక పువ్వుల దుకాణంలో నెలకు 40 రూపాయలకి కుదిరాడు. అయినా డబ్బు చాలడం

లేదు. కొంత అనుభవం సంపాదించిన తరువాత తానే ఒక పువ్వుల దుకాణాన్ని నిర్వహించాడు. ఆ వ్యాపారానికి తోడుగా తన సోదరుల్ని యిద్దర్ని బొంబాయి తీసుకుని వచ్చాడు. రాను రాను ఆ వ్యాపారం నెలకు 700 నుండి 800ల రూపాయిలు సంపాదించిపెట్టింది.

రెండు సంవత్సరాలు అలా గడిచాయి. అన్నాకి చెడు సహవాసాలు అబ్బాయి. కాలాన్ని వృథా చేయడం మొదలుపెట్టాడు. డబ్బుని యిష్టానుసారంగా ఖర్చుపెడుతున్నాడు. అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ ఉండే వ్యక్తులతో తరచు గొడవలు పడుతున్నాడు. తన కుటుంబానికి సక్రమంగా డబ్బు పంపడం లేదు. అతడు చెడిపోయినట్లు గ్రామం అంతా తెలిసిపోయింది. ఒకనాడు ఒక వ్యక్తితో గొడవ పడడంలో ఆ వ్యక్తిని చితకబాదాడు. ఆ వ్యక్తి స్పృహ కోల్పోవడంతో భయపడి దుకాణానికీ, యింటికీ వెళ్ళడం మానివేశాడు.

1960వ సంవత్సరం ఏప్రిల్ నెలలో సైన్యంలో చేరాడు. డ్రైవరుగా విధులు నిర్వర్తించాడు. అతని ఖాళీ సమయాలలో స్వామి వివేకానంద, మహాత్మాగాంధీ, ఆచార్య వినోబాభావేలు రాసిన పుస్తకాలు చదువుతూ ఉండేవాడు. వాటివల్ల అతడు స్ఫూర్తిని పొందాడు. సంఘ సంస్కర్తగా మారాడు.



సైన్యంలో చేరిన వెంటనే అన్నాని శిక్షణ కోసం ఔరంగాబాదు పంపించారు. మొదటగా అతనిని డ్రైవరుగా ఎంచారు. ఒంటరి జీవితం వల్ల అతడు మానసికంగా బాధపడ్డాడు. ఆత్మహత్య చేసుకోవాలని అనిపించింది. కాని అలా చేస్తే తన సోదరిని ఎవరూ వివాహం చేసుకోరని ఆ ప్రయత్నం విరమించుకున్నాడు. సోదరి వివాహం అయిన తరువాత ఆ పని చేయాలనుకున్నాడు.

1965వ సంవత్సరం భారత్‌కీ, పాకిస్తాన్ మధ్యయుద్ధం జరిగింది. అప్పుడు జరిగిన ఒక సంఘటన అతని మనస్సు మీద చెరగని ముద్ర వేసింది. అన్నా ఒక మిలిటరీ ట్రక్కుని నడుపుతున్నాడు. అతనితో పాటు ట్రక్కులో మరికొంతమంది ఉన్నారు. వారు కెమ్కారన్ సరిహద్దువైపు వెళ్తున్నారు. అప్పుడు ఒక పాకిస్తానీ యుద్ధ విమానం వారిపైన

ప్రయాణిస్తోంది. వారు ఆ ట్రక్కుని వదిలి దట్టమైన పొదలలో దాక్కున్నారు. ట్రక్కు మీద బాంబుపడింది. అన్నా తప్ప మిగిలిన వారందరూ చనిపోయారు.

ఇటువంటిదే యింకొక సంఘటన నాగా ల్యాండ్‌లో జరిగింది. అజ్ఞాతంలో ఉన్న నాగాలు ఒక అర్ధరాత్రి సైనిక శిబిరం మీద దాడి చేశారు. ఆ శిబిరంలో ఉన్న వారందరూ చనిపోయారు. అదృష్టవశాత్తు అన్నా అక్కడ లేడు.

జీవితం చాలా విలువైనదనీ, దానిని వృథా చేయకూడదనీ అన్నాకు భావించాడు. భగవంతుడు తనను ఏదో ఉద్దేశంతోనే సృష్టించాడనుకున్నాడు. ఒకనాడు అతడు ఢిల్లీ రైల్వేస్టేషన్ వద్ద ఉండగా వివేకానందుడు రాసిన "జాతి నిర్మాణానికి యువతకు పిలుపు" అను పుస్తకాన్ని చదివాడు. అప్పటి నుండి తాను సంఘసేవ చేయడానికి అంకితమయ్యాడు. అన్నా దైవభక్తి కలవాడు. అతడు హిందూ మత సిద్ధాంతాల్ని ఆధునికులైన వివేకానంద మొదలైన వారి భావాలను అనుసరించి ఒక సిద్ధాంతాన్ని రూపొందించుకున్నాడు. రాలేగాఁవ్ సిద్ధి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించాడు.

1971వ సంవత్సరంలో అన్నాని బొంబాయికి బదిలీ చేశారు. అతడు తరచుగా రాలేగాఁవ్ సిద్ధికి వెళ్తూ ఉండేవాడు. ఆ సమయాలలో ఆ గ్రామంలో ఉన్న యువకులతో చర్చించేవాడు. ఆ గ్రామంలో ఉండే సమస్యలకి పరిష్కారం చూడాలనుకున్నాడు. కాని సంస్కరణ ఎలా మొదలుపెట్టాలో అర్థం కాలేదు. 1974లో అన్నాని జమ్మూకి బదిలీ చేశారు. సైన్యంలో పదిహేను సంవత్సరాలు పనిచేసిన తరువాత 1975 ఆగస్టులో ఐచ్ఛికంగా పదవీ విరమణ చేశాడు. రాలేగాఁవ్ సిద్ధిలో శాశ్వతంగా ఉన్నాడు.

# 2

# పదవీ విరమణ తరువాత అన్నా జీవితం

"నువ్వు దేశానికి ఏమి యిచ్చావు అనేది ముఖ్యం. దేశం నీకు ఏమి యిచ్చిందని అనుకోకు".

అన్నా గాంధీజీ సిద్ధాంతాల ప్రకారం ప్రజలలో నైతిక జీవనం కలగాలని ఆశించాడు. రాలేగాఁవ్ సిద్ధిలో తరుణ్ మండల్ అనే సంస్థని స్థాపించాడు. తరువాత పానీ పూరవత మండళ్ళు స్థాపించాడు. వీటివల్ల ఆ గ్రామంలో సంఘ సంస్కరణలకి శ్రీకారం చుట్టాడు.

"నీరు భూమి ఉపరితలం మీద కనపడకూడదు. భూమికి అడుగున ఉండాలి" అనేది అన్నా సిద్ధాంతం. నీటినిపొదుపు చేయడం వల్ల వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతాయి. సాగునీరు పుష్కలంగా సరఫరా అవుతుంది. రాలేగాఀవ్ కొండకి అడుగున ఉండడం వల్ల అన్నా నీటిని పొదుపు చేసే విధంగా ఆ నీరు భూమిలోకి యింకిపోయి, భూగర్భ జలాలు ఎక్కువయ్యేటట్లుగా ఏర్పాటు చేశాడు. శ్రమదానంతో ఆ గ్రామంలో కాలువలు తవ్వారు. చెక్‌డ్యామ్‌లు, టాంక్‌లు నిర్మించారు. వీటి వల్ల నీటి సమస్య తీరింది. అయితే వారు నిర్మించిన కరకట్ట నుండి నీరు ఉబికి రావడం వల్ల దానిని మళ్ళీ ప్రభుత్వ సహాయంతో నిర్మించాడు. ఆ విధంగా 605 హెక్టార్ల విస్తీర్ణంలో నీరు నిలవ చేయడం జరిగింది.

తరువాత భూమి కోతకు గురికాకుండా, చేశాడు. కొండవాలులో పడే నీటిని గోతులలో పడేటట్లు చేశాడు. గడ్డి పొదలు, మూడు లక్షల చెట్లు కొండవాలులో నాటించారు. అంతేకాక కాలువగట్లు నిర్మించాడు. ఆ గ్రామంలో డ్రిప్ సాగుకూడా ప్రయోగాత్మకంగా చేశాడు. బొప్పాయి, నిమ్మ, మిరప మొదలైనవి నాటాడు. నీటిని ఎక్కువగా తీసుకునే చెరకు సాగు వేయలేదు. చుట్టుప్రక్కల 70 గ్రామాలకు ఆ విధంగా సహాయం చేశాడు. ప్రభుత్వం కూడా ఆ గ్రామాల్ని దర్శించి మెచ్చుకుంది.



సాగు అభివృద్ధి చెందిన తరువాత రైతులు అధిక దిగుబడి యిచ్చే పంటల్ని పండించడం ప్రారంభించారు. నీటిని యీ విధంగా నిలవ చేసే విధానం యితర గ్రామా

లలో కూడా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆలోచించింది. అన్నా యొక్క కృషి వల్ల కరవు కాటకాలతో ఉన్న గ్రామాలు సుభిక్షమయ్యాయి. అంతేకాక, అన్నా యొక్క పట్టుదల వల్ల గ్రామాలలో స్కూళ్ళు, విద్యుత్తు మొదలైనవి వచ్చాయి. ప్రభుత్వం కూడా ఆ గ్రామం మీద ఆసక్తి కనబరిచింది.

## పాల ఉత్పత్తి

వ్యవసాయం తరువాత పాల ఉత్పత్తి గురించి దృష్టి పెట్టాడు అన్నా. ఈ విషయంలో అన్నా ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా, కొంతమంది అన్నా సూచనలతో ఒక సంఘంగా ఏర్పడి ప్రయత్నం చేశారు. వారు కొన్ని పశువుల్ని కొనుగోలు చేశారు. వాటి విస్తరణకు కృత్రిమ గర్భధారణ ప్రకారం ప్రయత్నం చేశారు. పశువైద్యుల సహాయం తీసుకున్నారు. ఆ విధంగా పాల ఉత్పత్తి పెరిగింది. తక్కువ పాలు యిచ్చే వాటికి బదులు సంకర జాతి ఆవుల్ని కొనుగోలు చేశారు. 1975లో పాల ఉత్పత్తి వంద లీటర్లు ఉంటే ప్రస్తుతం రోజుకి 2500 లీటర్లు ఉత్పత్తి జరుగుతుంది. ఈ పాలని సహకార పాల కేంద్రాలకు పంపుతున్నారు. కొంత బాల్వాడీ (పిల్లల కేంద్రాలు)లకు పంపుతున్నారు. ప్రభుత్వం నెలకొల్పిన శిశు సంరక్షణ కేంద్రాలకు కూడా పంపుతున్నారు. ఈ విధంగా వచ్చిన లాభంతో చిన్న ట్రక్కుని, నూర్పిడి యంత్రాన్ని కొన్నారు. ఈ చిన్న ట్రక్కుని పాలని సరఫరా చేయడమే కాక మార్కెట్టుకి కూరగాయల్ని, యితర ఉత్పత్తుల్ని తీసుకుని వెళ్ళడానికి ఉపయోగపడుతుంది. దీనివల్ల దళారుల ప్రమేయం ఉండదు. నూర్పిడి యంత్రాన్ని పంటల్ని కోసే సమయంలో రైతులకు అద్దెకు యిస్తారు.

సహకార సంఘాలు, ప్రైవేటు పాలకేంద్రాలు యీ పాలకు వినియోగదారులు. దీనివల్ల ఉద్యోగాలు రావడమే కాక గ్రామానికి నిధులు కూడా సమకూడాయి. దాదాపు ఒకటిన్నర కోట్ల ఆదాయం వచ్చింది. తలసరి ఆదాయం కూడా పదిరెట్లు పెరిగింది. గ్రామస్తులు ఐక్యతతో మరికొన్ని సదుపాయాలు చేయగలిగారు. పాఠశాలలు, హాస్టళ్ళు, జింఖానాలు, దేవాలయాల పునరుద్ధరణ జరిగాయి. ఈ రోజు రాలేగాంవ్ సిద్ధి గ్రామంలో అనేక సహకార సంఘాలు, విద్యాసంఘాలు, స్త్రీల, యువకుల సంస్థలు ఏర్పడ్డాయి.

## విద్య

1932లో రాలేగాంవ్‌కి ఏకోపాధ్యాయ పాఠశాల ఉండేది. అంటే ప్రాథమిక విద్య మాత్రమే ఉండేది. 1962లో గ్రామస్తులు మరికొన్ని తరగతి గదులు కట్టించారు. 1971వ

సంవత్సరం వచ్చేసరికి జనాభా 1209 మంది. వారిలో 72మంది స్త్రీలు, 290 మంది పురుషులు అక్షరాస్యులయ్యారు. బాలురు ఉన్నత విద్యాభ్యాసం కోసం షిరూర్, పార్నర్ పట్టణాలకి వెళ్లేవారు. బాలికలు ప్రాథమిక విద్యతోనే సరిపుచ్చుకునేవారు. అన్నాహజారే యితర యువకులతో కలిసి అక్షరాస్యతని మెరుగుపరచాలనుకున్నాడు. 1976వ సంవత్సరంలో వారు ఒక ప్రీ-స్కూలుని, 1979లో ఒక హైస్కూలుని ప్రారంభించారు. అంతేకాక ఒక ఛారిటబుల్ ట్రస్టుని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల యీ ట్రస్టు అక్షరాస్యతని అభివృద్ధి చేయడానికి నడుము కట్టింది. నైపుణ్యం గల ఉపాధ్యాయుల్ని నియమించింది.

అయితే యీ ట్రస్టుకి ప్రభుత్వం నాలుగు లక్షలు గ్రాంటు యిచ్చింది. ఈ ప్రోగ్రామ్‌ని నేషనల్ రూరల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఎన్ఆర్ఇపి) అంటారు. రెండు నెలలో కొత్త స్కూలు నిర్మించబడింది. 200మంది విద్యార్థులు ఉండడానికి ఒక వసతి గృహాన్ని కూడా నిర్మించారు. ముఖ్యంగా యీ వసతి గృహం పేద విద్యార్థుల కోసం నిర్మించబడింది. రాలేగాఁవ్ సిద్ధి గ్రామం నుండి పదవ తరగతి 1982లో ఉత్తీర్ణురాలయినది మొట్టమొదటి వ్యక్తి ఒక బాలిక. రాను రాను యీ స్కూలు ద్వారా గ్రామంలో చాలా మార్పులు జరిగాయి. ఈ స్కూలులో 150 మంది విద్యార్థులకు భోజన వసతి కూడా కల్పింపబడింది. ప్రభుత్వ సిలబస్ ప్రకారమే కాక యీ స్కూలులో సాంప్రదాయ వ్యావసాయిక శిక్షణ కూడా యిస్తారు.

## అస్పృశ్యతా నివారణ

రాలేగాఁవ్‌లో కులవ్యవస్థ ఉండేది. కొంతమందిని అస్పృశ్యులుగా పరిగణించేవారు. అయితే తరచు కరవు రావడం వల్లా, దళితులు వ్యవసాయ ఋణాలు తీర్చలేక బాధలు పడుతూ ఉండడం వల్లా కులం ప్రమేయం లేకుండా వారికి సహాయం చేయడానికి ఏకతాటి మీద నిలిచారు. ఇది అస్పృశ్యతా నివారణకి దోహదపడింది. అందరూ కలిసి గ్రామం యొక్క అభివృద్ధి కోసం శ్రమదానం చేయడం కూడా అస్పృశ్యతా నివారణకి సహాయపడింది. ఈ రోజు అన్ని కులాలవారూ కలిసి పండుగలు చేసుకుటున్నారు. గ్రామంలో ఆర్థికంగాను, సాంఘికంగాను దళితులు పరిస్థితి మెరుగుపడింది. గ్రామంలో అందరూ శాంతియుతంగా పరస్పరం సహాయం చేసుకుంటున్నారు. దళితులకి, హరిజనులకి గ్రామస్తులు యిళ్ళు కట్టించారు, బాకీలు తీర్చడానికి సహాయపడ్డారు.

## సామూహిక వివాహాలు

వివాహాలు సందర్భంలో గ్రామస్తులు ఎక్కువ ఖర్చులు పెట్టవలసి వస్తూంది. వారు అప్పుల ఊబిలో కూరుకుని పోతున్నారు. దానినుండి బయటికి రాలేకపోతున్నారు. ఇది అనవసరమైన కార్యక్రమం. అయినా తప్పనిసరిగా చేయవలసి వస్తూంది. రాలేగాంవ్‌లో సామూహిక వివాహాలు ఏర్పాటు చేశారు. దీనివల్ల పెళ్ళిఖర్చులు తగ్గుతాయి. పైగా యువకుల సంఘం భోజన సదుపాయాలు చేస్తుంది. ఆ యువసంఘమే పాత్రలు, లౌడ్‌స్పీకర్లు, మండపం, అలంకరణ మొదలైనవి చేస్తుంది. ఈ పద్ధతిలో 1976 నుండి 1986 వరకు 424 పెళ్ళిళ్ళు జరిగాయి. దీనివల్ల కులవ్యవస్థ నిర్మూలించబడింది.

## మద్యపాన నిషేధం కోసం పోరాటం

సాంఘిక, ఆర్థిక సంస్కరణల దిశగా అన్నా తన యువబృందంతో కలిసి మద్యపానం గురించి పోరాడాడు. రైతుల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పుడు, వారు నిరాశకు గురి అయినప్పుడు సారాబట్టీలు విజృంభించాయి. ఇవి సంఘజీవనంలోకి ప్రవేశించాయి. చాలా కాలం నుండి మద్యపానం తీవ్రమైన సమస్యగా ఉంది. దురదృష్టవశాత్తు దీన్ని నిషేధించే చట్టాలు లేవు. మద్యపానం నిషేధించకపోతే గ్రామంలో సుఖ సంతోషాలు ఉండవు. గ్రామస్తులు యీ సమస్య మీద చర్చించారు. గ్రామంలో మద్యపానం లేకుండా చేయాలని సంకల్పించారు. ఈ తీర్మానం ఒక గుడిలో జరిగింది. ఆ తీర్మానానికి ఎవరూ ఎదురు చెప్పలేకపోయారు. సుమారు ముప్పయి సారాబట్టీలు ఐచ్ఛికంగా మూసివేశారు. అలా మూయని వారి చేత బలవంతంగా మూయింపించారు. చాలా వరకూ మద్యపానం తగ్గిపోయింది. అయినా అక్కడక్కడ యింకా కొంతమంది తాగుతూనే ఉన్నారు. ప్రక్కగ్రామం నుండి తెప్పించుకునివారు తాగుతున్నారు.

అలాంటివారికి గ్రామస్తులు మూడుసార్లు హెచ్చరికలు చేస్తారు. ఇంకా మానకపోతే చితకబాదుతారు. పన్నెండుమంది తాగుతూ పట్టుబడ్డారు. వారికి మూడు హెచ్చరికలు చేశారు. అయినా వారు మానకపోతే వారిని ఒక స్తంభానికి కట్టి కొట్టారు. "ఒక మందు తన బిడ్డయ యొక్క రోగాన్ని నయం చేస్తుందని తెలిస్తే ఆ తల్లి ఆ బిడ్డకు ఎంత చేదుగా ఉన్నా ఆ మందు యిస్తుంది కదా? బిడ్డకి ఆ మందు రుచించకపోవచ్చు. అలాగే తాగుబోతులు శిక్షించబడితే వారి కుటుంబాలు నాశనం కావు" అంటాడు అన్నా.

అన్నా హజారే మద్యపానం నిషేధిస్తూ ఒక చట్టాన్ని రూపొందించమని విజ్ఞప్తి చేశాడు. గ్రామంలో కనీసం 25% స్త్రీలు ఫిర్యాదు చేస్తే చట్టాన్ని రూపొందించమని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాడు. 1949లో బొంబాయి మద్యనిషేధ చట్టం రూపొందింది. దానిని సవరిస్తూ 2009లో మహారాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసింది.

మహిళలు 25శాతం మంది రాతపూర్వకంగా నిషేధించమని దరఖాస్తు చేసుకోవాలి. రహస్యవోటు మహిళలు వేస్తారు. ఆ వోట్లని సాయంకాలం లెక్కిస్తారు. 50 శాతంకి పైగా వోట్లని సాయంకాలం లెక్కిస్తారు. 50 శాతంకి పైగా వోట్లు పడితే కలక్టరు మద్య పానాన్ని నిషేధిస్తాడు. వాళ్ళ లైసెన్సులు రద్దు చేస్తాడు. అలాగే మునిసిపాలిటీలో వార్డుల వారీగా కూడా చేయవచ్చును. తరువాత యింకొక నోటీసు జారీ చేయబడుతుంది. దానిలో లైసెన్సు మంజూరు గ్రామసభ చేయాలని ఉంటుంది.

కొన్ని సందర్భాలలో స్త్రీలు ఆందోళన చేపడితే వారి మీద కేసులు పెట్టేవారు. ఈ విషయంలో అన్నా చాలా గట్టిగా కృషి చేశాడు. 2009వ సంవత్సరంలో వారి మీద కేసులు ఉపసంహరించారు. మద్యపానంతో పాటు పొగాకు, సిగరెట్లు, బీడీల అమ్మకాన్ని నిషేధించాలని నిర్ణయంచారు. దీనిని ఆచరణలో పెట్టడానికి యువసంఘం యిరవై రెండేళ్ళ ముందే హోలీ పండుగను ఏర్పాటు చేసింది. హోలీపండుగని జరపడం అంటే చెడుని, నిర్మూలించడం అన్నమాట. ఆ పండుగ సందర్భంగా పొగాకు, సిగరెట్లు, బీడీలను తగలబెట్టారు. అప్పటి నుండి రాలేగాంవ్‌లో ఒక్క దుకాణంలో కూడా వాటిని అమ్మలేదు. దీని తరువాత క్రమంగా పూర్తిగా నిషేధం అమలులోకి వచ్చింది. స్త్రీలకు శక్తి కలిగింది.

# 3

# గ్రామసభ

గ్రామాలలో సాధారణంగా గ్రామసభలలోనే అందరూ కలిసి ఏ విషయం మీదైనా ఒక నిర్ణయం తీసుకుంటారు. అది ఒక సాంప్రదాయం. గ్రామస్తులు కూడా గ్రామసభలలో పాల్గొంటేనే గ్రామంలో అవసరమైన మార్పులు చేయడానికి అవకాశం ఉంటుంది. 1998 నుండి 2006 వరకు గ్రామసభ చట్టాన్ని మార్పు చేయాలని, అలా మార్పు చేస్తే గ్రామస్తులు కూడా ఆ గ్రామం అభివృద్ధి చెందడానికి తగిన నిర్ణయాలు

తీసుకుంటారు. మొదట్లో మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించలేదు. చివరకు ప్రజలందరూ కలిసికట్టుగా ఒత్తిడి తెస్తే అంగీకరించింది. దీనివల్ల గ్రామస్తులు కూడా పాల్గొని అభివృద్ధికి అయ్యే ఖర్చుల గురించి ఒక మంచి నిర్ణయాలు తీసుకోగలిగారు. గ్రామసభ యొక్క అనుమతి లేకుండా ఖర్చు చేస్తే 20 శాతం గ్రామసభ సభ్యులుపై అధికారికి ఫిర్యాదు చేయవచ్చును. అప్పుడు ఆ అధికారి గ్రామాన్ని సందర్శిస్తారు. ముప్పయిరోజులలోగా అతడు విచారణ జరిపి డివిజనల్ కమీషనర్‌కి నివేదిక అందిస్తారు. కమీషనర్‌కి సర్పంచిని గాని, డిప్యూటీ సర్పంచిని గాని తొలగించే అధికారం ఉంది. మార్పు చేసిన చట్టం వల్ల అన్నా సంతృప్తి చెందలేదు. ఎందుకంటే సర్పంచిని తిరిగి తీసుకునే హక్కులు దానిలో లేదు. కాబట్టి ఆ హక్కు కూడా చట్టంలో చేర్చాలని ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చాడు.

రాలేగాంv్‌లో గ్రామసభ సమావేశాలు తరచుగా జరిగేవి. ఆ సమావేశాలలో గ్రామం యొక్క అభివృద్ధికి అవసరమైన విషయాలు చర్చించేవారు. గ్రామసభలో చర్చించి నిర్ణయించిన తరువాతే నీటి నిలవల గురించి చేపట్టారు. అలాగే మద్యపాన నిషేధం గురించి, చెట్లని నరకడం గురించి, పశువుల మేత గురించి, శ్రమదానం గురించి నిర్ణయాలు తీసుకున్నారు. వోట్లతో నిర్ణయాలు చేసేవారు. సభ్యులలో ఒక విషయం మీద భేదాభిప్రాయం వస్తే అధిక సంఖ్య సభ్యుల నిర్ణయాన్ని పాటించేవారు.

పంచాయితీయే కాకుండా యితర రిజిస్టరయిన సంస్థలు కూడా గ్రామాభివృద్ధికి పనుల్ని చేపట్టేవారు. ప్రతీ యేడాది చివర యీ సంఘాలు వార్షిక నివేదిక గ్రామసభకి యివ్వాలి. జమాఖర్చులు తెలియజేయాలి. సంత్ యాదవ్ బాబా శిక్షణ ప్రసారకమండలి విద్యా విషయకమైన వాటిని చూస్తుంది. వివిధ కార్యకారీ సంఘం రైతుల వ్యవసాయం గురించి, సలహాలు యిస్తుంది. అలాగే సంత్‌యాదవ్ బాబాదూధ్ ఉత్పాదక సహకారసంస్థ పాల ఉత్పత్తిని గురించి సలహాలు యిస్తుంది. ఏడు సహకార సంఘాలు సాగునీటిని గురించి శ్రద్ధ తీసుకుంటాయి. మహిళా ఉత్కర్షమండలి స్త్రీ సంక్షేమం గురించి కృషి చేస్తుంది.

ఇటువంటి కార్యక్రమాల వల్ల రాలేగాంv్ ప్రసిద్ధి ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. అంతేకాక యీ గ్రామం ప్రముఖ పర్యాటక కేంద్రమయింది. ఇక్కడికి యిరుగుపొరుగువారే కాకుండా, విదేశాల నుండి కూడా సందర్శకులు వస్తారు. పరిశోధకులు, విద్యావేత్తలు, రైతులు, ప్రభుత్వోద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మొదలైన వారందరూ సందర్శిస్తారు.

నీటి నిలవల గురించి శిక్షణాకేంద్రాన్ని స్థాపించారు. ఈ కేంద్రంలో సుమారు పద్ధెనిమిదివేలమంది శిక్షణ పొందారు. ఆ గ్రామంలో చాలా అభివృద్ధి జరిగింది. బహుళ అంతస్తుల సౌధాలకు, ఎక్కువ వెడల్పుగా ఉండే రోడ్లకు పరిమితి విధించారు. ఎందుకంటే ఒక ప్రక్క సౌధాల ఎత్తు పెరిగిపోతుంది. మానవ విలువలు క్షీణిస్తున్నాయి. ఈ పరిస్థితి వాస్తవమైన అభివృద్ధిని సూచించదు. ఒక వ్యక్తి తన కాళ్ళమీద స్వతంత్రంగా నిలబడ గలగాలి, తోటివారి అభివృద్ధిని కూడా కాంక్షించాలి. అదే నిజమైన అభివృద్ధి. తానొక్కడే కాకుండా యింకా ప్రపంచం ఉందని గుర్తించాలి. వారిని గురించి కూడా ఆలోచించాలి. పొరుగువారిని గురించి, గ్రామం గురించి, దేశం గురించి కూడా ఆలోచించాలి. ఈ రోజుల్లో అటువంటి వ్యక్తులు తయారవాలి. అటువంటివారు విరాళాల ద్వారా సృష్టించ బడరు. స్థానికంగా అటువంటి నాయకుల్ని తయారు చేసే కార్యక్రమం ప్రతి గ్రామంలోను చేపట్టాలి. సరియైన మానవతావిలువలు, సరియైన ప్రవర్తన వారికి నేర్పాలి. అలా చేయడానికి కొంతమందైనా త్యాగం చేసి, ముందుకి రావాలి.

# 4

# మహారాష్ట్రలో అవినీతి నిరోధక ఉద్యమాలు

1991వ సంవత్సరంలో అన్నాహజారే "భ్రష్టాచార్ విరోధీజన్ ఆందోళన్" (BVJA) అనే ఉద్యమాన్ని ప్రారంభించాడు. రాలేగాంవ్ సిద్ధిలో అవినీతిని రూపుమాపడానికి నడుం కట్టిన ఉద్యమం అది. అదే సంవత్సరంలో నలభైమంది అటవీశాఖాధికారులకి, కలప వ్యాపారుల మధ్య జరిగిన వివాదానికి వ్యతిరేకంగా అన్నాహజారే పోరాడాడు. ఫలితంగా కొంతమంది అటవీశాఖాధికారులు బదిలీ అయ్యారు. కొంతమందిని తాత్కాలికంగా ఉద్యోగాలు నుండి తొలగించారు.

అంతకుముందు 1985-86లలో దేశం విద్యుత్తు కొరత ఏర్పడింది. దానివల్ల నీటిపంపులు పని చేయలేదు. పైగా విద్యుత్ప్రవాహంలో ఏర్పడిన హెచ్చు తగ్గుల వల్ల పంపులు కొన్ని కాలిపోయాయి. దీనివల్ల వ్యవసాయం దెబ్బతింది, రైతులు చాలా నష్ట పోయారు. ప్రభుత్వానికి ఎన్ని పర్యాయాలు విజ్ఞప్తులు చేసిన ఫలితం కలుగలేదు. అందువల్ల అన్నా నిరాహారదీక్ష చేపట్టాడు. ఎనిమిది రోజులు నిరాహార దీక్ష చేసిన తరువాత అన్నా బాగా నీరసించిపోయాడు. ఆయనను అహమ్మద్‌నగర్‌లో ఒక హాస్పిటల్‌లో చేర్పించారు.

రాను రాను ఆయన ఆరోగ్యం క్షీణించింది. రైతులందరూ రహదారుల్ని నిర్బంధించారు. అటువంటి పనులు చేసి ప్రజల్ని యిబ్బంది పెట్టవద్దని అన్నా చెప్పినా వాళ్ళు వినలేదు. ఈ ఆందోళనలో పదివేలమంది పురుషులు, పన్నెండువందలమంది మహిళలు పాల్గొన్నారు.

రహదారి దిగ్బంధాన్ని తొలగించడానికి పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఆందోళన కారులకి, పోలీసులకి మధ్య వాగ్వాదాలు, తోపులాటలు జరిగాయి. పోలీసులు లాఠీలు ఝుళిపించారు. ఆందోళనకారులు పోలీసుల మీద రాళ్ళవర్షం కురిపించారు. గుంపుని చెదరగొట్టడానికి అదనంగా బలాలు దిగాయి. నలుగురు రైతులు చనిపోయారు. ఏడుగురు గాయపడ్డారు. ఇంకా నిరాహారదీక్షని కొనసాగిస్తే అమాయకప్రజలు ప్రాణాలు కోల్పోతారనే ఉద్దేశంతో అన్నా తన దీక్షని విరమించాడు.

"ఆదర్స్‌గాఁవ్ యోజన" పథకాన్ని అమలు చేసే బాధ్యతని ప్రభుత్వం అన్నాకి అప్పగించింది. రాలేగాఁవ్ ఎలా అభివృద్ధి చెందిందో ఆ విధంగా అభివృద్ధి చెందాలని చెప్పింది. ఈ బాధ్యత అన్నాకి అప్పగించడానికి కారకులు అచ్యుతరావ్ పట్వర్ధన్. "భారత్ ఛోడో ఆందోళన్" ఉద్యమం ఏభై సంవత్సరాలు నిండిన సందర్భంగా అచ్యుతరావ్ ప్రభుత్వాన్ని కోరినందువల్ల ఆ బాధ్యత అన్నాకి యిచ్చింది.

అన్నా రాష్ట్రమంతా పర్యటించి యీ కార్యక్రమాన్ని అమలు జరపడానికి మూడు వందల గ్రామాల్ని ఎంచుకున్నాడు. కాని ప్రభుత్వంలో కూడా అవినీతి ఉండడం వల్ల అన్నా చేపట్టిన కార్యక్రమం సాఫీగా అమలు జరగలేదు. అందువల్ల అవినీతి నిర్మూలనకి



అన్నా పోరాటం సాగించాడు. అవినీతి ఉంటే అభివృద్ధి జరగదు. అందువల్ల 1991లో "భ్రష్టాచార్‌విరోధీ జన్ ఆందోళన్" ని ప్రారంభించాడు. 42మంది అటవీశాఖాధికారులు ప్రభుత్వాన్ని మోసం చేసి కోట్ల రూపాయలు కూడబెట్టారని అన్నాకి తెలిసింది. ఆయనకి తగిన సాక్ష్యాధారాలు కూడా లభించాయి. వాటిని ప్రభుత్వానికి తెలియజేశాడు. ప్రభుత్వం ఆ అధికారుల మీద చర్య తీసుకోవడానికి వెనుకాడింది. దానికి కారణం ఒక మంత్రి యొక్క హస్తం ఆ అవినీతిలో ఉండడమే.

అన్నాకి బాధ కలిగింది. తనకు యిచ్చిన పద్మశ్రీ బిరుదాన్నీ, వృక్షమిత్ర బిరుదునీ ప్రభుత్వానికి తిరిగి యిచ్చివేశాడు. అవినీతిపై యింకా పోరాడాలని అతడు ఆలందిలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు. చివరకు ప్రభుత్వం లొంగి ఆ అధికారుల మీద చర్య తీసుకుంది. ఆరుగురు మంత్రులు రాజీనామా చేశారు. నాలుగువందలమంది ఉద్యోగుల్ని బర్తరఫు చేశారు. అంతమంది మీద చర్య తీసుకున్నంత మాత్రాన అవినీతి ఆగదు. సంస్థలే, ప్రభుత్వమే క్షాళన చేయబడాలి. అందువల్ల అన్నా సమాచార హక్కు కోసం పోరాటం మొదలుపెట్టాడు. ప్రభుత్వం అతని విజ్ఞప్తుల్ని పెడచెవిన పెట్టింది. అతడు తన ఆందోళనని 1997లో చారిత్రాత్మకమైన అజాద్ మైదానంలో ప్రారంభించాడు. సమాచార హక్కు యొక్క ప్రాధాన్యతని యువకులకు తెలియజేయడానికి అతడు రాష్ట్రమంతటా పర్యటించాడు. తప్పకుండా సమాచార హక్కు చట్టాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కాని అమలులోకి రాలేదు. అసెంబ్లీలోగాని, పార్లమెంటులోగాని యీ అంశం చర్చకు రాలేదు. కాని అన్నా ప్రభుత్వాన్ని తేలిగ్గా వదలలేదు. తన ఆందోళనని సాగిస్తూనే ఉన్నాడు. ఆమరణ నిరాహార దీక్ష మొదలుపెట్టాడు. పన్నెండు రోజుల దీక్ష తరువాత రాష్ట్రపతి దాని మీద సంతకం చేశాడు. దానిని 2002వ సంవత్సరం నుండి అమలు జరపమని ఆదేశించాడు. తరువాత అదే 2005లో జాతీయ సమాచార హక్కు చట్టంగా మారింది. అన్నా యొక్క ప్రారంభదశ. అతడు 12000 కి.మీ. రాష్ట్రం అంతటా పర్యటించి చట్టం గురించి అవగాహన కలిగించాడు. ఒక లక్ష కాలేజీలను సందర్శించాడు. 24 జిల్లాలలో ప్రజా సమావేశాలు నిర్వహించాడు. తరువాత ప్రతి రోజు రెండు మూడు సమావేశాలు ఏర్పాటు చేశాడు. పోస్టర్లు, బ్యానర్లు కట్టించాడు. లక్ష కరపత్రాల్ని పంచిపెట్టాడు. ప్రజలకు యీ హక్కు గురించి పూర్తి అవగాహన కలిగింది.

# 5

# సమాచార హక్కు

2000ల సంవత్సర ప్రాంతంలో అన్నా మహారాష్ట్రలో నడిపిన ఉద్యమం వల్ల ప్రభుత్వం యిదివరకు బలహీనంగా ఉన్న చట్టాన్ని సరిచేసి మహారాష్ట్ర సమాచార హక్కు చట్టాన్ని రూపొందించినది. 2005లో చేయబడిన సమాచారహక్కు చట్టానికి యిదే ఆధారం. ఇది రాష్ట్రపతి ఆమోదం పొందింది.

"సమాచారాన్ని పొందే స్వేచ్ఛ ఉంటే తప్ప అవినీతి నిరోధించబడదు" అంటాడు హజారే. హజారే గురించి స్కాట్ యిలా అంటాడు, "2003లో సమాచార హక్కు చట్టం రావడానికి కారణం అన్నాహజారే యొక్క నిరాహార దీక్ష" 2004వ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో సమాచారహక్కుచట్టం అమలులోకి రావాలని అన్నా మళ్ళీ నిరాహారదీక్షపూనాడు.




2006వ సంవత్సరం జులైలో 2005వ సంవత్సరపు చట్టాన్ని మార్పు చేయడానికి యూనియన్ క్యాబినెట్ నిశ్చయించింది.

# అన్నాహజారే

భారతదేశం 1950, జనవరి 26వ తేదీన మొదటి రిపబ్లిక్ దినోత్సవాన్ని జరుపుకుంది. కాని రిపబ్లిక్ అంటే ప్రజలకి సరియైన అవగాహన లేదు. ప్రభుత్వం అనేక విధాలుగా రెవెన్యూని సంపాదిస్తుంది. కాని ఆ డబ్బు ప్రజలది. వారే తమ ప్రతినిధుల్ని లోకసభకి, విధాన్‌సభకి పంపారు. ఆ డబ్బు సక్రమంగా వినియోగపడేటట్లు వారు చూడాలి. ప్రతినిధులు ప్రజాసేవకులు కదా? ప్రజల తరువాతే వారి స్థానం. ఈ వాస్తవాన్ని తెలుసుకోవడానికి ప్రజలకి అరవై సంవత్సరాలు పట్టింది. స్వార్థపరులైన వారు ప్రజలకి యీ విషయాన్ని తెలియజేయకుండా, అవగాహన కల్పించకుండా రహస్యంగా ఉంచారు. ప్రజాస్వామ్యదేశమైన భారతదేశంలో నిజానికి ప్రజలే పాలకులు.

భారత రాష్ట్రపతి I.A.S., I.P.S., I.F.S. అధికారుల్ని తానే నియమిస్తాడు. వారు కూడా ప్రజాసేవకులే. ప్రజలకి సేవ చేయడం వారి విధ్యుక్త ధర్మం. కాని జరుగుతూ ఉన్నది దీనికి భిన్నంగా ఉంది. ఈ ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల్ని బానిసలుచేసి తాము యజమానులయ్యారు. వారు దేశాన్నే పాలిస్తున్నారు.

మహారాష్ట్రమే మొదటిసారిగా సమాచార హక్కు కోసం పోరాడింది. సామాన్యుడు ప్రజాప్రతినిధుల్ని తాము కష్టపడి సంపాదించిన డబ్బుని వారు ఎలా ఉపయోగిస్తున్నారో తెలుసుకోవలసిన హక్కు ఉంది. అన్నా అటువంటి చట్టం చేయాలని ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చాడు.

మొదటి ఆందోళన ముంబయిలోని అజాద్ మైదానంలో 1997లో జరిగింది. విధాన సభా సమావేశాలు చాలా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలు చేసింది. కాని ఆచరణ మాత్రం శూన్యం. అన్నా ఆందోళనల్ని, ధర్మాల్ని, మౌన ప్రదర్శనల్ని, నిరాహారదీక్షల్ని తీవ్రతరం చేశాడు. ప్రభుత్వాన్ని అలసత్వం నుండీ, నిద్రావస్థ నుండీ మేల్కొల్పడానికి సర్వవిధాలా ప్రయత్నించాడు.

అతడు రాష్ట్రమంతటా విస్తారంగా పర్యటించాడు. అనేక సమావేశాలలో ప్రసంగించాడు. కాలేజీలలో విద్యార్థుల చేత కార్యక్రమాల్ని నిర్వహింపచేశాడు. పోస్టర్లు, బ్యానర్ల ద్వారా తెలియజేశాడు. కరపత్రాలు పంచి పెట్టాడు. ఎందుకంటే ప్రజలు జాగృతులు కావాలి. వారు సమాచార హక్కు అంటే ఏమిటో తెలుసుకోవాలి. అది వారి ప్రాథమిక హక్కు.

చావో – రేవో అనే విధానంలో అన్నా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాడు. ముంబయిలోని అజాద్ మైదానంలో 2003, ఆగస్టు 9వ తేదీన యీ దీక్ష ప్రారంభించాడు.

ప్రభుత్వం అంగీకరించే వరకు దీక్షమాననని, ప్రాణత్యాగమైనా చేస్తానని ప్రతిజ్ఞ చేశాడు. కాని ప్రభుత్వం పెడచెవిన పెట్టింది.

చివరకు పన్నెండవ రోజున మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశాడు. మహారాష్ట్రలో సమాచారహక్కు చట్టం అమలులోకి వచ్చింది. ఇది ప్రజాస్వామ్యం యొక్క ఘనవిజయం, సామాన్యుడికి ప్రజాప్రతినిధుల గురించి, నిధుల వినియోగం గురించి అడిగే హక్కు లభించింది.

ఈ చట్టమే రిపబ్లిక్ దినోత్సవం నాడే అమలు చేయబడి ఉంటే ప్రజాస్వామ్యం యింకో విధంగా ఉండేది. పరిపాలనలో పారదర్శకత, ప్రభుత్వ బాధ్యత ఉండేవి. అవినీతి చాలా వరకు అరికట్టబడి ఉండేది. బ్రిటిషువారు భారతదేశాన్ని విడిచివెళ్ళిన 58 సంవత్సరాల వరకు కూడా బ్రిటిషువారి "సమాచార రహస్య చట్టం" అమలులో ఉందంటే విచిత్రంగా లేదూ?" ఈ చట్టాన్ని ఏ ప్రభుత్వమూ సవరించలేదు. ఎందుకంటే దాని వల్ల సామాన్యుడు దోచుకోబడుతున్నాడు. అవినీతి జరగడానికి అవకాశం ఉంది.

అన్నాహజారే ఉద్యమం వల్ల సామాన్యుడికి సమాచారాన్ని తెలుసుకునే హక్కు లభించింది. ప్రతి పౌరుడికీ తాను కట్టిన డబ్బు ప్రభుత్వం ఎలా ఖర్చు పెడుతూందో తెలుసుకునే హక్కు ఉంది. రహస్య సమాచారం అనే ముసుగులో బహిరంగంగా తెలియవలసిన సమాచారాన్ని రహస్యంగా ఎందుకు ఉంచవలసి వచ్చింది? అది ప్రశ్నగానే మిగిలిపోయింది.

ఈ చట్టం వల్ల పరిపాలన పారదర్శకత కలిగింది. పది లేక యిరవై రూపాయిలు చెల్లిస్తే సామాన్యుడికి సమాచారం లభిస్తుంది. దీనివల్ల మంచిపాలన లభిస్తుంది. ఆరోగ్య కరమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. ఈ చట్టం ప్రతి గ్రామానికి చేరితే 80-85శాతం అవినీతిని నిర్మూలించబడుతుంది. ఇదివరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదరిక నిర్మూలన కార్యక్రమాలు మొదలైనవి పదిశాతం మాత్రమే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలిగాయి. ఎందుకంటే అప్పుడు అవినీతి అధికంగా ఉంది. నిధులు అవినీతిపరుల జేబులలోకి పోయాయి, రాజకీయ నాయకుల బ్యాంకులలోకి పోయాయి. ఈ చట్టం వల్ల పేద ప్రజలు తమకు రావలసిన వాటిని పొందడానికి అవకాశం కలుగుతుంది.

సమాచార హక్కు చట్టం వల్ల అవినీతిని నిరోధించడానికి అవకాశం కలుగుతుంది. రాజకీయ నాయకులు భయపడతారు. ప్రధాని మన్మోహన్ సింగు యీ బిల్లుని సవరించ డానికి పెట్టాడు. ఆ సవరణలు జరిగితే చట్టం యొక్క ఉద్దేశమే దెబ్బతింటుంది. హక్కులు

పోతాయి. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన 58 సంవత్సరాలు తరువాత కూడా యీ చట్టం అమలుకు నోచుకోలేదు. ఆ సవరణలు చేయకూడదని పూణే దగ్గర ఉన్న ఆలంది వద్ద హజారే ఆమరణ నిరాహార దీక్ష పూనాడు.



దీక్ష పూనిన రెండు రోజులలోనే మహారాష్ట్రలోని ప్రజలందరూ అన్నాకి మద్దతుగా ఆందోళన చేపట్టారు. తొమ్మిది ప్రదేశాలలో వారు 'రైల్-రోకో' ఆందోళన నిర్వహించారు. రాను రాను యీ ఆందోళన భారతదేశంలో యితర ప్రదేశాలకి ప్రాకింది. అమెరికాలో ఉన్న కొందరు భారతీయులు కూడా అన్నాకి మద్దతిచ్చారు. అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగు ఆ సవరణలు చేయమని ఒక మంత్రిని పంపి అన్నాకి తెలియజేశాడు. అన్నాని దీక్ష విరమించమని కోరాడు. తొమ్మిదవ రోజున అన్నా దీక్ష విరమించాడు.

## 6

# బదిలీలను క్రమబద్ధీకరించే చట్టం

ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేసే సరియైన విధానం భారత ప్రభుత్వానికి లేదు. అందువల్ల ప్రజాప్రతినిధులు, సీనియర్ ప్రభుత్వోద్యోగులు వారి అధికారాన్ని దుర్వినియోగం చేశారు. వారి యిష్టానుసారంగా బదిలీలు చేశారు. ఈ ప్రక్రియలో వారు లంచాలు తీసుకున్నారు. డబ్బు చేతులు మారింది.

ప్రజాప్రతినిధులు నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల్ని యితర ప్రదేశాలకి బదిలీ చేసి, తమ బంధువుల్ని ఆ ఖాళీలలోకి బదిలీ చేసుకున్నారు. ఖాళీల భర్తీ సక్రమంగా జరగలేదు. నిజాయితీపరులకు అన్యాయం జరిగింది. ఈ అన్యాయాన్ని అరికట్టడానికి అన్నా పూనుకున్నాడు. ఏ ఉద్యోగిని కూడా మూడు సంవత్సరాలు ఒకే చోట పని చేయ నీయకుండా బదిలీ చేయకూడదనే చట్టం చేయాలని ఆందోళన ప్రారంభించాడు. మూడేళ్ళకి మించి ఉద్యోగి ఒకే చోట పని చేయకూడదు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వోద్యోగులు దీనిని వ్యతిరేకించారు. ఎందుకంటే వాళ్ళ ప్రాబల్యం తగ్గిపోతుంది. చట్టం చేశారు. దీనివల్ల నిజాయితీపరులైన ఉద్యోగులకు ఊరట లభించింది.

## 7

# గ్రామసభకి మరిన్ని అధికారాలు

**కేం**ద్రప్రభుత్వంలోను, రాష్ట్ర ప్రభుత్వంలోను లోక్‌సభ, విధానసభ ఉన్నట్లుగా, గ్రామంలో గ్రామసభయే పార్లమెంటు. భారత రాజ్యాంగం ప్రకారం ఏ గ్రామస్తునికయినా 18 సంవత్సరాలు వయస్సు దాటితే గ్రామసభకి సభ్యుడవుతాడు. దానికి ఎన్నికలు అవసరం లేదు. దానికి స్వతంత్ర ప్రతిపత్తి ఉంది. అయితే లోకసభకి, విధానభకి ఎన్నుకోడానికి గ్రామసభ పాల్గొనవచ్చును. అభివృద్ధి కార్యక్రమాలు జరపవలసి వచ్చినప్పుడు ప్రభుత్వం లోక్‌సభని గాని, విధానసభని గాని సలహా అడుగుతుంది. అదేవిధంగా గ్రామపంచాయితీలో గ్రామస్థాయిలో ఎన్నుకోబడినవారు గ్రామసభ సలహా తీసుకోవాలి.

సుమారు ఏడేళ్ళ పర్యంతం అన్నా గ్రామసభకి మరిన్ని అధికారాలు ఉండాలని ఆందోళన చేస్తూనే ఉన్నాడు. చివరకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టవలసి వస్తే గ్రామ పంచాయితీ గ్రామ సభయొక్క ఆమోదం పొందాలి. ఈ నియమాన్ని ఉల్లంఘిస్తే జిల్లా పరిషత్తు ముఖ్య కార్యాధికారి విచారణని ఒక మాసం లోపుగా జరిపి, అతడు డబ్బు దుర్వినియోగం అయిందని నమ్మితే తన నివేదికను డివిజినల్ కమీషనర్‌కి పంపుతాడు. అతడు సర్పంచినిగాని, ఉప సర్పంచినిగాని కొంతకాలం తొలగించవచ్చును లేదా పూర్తిగా తొలగించవచ్చును.

ఈ చట్టం వల్ల గ్రామోద్ధరణ కార్యక్రమాలలో పారదర్శకత కలిగింది. చాలావరకు అవినీతి తొలగింది. ప్రజాస్వామ్యంలో ప్రతిపౌరుడు తన ప్రతినిధిని ఎన్నుకోవచ్చును. తిరిగి ఆ ప్రతినిధిని తొలగించమని కోరే హక్కు కూడా ఉంది. ఈ చట్టం వల్ల ప్రతి పౌరుడికి అటువంటి హక్కు వచ్చింది. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం ప్రతిష్ఠించబడింది. ప్రతి పౌరునికి యీ చట్టం గురించి అవగాహన కలిగించడం, విద్యావ్యాప్తి యీ నాటి ప్రథమ కర్తవ్యం.

## పదేళ్ళ పోరాటం

పది సంవత్సరాలపాటు అన్నాహజారే యొక్క జీవితం పోరాటాలతోనే గడిచి పోయింది. ఒక ప్రక్క పౌరుల హక్కుల కోసం, సమాచార హక్కు కోసం చట్టాలు చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశాడు. అంతేకాక గ్రామసభకి మరికొన్ని అధికారాల కోసం, బదిలీల క్రమబద్ధత కోసం, మద్యపాన నిషేధం కోసం, కార్యాలయాలలో జరిగే జాప్యం గురించీ తన గొంతు విప్పుతూనే ఉన్నాడు.

1995 సం॥ మార్చి 11వ తేదీన భారతీయ జనతాపార్టీ– శివసేన సంయుక్తంగా అధికారంలోకి వచ్చినప్పుడు అన్నా అవినీతిని నిర్మూలించడానికి తగిన చర్యలు తీసుకో వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ వచ్చాడు. పదిహేను పర్యాయాలు ప్రభుత్వానికి లేఖలు రాశాడు. సమావేశాలు కూడా జరిపాడు. 1998, జనవరి 12వ తేదీన సమాచార హక్కు చట్టం చేయమని ప్రభుత్వానికి లేఖ రాశాడు. 1995, ఏప్రిల్ 6వ తేదీన ముంబయిలోని అజాద్ మైదానంలో ధర్నా కూడా చేశాడు. ప్రభుత్వం పట్టించుకోలేదు. 1998–99 సంవత్సరాల కాలంలో సమాచార హక్కు చట్టం ప్రవేశపెట్టమని పది పర్యాయాలు ప్రభుత్వానికి లేఖలు రాశాడు. ఈలోగా కాంగ్రెస్ –ఎన్.సి.పి. సంయుక్తంగా అధికారంలోకి వచ్చింది. కొత్త ప్రభుత్వానికి కూడా అయిదు పర్యాయాలు విజ్ఞప్తి చేశాడు. 2000 సం॥ ఏప్రిల్ 6వ తేదీన ప్రభుత్వానికి వెంటనే చట్టం చేయకపోతే మే 1వ తేదీ నుండి కలక్టరు కార్యాలయం వద్ద ధర్నా చేస్తామనీ, తాను మే 20 నుండి నిరాహారదీక్ష చేపడతాననీ హెచ్చరించాడు.

ధర్నాలు మే 2వ తేదీ నుండి ఒక ప్రణాళిక ప్రకారం చేపట్టారు. ఈ ధర్నా వాయిదా పడింది. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం సాంకేతిక సమాచారం గురించి ఒక బిల్లును అమలులోకి తెచ్చింది. ఒక ఏడాది గడిచింది. అన్నా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూనే

ఉన్నాడు. పధ్నాలుగు పర్యాయాలు లేఖలు రాసి, మంత్రులతో సమావేశాలు జరిపాడు. 2001వ సంవత్సరం మార్చి 1వ తేదీన తాను రాష్ట్రవ్యాప్తంగా మౌనపోరాటం చేస్తానని లేఖ రాశాడు. వచ్చే సమావేశంలో ఆ బిల్లుని ప్రవేశపెడతానని ముఖ్యమంత్రి వాగ్దానం చేశాడు. వాగ్దానం చేసిన తరువాత 81 రోజులు గడిచాయి. అన్నా విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నాడు. 2001 మార్చి 1వ తేదీన మళ్ళీ రాశాడు. తన స్వగ్రామమైన రాలేగాంవ్‌లో మౌనపోరాటం చేస్తానన్నాడు. 2001, ఆగస్టు 9వ తేదీన మౌనపోరాటం ప్రారంభించాడు. ఆ రోజు మహారాష్ట్రమంతటా ప్రజలు ఆందోళన చేపట్టారు.

నాలుగు రోజుల తరువాత న్యాయశాఖామంత్రి న్యాయమూర్తి విలాస్ కాకా ఉండాల్కర్ కలిసి అన్నాతో చర్చించడానికి రాలేగాంవ్ సిద్ధికి వచ్చారు. వారు అన్నాని ముఖ్యమంత్రితోను, ప్రధాన కార్యదర్శితోను ఫోనులో మాట్లాడించారు. వారు యిచ్చిన వాగ్దానంతో అన్నా మౌనపోరాటాన్ని విరమించాడు. తరువాత ఏడాదిన్నర గడిచింది. అన్నా పదిమేను లేఖలు రాశారు. ప్రభుత్వం ఏ చర్యా తీసుకోలేదు. 2002, సెప్టెంబరు 21వ మళ్ళీ మౌనపోరాటం ప్రారంభించాడు. అయిదు రోజుల తరువాత దిలీప్‌వాల్సే పాటిల్, శివాజీరావ్ కాడిలే, శివాజీరావ్ మోగే, ఆర్.ఆర్. పాటిల్ అనే మంత్రులు అన్నాతో చర్చించడానికి రాలేగాంవ్ వచ్చారు. ముఖ్యమంత్రినుండి రాతపూర్వకంగా హామీ యిచ్చిన తరువాత పోరాటాన్ని విరమించాడు. 2002వ సంవత్సరం అక్టోబరు30వ తేదీన అన్నా ముఖ్యమంత్రిని ప్రధానకార్యదర్శిని కలిశాడు. మళ్ళీ వాళ్ళు వాగ్దానం చేశారు.

ప్రభుత్వం తన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదు. అందువల్ల తాను మళ్ళీ జనవరి 21వ తేదీని ముంబయిలో ఫిబ్రవరి 20వ తేదీ నుండి ఆందోళన మొదలుపెడతానని హెచ్చరించాడు. ఈలోగా మహారాష్ట్రకి సుశీల్‌కుమార్ షిండే ముఖ్యమంత్రి అయ్యాడు. అతడు తాను మంత్రులతో చర్చించి పరిష్కారమార్గాన్ని తెలియజేస్తానని అన్నాకి హామీ యివ్వడంతో తన ఆందోళనని వాయిదా వేశాడు. ఫిబ్రవరి 17వ తేదీన సెక్రటేరియట్‌లో సమావేశం జరిగింది. తరువాత షిండే తగిన చర్య త్వరలోనే తీసుకుంటానని అన్నాకి తెలియజేశాడు.

ఈసారి కూడా ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదు. 2003, ఆగస్టు 9వ తేదీ నుండి తాను ఆందోళన ప్రారంభిస్తానని ప్రభుత్వాన్ని హెచ్చరించాడు. ఆ విధంగానే ముంబయిలోని అజాద్ మైదానంలో తాను నిరాహారదీక్ష చేపట్టాడు. రాష్ట్రం నలుమూలల నుండి జనం వేలాదిగా వచ్చి అన్నాకి మద్దతు తెలిపారు. వారు కలక్టరు కార్యాలయాల వద్ద ఆందోళన

చేశారు. ఈ ఆందోళన వల్ల ప్రభుత్వం మీద ఒత్తిడి పెరిగింది. తమ ప్రభుత్వం పతనమవుతుందనే భయం పెట్టుకుంది. కేంద్రానికి అన్నా దీక్ష మొదలైన పన్నెండవ రోజున రాష్ట్రపతి బిల్లు మీద ఆమోద ముద్ర వేసి 2002 నుండి ఆ చట్టం అమలులోకి రావాలని ఆదేశించాడు. అన్నా తన దీక్షను తుకారాం దాదా గీతాచార్య అనే సంఘసేవకుని ద్వారా విరమించాడు.

2002వ సంవత్సరం నుండి మహారాష్ట్రలో సమాచారహక్కు చట్టం అమలులోకి వచ్చింది. అన్నా యొక్క అకుంఠిత దీక్ష వల్లా, పట్టుదల వల్లా దేశమంతటికీ లాభం కలిగింది. అదేవిధంగా గ్రామసభకి మరికొన్ని హక్కులు, కార్యాలయాలలో జాప్యం మొదలైనవి కూడా అమలు జరపడం జరిగింది. మహారాష్ట్రలో ప్రజాస్వామ్యం బలపడడానికి యివి దోహదం చేశాయి.

# 8

# అన్నా యొక్క సిద్ధాంతం

మనం ఒక చెట్టుని చూసినప్పుడు దాని విత్తనం భూమి లోపల అంధకారంలో ఉంటుందని తెలుసుకుంటాం.

ధనం అభివృద్ధికి దోహదం చేయదు, అవినీతికి దోహదం చేస్తుంది.

గ్రామీణాభివృద్ధి అంటే సాంఘిక, ఆర్థిక అభివృద్ధి కూడా.

సంఘంలో మార్పుని తీసుకుని రావడం తేలికైన పనీ కాదు అలాగని అసాధ్యమైనదీ కాదు.

రాజకీయాలుగాని, సాంఘిక కార్యక్రమాలు గాని సంఘాన్నీ, దేశాన్నీ ఉద్ధరించడమే. అదే వాటి అంతిమ లక్ష్యం.

పుస్తకాలు చదివినంత మాత్రం చేత మంచి పౌరులు కాలేరు. దానికి సంస్కారం కూడా జత కావాలి.

విద్యాసంస్థలు మంచిపౌరుల్ని తయారు చేయడానికి సరిపోవు. ప్రతి యిల్లూ ఒక విద్యాకేంద్రం కావాలి.

స్వార్థం వ్యాధులకు దారి తీస్తుంది. త్యాగం గొప్పదనానికి దారి తీస్తుంది.

ఉచితంగా ఏదీ తీసుకోకూడదు. అలా తీసుకుంటే బద్ధకం వస్తుంది. పైగా యితరుల మీద ఆధారపడవలసి వస్తుంది.

స్వార్థం విడిచిపెడితే మానసిక ప్రశాంతత లభిస్తుంది.

ప్రపంచంలో ఏ పని చేసినా దాని మీద మక్కువ పెంచుకోకుండా ఉన్నవాడే నిజమైన సాధువు.

ఒక వ్యక్తి విముక్తిని పొందాడంటే ప్రజలందరూ విముక్తి పొందినట్లే.

అనుభవం దిశానిర్దేశం చేస్తే, యువత దానిని అమలు చేస్తుంది.

మద్యపాన నిషేధం అమలులో ఉంటే గ్రామం అభివృద్ధి చెందుతుంది. వ్యక్తులు మారకపోతే గ్రామాన్ని మార్చడం అసాధ్యం. అదేవిధంగా గ్రామం మారకపోతే దేశాన్ని మార్చలేము.

గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రాజకీయాలు దూరంగా ఉండాలి.

ఆధ్యాత్మికత లేని విద్య వల్ల అభివృద్ధి సాధ్యం కాదు.


## 9

# అన్నాహజారే - మహాత్మాగాంధీ

అన్నాహజారే ఆందోళనలలో అనుసరించే పద్ధతులు గాంధీజీ పద్ధతులలాగే ఉండడం వల్ల అన్నాని గాంధీజీతో పోల్చడం మొదలుపెట్టారు. తన స్వగ్రామంలో పదవీ విరమణ చేసిన తరువాత ఆ గ్రామంలోని దేవాలయాన్ని పునరుద్ధరించాడు. అతడు మధ్యవయస్కుడైన బ్రహ్మచారి. ఖాదీ బట్టలు కట్టుకుని ఆ దేవాలయంలోనే ఉండేవాడు.

“భగవంతుడు దేవాలయంలో లేడు. అతనిని మన విధ్యుక్త ద్వారానే తెలుసుకోవాలి. కాని అందరూ గుడి వద్దకు చేరి ఐకమత్యంతో పనిచేస్తున్నామని చెబుతారు” అంటాడు అన్నా. అన్నాలో ప్రజాక్షేమం కోసం పాటు పడడం, నిజాయితీ, నిరాడంబరత, త్యాగ గుణం మొదలైన గుణాలున్నాయి. అందువల్లనే అతడు తన గ్రామంలో తిరుగులేని వ్యక్తి అయ్యాడు. అతనికి అటువంటి శక్తి రావడానికి కారణం గ్రామస్తులతో, కార్యాచరణ శీలురతో, ప్రభుత్వంతో మమేకం అవడమే.

సంస్కృతి, సాంప్రదాయం, మతం ఉన్నా, గ్రామాలలో సంఘర్షణలు, అణగ ద్రొక్కడం, మానవ వనరుల్ని నాశనం చేయడం మొదలైనవి కూడా ఉన్నాయి. అయితే అన్నాకి శక్తి రావడానికి అతనికి ఉన్న ప్రగాఢమైన విశ్వాసం. ఎవరైతే అన్నాని అనుసరిస్తారో వారు అతడు చెప్పిన దానిని చేయడం వారి విధి. ప్రజలు కూడా అన్నా నమ్మిన సిద్ధాంతాన్నే నమ్మారు. అందువల్లనే శాశ్వతంగా అన్నానే అనుసరించారు.



పదవీ విరమణ చేసిన ఒక సర్పంచి అన్నా గురించి యిలా అన్నాడు. “అన్నా ఏం చెబితే మేము అది చేస్తాం. గ్రామం అంతా అతనిని అనుసరిస్తుంది. ఒక సైన్యంలో అధికారం ఆజ్ఞల్ని సైనికులు ఎలా అనుసరిస్తారో, అందరూ అలాగే అన్నా ఆజ్ఞల్ని శిరసా వహిస్తారు. గ్రామస్తులకి అన్నా దేవుడు. అతడు ఏ పని చెప్పినా, నేను ఆ పనిని పూర్తి చేస్తాను. అన్నా నా స్వభావం, నా అలవాటు,నా హృదయం” ఇది సాధారణమైన కితాబు కాదు. ఇంతకంటే అన్నా యొక్క శక్తి గురించి చెప్పదగినది ఏముంటుంది? గ్రామస్తులతో కలిసిపోయి నైతిక విలువలు పాటిస్తూ, వారి అభ్యున్నతి కోసం పాటుపడడమే అన్నా గౌరవానికి కారణం. అందరూ అంగీకరించే విధంగా పరిపాలన ఎలా ఉండాలి అనే అంశం మీద అన్నా పోరాటాలు సలిపాడు. అందువల్ల లక్ష్యాన్ని సాధించగలిగాడు.

అన్నా అన్ని విధాల సాంఘిక ఐకమత్యం కోసం అవిరామంగా కృషి చేశాడు. పర్యావరణ సమస్యలు ఉండడం వల్ల అందరికీ కనువిప్పు కలిగి ఒకటయ్యారు. ఒకే ఒక్కడు పూనుకుంటే ఏ పనీ సాధించలేడు. అదే కలిసికట్టుగా పనిచేస్తే సాధించగలుగుతారు.

1975వ సంవత్సరం వరకు రాలేగాంఁవ్‌లో పేదరికం, నిరుద్యోగం, వలసపోవడం, పౌష్ఠికాహార లోపం, తరుచుగా సంభవించే కరవులు, పర్యావరణ కాలుష్యం మొదలైనవి ఉండేవి. అందువల్ల అన్నా నీటిని నిలవ చేసే కార్యక్రమాన్ని చేపట్టాడు. భిన్నాభిప్రాయాలున్న గ్రామస్తులు కూడా అన్నాని అనుసరించారు. గ్రామం ఐక్యతగా ఉంది. “ఆదర్శగాంఁవ్ యోజన” ద్వారా గ్రామస్తులు నీటిని నిలువ చేయాలనే నిశ్చయానికి వచ్చారు.

అందర్నీ కూడగట్టుకోవాలంటే ఐకమత్యం అనే భావన రావడం ముఖ్యం. గ్రామీణాభివృద్ధి వలన దేశం అభివృద్ధి చెందుతుంది. అటువంటి అభివృద్ధి సాధించాలంటే “మా గ్రామమే మా కుటుంబం” అనే భావన గ్రామస్తులలో కలగాలంటాడు అన్నా. కాబట్టి అన్నింటికంటే ఐకమత్యం ముఖ్యం. అత్యవసరం. ఇటువంటి కార్యక్రమంలో మొదటి సారిగా సర్పంచిని ప్రజాభిప్రాయం ప్రకారం ఎన్నుకున్నారు. ఎన్నికల ఆవశ్యకత లేదు. ఇలాంటి చర్యల వల్ల గ్రామంలో సంఘర్షణలుండవు. అందరూ ఐకమత్యంగా ఉండే పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది.

అందరికీ మేలు జరగాలంటే చరిత్రని, సంస్కృతిని గుర్తించి, వాటి ప్రకారం నడచుకోవాలి. పర్యావరణ ఉద్యమానికి వెన్నుదన్నుగా మన ప్రాచీన సంస్కృతి ఉండాలి. అప్పుడే మన అవసరాల్ని సాధించగలం. ఇవే మనకి మార్గదర్శకాలుగా ఉంటే అవి సమకాలీన రాజకీయాలకి సరిపోతాయి. వాటిలో చొప్పించడానికి వీలవుతుంది.

“ప్రాచీన కాలంలో మనదేశం సుభిక్షంగా ఉండేది. మనకి గర్వింపదగిన నాగరికత ఉంది. మన ప్రజలు బలంగా ఉండేవారు. మన గ్రామాలలోని ప్రజలు పరిపుష్టంగాఉండి, ప్రేమాభిమానాలు కలిగి ఉండేవారు. ఐకమత్యంగా ఉండి ఏ పనైనా చేసేవారు. మనకి 33 కోట్లమంది దేవతలున్నారు. ఇప్పుడు మన సంస్కృతి సాంప్రదాయాలు నశించి పోయాయి” అంటాడు అన్నాహజారే. గతకాలం గురించి అన్నా అప్పుడప్పుడు గుర్తుకి తెస్తూ ఉండేవాడు. ఛత్రపతి శివాజీవంటి మహనీయులు విలాసవంతమైన జీవితం గడిపి ఉండగలిగేవారు, ఆయన మొగలాయీ చక్రవర్తులకి లోబడి ఉంటే కాని సామాన్యుల్ని ఉద్ధరించడం కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశాడు.

సంఘంలో మార్పు తేవాలంటే సలహాలు యివ్వడం, బతిమాలడం మాత్రమే చాలదు. అప్పుడప్పుడు బలం కూడా ప్రయోగించాలి. అయితే అది ఒక్కటే పద్ధతి కాదు. అన్నింటి కంటే ముఖ్యమైనది నైతిక బలం. అది శాశ్వతమైనది. “సంఘసేవకుడు ఒక తల్లిలా ఉండాలి. తల్లి తన బిడ్డని ఎంతో జాగ్రత్తగా పెంచి పోషిస్తుంది. కాని బిడ్డ తప్పు చేస్తే

శిక్షిస్తుంది. అలా చేసినందువల్ల ఆమెను ఎవరూ ప్రశ్నించలేరు. అది ఆమె హక్కు. అవసర సమయాల్లో బిడ్డని శిక్షించే హక్కు ఆమెకి ఉంది. అలాగే ఒక సంఘసేవకుడు తల్లిలా సంఘ సంక్షేమాన్ని కోరుతాడు. స్వార్థరహితంగా పనిచేస్తాడు. వారిని ఉన్నతస్థితికి తీసుకుని రావడానికి ప్రయత్నిస్తాడు. అప్పుడప్పుడూ బలం ఉపయోగించవలసి వస్తే ఉపయోగిస్తాడు. సంఘసేవకుడు చేసే పనిని ప్రజలు ఆమోదిస్తారు" అంటాడు హజారే.

పర్యావరణాన్ని కాలుష్యం నుండి విముక్తి కలిగించడానికి వచ్చే అధికారి తన లక్ష్యాన్ని ఆచరణలో పెట్టడానికి బలం కూడా ఉపయోగించవలసి వస్తుంది. అంతేకాక, ప్రజలకి తన మీద బలమైన విశ్వాసం ఉండేటట్లుగా కూడా చూసుకోవాలి. అతడు ఆ పని చేయగలడనే నమ్మకం వారికి ఉండేటట్లు చేసుకోవాలి. అయితే బలాన్ని ఎలా ఉపయోగించాలి? దానికి కొన్ని పద్ధతులున్నాయి. భౌతికంగాను, సంఘపరంగాను కూడా ఉపయోగించవచ్చును. సాంఘిక విలువల్ని పరిరక్షించుకోవడం కోసం బలం ఉపయోగించ వచ్చు. అయితే బలాన్ని అదేపనిగా, ఆగకుండా ఉపయోగించినా సంఘం యొక్క లక్ష్యాన్ని సాధించవచ్చు. ప్రజలలో కూడా అటువంటి అవగాహన ఉండాలి. బలప్రయోగం కూడా అవసరమని, దాని విలువని వారు గుర్తించాలి. కాబట్టి బలం, లేక ఒత్తిడి అనేది పర్యావరణ పరంగా చూసినా, సంఘపరంగా చూసినా ఆ కార్యక్రమంలో ఒక భాగం అయిపోయింది.

అన్నాహజారే రాలేగాంవ్‌లో తన కార్యక్రమాన్ని ప్రారంభించే సమయంలో మద్య పానం గ్రామస్తులలో విస్తృతంగా ఉండేది. గ్రామంలో సారాబట్టీలు చాలా ఉన్నాయి. నీటి నిలవ కార్యక్రమంతో పాటు మద్యపాన నిషేధ కార్యక్రమం కూడా చేపట్టాలనుకున్నాడు అన్నా. అతడు గ్రామంలోని దేవాలయాలలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. ఆ సమావేశంలో సారాబట్టీలను మూసివేయాలని, తాగుడు మానాలని నిర్ణయం తీసుకున్నారు. చాలా బట్టీలు ఐచ్ఛికంగా మూసివేశాయి. మద్యపానం తగ్గింది. కాని కొందరు గ్రామస్తులు రహస్యంగా ప్రక్కగ్రామాల నుండి తెప్పించుకుని తాగుతున్నారు. ఎవరైతే మద్యపానం సేవిస్తారో వారిని భౌతికంగా శిక్షించాలని నిర్ణయం తీసుకున్నారు. దేవాలయం ముందు ఒక రాట ఉంది. మద్యపానం చేసిన వానిని ఆ రాటకి బంధించి, కొరడాతో కొట్టాలి అని నిర్ణయించారు. ఇది అన్నా ఉద్దేశం. అలా కొట్టేటప్పుడు గ్రామస్తులు కూడా అక్కడ ఉండాలి. మద్యపానం విషయంలో సంఘంలో పరివర్తన కలిగింది. మద్యపానం చేసిన వానిని గ్రామమధ్యంకి తీసుకుని వచ్చి కొట్టాలి. దీనికి ఎవరూ ఆక్షేపణ తెలియజేయరు. ఇది ప్రతిదినం జరిగే క్రియగా మారిపోయింది. మద్యపానం తగ్గుతుందనే నమ్మకం గ్రామస్తులలో కలిగింది. అందరి అంగీకారంతోటే కొట్టే వ్యక్తి కొడతాడు.

"ఇదివరకు గ్రామంలో చాలా సారాబట్టీలు ఉండేవి. ఇప్పుడు అవన్నీ మూతపడ్డాయి. మద్యపానం చేసినవానిని అన్నా శిక్షిస్తాడు. ఆ వ్యక్తిని ఒక రాటకి కట్టి రాత్రివేళ కొడతారు. ఆ పని చేయడానికి గ్రామ సభ 25మంది యువకుల్ని ఎంపిక చేసింది. గత యేడాది యిద్దరు, ముగ్గురు వ్యక్తులు మద్యం సేవిస్తూ ఉండగా పట్టుబడ్డారు. అన్నా, యింకా కొంతమంది యువకులు వారిని శిక్షించి వారిని పోలీసులకి అప్పగించారు" అన్నాడు రాలేగాంవ్‌లోని ప్రముఖ వ్యక్తి.

"నేను తాగుతూ ఉండేవాడిని. నన్ను కూడా రాటకి కట్టి రెండు మూడు పర్యాయాలు కొట్టారు. ఇది సహజం. అన్నా తాగవద్దని రెండుమూడుసార్లు హెచ్చరిస్తాడు. తరువాత భౌతికంగా శిక్షిస్తాడు" అన్నాడొక ఉపసర్పంచి. సంఘసంస్థలలో భయపెట్టడం, శిక్షించడం అవసరం అవుతాయి.

"కుటుంబ నియంత్రణకి చట్టం చేస్తే చాలదు. దానివల్ల ఉపయోగం అంతగా ఉండదు. దానిని ఖచ్చితంగా అమలు చేయాలి. భారతదేశంలోని ప్రతి పౌరునికి కుల, మత భేదం లేకుండా అమలు చేయాలి. అవసరం అయితే బలవంతగానైనా అమలు జరపాలి. కుటుంబ నియంత్రణ అమలు జరపడంలో బలం ఉపయోగించవలసిన అవసరం మాకు ఏర్పడింది. అందువల్లనే ఆ నిర్ణయం తీసుకున్నాం.

ఒక పద్ధతి అమలు జరపాలంటే మతం, మత చిహ్నాలు కూడా ఉపయోగపడతాయి. చరిత్రలో యిటువంటివి చాలా సంఘటనలున్నాయి. అవి అన్నాకి తెలుసు. పర్యావరణం దృష్ట్యా ఆదర్శ గ్రామంలో మార్పు తేవడానికి మతం కూడా ఒక సాధనం. ప్రజలు అటువంటి పద్ధతులకు అంగీకారం తెలియజేశారు. అంటే ఏ నిర్ణయం అయినా భగవంతుని ముందు తీసుకుంటే దేవుడంటే భయభక్తులుంటాయి. కాబట్టి ఆ నిర్ణయం అమలు జరుగుతుంది. అందుకే మతం ప్రాధాన్యత సంతరించుకుంది. అందుకే అన్నా దేవాలయాన్ని పునరుద్ధరించాడు. అక్కడే సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. అక్కడే నిర్ణయాలు తీసుకున్నాడు. అక్కడే తాగుబోతులకి శిక్షలు విధించాడు. ఆ గ్రామాన్ని అభివృద్ధిలోకి తీసుకుని వచ్చాడు. దేనికయినా ఐకమత్యం అవసరం అని దానిని సాధించడానికి ప్రయత్నించాడు. ఆ గ్రామ దేవాలయం సమావేశాలకి నిలయంగా మారింది. అంతేకాక ఆ దేవాలయంలో పూజలు, వివాహాలు మొదలైన కార్యక్రమాలు కూడా జరపబడుతున్నాయి. వీటివల్ల సంఘభావన, ఏక కుటుంబ భావన బలపడ్డాయి. దేవాలయం అనగానే ఒక పవిత్రత ఉంటుంది. అక్కడ తీసుకునే నిర్ణయాల్ని భగవంతుడు ఆమోదించినట్లే. అందువల్ల అందరూ వాటిని అమలు చేయాలి.

ఏ పనికయినా అన్నా మత ప్రసక్తి తెస్తాడు. మతం అంటే అతని దృష్టిలో మానవత్వం, ఆధ్యాత్మికత. దేవాలయంలో నాలుగు గోడల మధ్య భగవంతుడున్నాడనే భావన ఉన్నట్లే మన గ్రామం, మన దేశం ఒక పెద్ద దేవాలయంగా మనం భావించాలి. అందులో ఉన్న వారంతా దేవతలే. భగవంతుని ఆరాధించినట్లే వారిని కూడా ఆరాధించాలి. అన్నా యొక్క భగవంతుడు శ్రేష్ఠుడే కాదు, సులభంగా చేరగలిగినవాడు. మన సమకాలీన అవసరాలకి ఉపయోగపడేవాడు.

దైనందిన జీవితంలో మనం ఎలా ప్రవర్తించాలో ఆచరించి చూపించిన ఆదర్శ పురుషుడు శ్రీరాముడని అన్నా అంటాడు. అదేవిధంగా భూమి మీద అటువంటి దేవుని అవతరింప చేయవచ్చు. శ్రీకృష్ణుడు మళ్ళీ అవతరించి దేశాన్ని కాపాడాలని, దేశం అంతా ఐకమత్యంతో ఉండేటట్లు చేయాలని, మంచి పౌరుల్ని తయారు చేయాలని అన్నా ఎల్లప్పుడూ కోరుకుంటాడు. అలాగే మతపరంగాను, రాజకీయపరంగాను శ్రీకృష్ణుడే మార్పు తేవాలనుకుంటాడు.

పర్యావరణ నియమాలు, సాంఘిక, రాజకీయ నియమాలు రూపొందించగలవాడే అధికారి. అధికారి రూపొందించిన నియమాలకు బద్ధుడై వాటిని పాటించేవాడే సత్పౌరుడు. ఇతరులు చట్టాల్ని ఉల్లంఘించేవారు. చట్టాలలోని నియమాల్ని స్పష్టంగా రచించాలి. ఖచ్చితంగా అమలు చేయాలి. వాటిని గురించి అందరికీ అవగాహన కలిగించాలి. ఇది దాత–గృహీత సంబంధం గల వాతావరణంలో జరగాలి. ఒక ఆచరణశీలియైన సంఘ సంస్కర్తకి నియమాలే గీటురాయి.

తెల్లవారుజామున లేవడం, జాగింగ్ చేయడం, వ్యాయామం చేయడం, దేహం పరిశుభ్రంగా ఉంచుకోవడం, యిరుగుపొరుగులతో సఖ్యతగా ఉండడం మొదలైనవి చేయడం వల్ల తనకి క్రమశిక్షణతో కూడిన జీవితం లభించింది అంటాడు. తాను సైన్యంలో పని చేసినప్పుడు తాను వీటిని నేర్చుకున్నాడు. ఈ రోజుకి కూడా వాటిని పాటిస్తున్నానని అన్నా అంటూ ఉంటాడు. వయస్సుని బట్టీ, అధికారాన్ని బట్టీ, నైపుణ్యాన్ని బట్టీ వ్యక్తికి గౌరవం యివ్వడం తాను నేర్చుకున్నాడు. ఈ పద్ధతులే రాలేగాంవ్‌ని అభివృద్ధి చేయడానికి అన్నాకి ఉపయోగపడ్డాయి. అందరికీ ఆమోదయోగ్యంగా అభివృద్ధి సాధించడం జరిగింది.

సైన్యంలో పనిచేసిన ఒక గ్రామస్తుడు యిలా అంటాడు. “మా గ్రామం ఒక సైన్యంలా పనిచేస్తుంది. అన్నా సైన్యాధికారి. అతడు ఆజ్ఞాపిస్తాడు. మేము ఆచరిస్తాం” అలాగే సైన్యంలో పనిచేసిన యింకొక వ్యక్తి. “నేను సైన్యంలో పనిచేశాను. అన్నా యొక్క ఆదర్శాలే

నా ఆదర్శాలు కూడా. సైన్యంలో ఆదర్శవంతమైన క్రమశిక్షణ ఉంటుంది. అక్కడ విధేయతా ఉండడం అలవాటవుతుంది" అంటాడు.

రాలేగాంవ్‌లో అభివృద్ధి కార్యక్రమాల అనుభవం నుండి అయిదు నియమాలు ఏర్పడ్డాయి. అవి 1. పరిమిత కుటుంబం 2. మద్యపాన నిషేధం 3. స్వేచ్ఛగా మేత మేయడం మీద నిషేధం 4. చెట్లు నరకడం 5. సంఘ సంక్షేమం కోసం స్వచ్ఛందంగా పని చేయడం. గ్రామస్తులు ఆ విధంగా ప్రతిజ్ఞ చేసినా, చేయకపోయినా ఫరవాలేదు. వాళ్ళు పాటిస్తే చాలు. గ్రామీణాభ్యుదయానికి కొన్ని చేయవలసినవి, కొన్ని చేయకూడనివి ఉన్నాయి. ఏ దుకాణంలోను బీడీలు, సిగరెట్లు అమ్మకూడదు. సినీమాలు, సినీమా పాటలు వేయకూడదు. మత సంబంధమైన సినీమాలు అనగా తుకారాం, జ్ఞానేశ్వర్ వంటి వారి సినీమాలు వేయాలి. లౌడ్ స్పీకర్లలో మత సంబంధమైన పాటల్ని మాత్రమే వినిపించాలి. ఇటువంటివి వివాహ సమయాలలోను, పండుగసమయాలలోను మాత్రమే ఉపయోగించాలి.

"ఒకసారి ఒక మెహర్ కులస్తుడు డిష్ ఏంటిన్నా కొని, తన యింట్లో కేబుల్‌లో చూస్తున్నాడు. అన్నా అతనిని తిట్టాడు. అతడు క్షమాపణ చెప్పాడు" అన్నాడు ఉపసర్పంచి. రాలేగాంవ్‌లో ఒకరికొకరు రాజీపడుతూ ఉండాలి. అదే ప్రధాన అంశం. అన్నా పెట్టిన నియమాల్ని వ్యక్తిగతంగాను, సమిష్ఠిగాను అందరూ అంగీకరించారు. వారు శిక్షకి వెరిచే వారు కారు. ఎప్పుడైతే భయం అనేది ఉండదో అప్పుడు అందరూ స్వచ్ఛందంగా అంగీకరిస్తారు.

అన్నా శాఖాహారానికే ప్రాధాన్యత యిస్తాడు. ఆ సందర్భాలలో అతడు భారతీయ వేదాంతంలోని అంశాల్ని వివరిస్తాడు. "మాంసాహారం తిన్నందువల్ల మానవులకు ప్రశాంతత ఉండదు. పైగా వాళ్ళు పశుప్రవృత్తిని కలిగి ఉంటారు. క్రూరులుగా మారి పోతారు" అంటాడు. అలాగే శాఖాహారులు ప్రశాంతమనస్కులుగా ఉంటారు. రెచ్చగొడితే తప్ప ఎవరికీ హాని తలపెట్టరు. ప్రాచీన యోగులు శాఖాహారాన్నే తీసుకోమని చెప్పారు" అంటాడు. ఈ విషయాన్ని అతడు రాలేగాంవ్ గ్రామస్తుల ముందుంచాడు. గ్రామస్తులు దానికి అంగీకరించారు. అప్పటి నుండి వారు శాఖాహారులయ్యారు. దళితులు కూడా మిగిలినవారిని అనుసరించారు.

"మేము మాంసాహారుల యిళ్ళముందు కూర్చునే వాళ్ళం. ఒక అగ్రకులంలో పుట్టిన వ్యక్తి ఒక దళితుని యింటిముందు ఎందుకు కూర్చున్నాడనే కుతూహలంతో జనం అక్కడ పోగవుతారు. అప్పుడు మంచినీళ్ళు కావాలని అడిగేవాళ్ళం. దానితో పాటు ఆహారం

కూడా కావాలని కోరేవాళ్ళం. ఇటువంటి స్నేహబంధం వల్ల వాళ్ళలో ఒక విశ్వాసం ఏర్పడింది. అప్పుడు ఆ దళితుల్ని వేరుగా ఎందుకు ఉంచవలసివచ్చిందో వివరించేవాళ్ళం. అంటే వాళ్ళు మురికివాడల్లో నివసించడం, ఆహార విషయంలో శుభ్రత పాటించకపోవడం, వాళ్ళ ఆలోచనలు కూడా ఉత్తమంగా ఉండకపోవడం కారణాలని చెప్పేవాళ్ళం. వాళ్ళు మారితే వారిని అందరూ సమానంగా చూసి, గౌరవిస్తారని చెప్పాం. ఈ విధంగా వాళ్ళకి పదే పదే చెప్పడం వల్ల వాళ్ళలో మార్పు కలిగింది. వాళ్ళు కూడా శాఖాహారులుగా మారిపోయారు" అని చెప్పాడు అన్నా.

పర్యావరణ ఉద్యమం వల్ల అన్నాకి మంచి గుర్తింపు వచ్చింది. అతని వాక్కు వేదవాక్కయింది. ప్రతిరోజు చర్చించడం వల్లా, దానివల్ల విజయాలు సాధించడం వల్లా అందరూ అన్నాని అనుసరించారు. "ఇదివరకుకాలంలో ఒక్కరికి అన్నం పెట్టడమే కష్టంగా ఉండేది. ఆ రోజులు గతించాయి. ఇదంతా అన్నాహజారే దయ వల్లనే. మా కుటుంబాల్ని మేము బాగా పోషించుకోగలుగుతున్నాం" అన్నాడు ఒక గ్రామస్తుడు. "మద్యపానం నిషేధించబడడం వల్ల నాకు చాలా సంతృప్తిగా ఉంది. ఇంట్లో ఏ గొడవలు లేకుండా జీవిస్తున్నాం" అంది ఒక పంచాయితీ సభ్యురాలు. వారు సాధించిన విజయాలు ప్రాపంచికం అయినా, ఆధ్యాత్మికం అయినా సుపరిపాలనకి ప్రశాంతజీవనానికి దారి తీశాయి.

గ్రామాలు చట్టబద్ధంగా ఉండి, విస్తృతమైన విధానాలు అనుసరించడానికి అవకాశం కలిగింది. అంటే ఒక్క పర్యావరణానికి సంబంధించే కాక, ఆర్థికంగాను, సాంఘికంగాను, రాజకీయంగాను బలపడ్డాయి. సంస్కృతీ సంప్రదాయాలు పాటించబడుతున్నాయి. అవి కొన్ని సంస్థల్ని ఏర్పాటు చేసుకోగలుగుతున్నాయి. తమని తాము పరిపాలించుకోగలుగుతున్నాయి. గ్రామపంచాయితీలకు ఎన్నికలు లేవు. గత 24 సంవత్సరాల నుండి సహకార సంఘాలకు ఎన్నికలు జరపడం లేదు.

పంచాయితీలకు గాని, సంస్థలకు గాని ప్రతినిధుల్ని గ్రామసభలో నామినేట్ (పేర్కొంటారు) చేస్తారు. ఎన్నికలు జరపడానికి అనుమతించరు. ఎందుకంటే ఎన్నికల వల్ల పార్టీలు ఏర్పడతాయి. వాటి మధ్య కలతలు ఏర్పడి సంఘర్షణలకి దారి తీస్తాయి. ఐకమత్యం ఉండదు.

ఎన్నికలు అనగానే అన్నా వాటిని నిశితంగా విమర్శిస్తాడు. వాటి వల్ల పార్టీలు ఏర్పడి రాజకీయాలు జరుగుతాయని, వాటి వల్ల ఐక్యత నశించడమే కాక, అవినీతి పెరగడానికి అవకాశం ఉంది. కాబట్టి ఎవరైనా తమ అవినీతి నిరోధక ఉద్యమంలో

పాల్గొనవచ్చునవీ, కానివారు ఎన్నికలలో నిలబడకూడదనీ, వారు పార్టీ సంఘర్షణలకు దూరంగా ఉండాలనీ, అన్నా తెలియజేశాడు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే పోస్టర్లుగాని, కరపత్రాలు గాని రాలేగాంవ్‌లో కనపడవు. ఎన్నికలు సమావేశాలు, ప్రసంగాలు ఉండవు.

"మా గ్రామంలో రాజకీయ పార్టీల కార్యాలయాలుగాని, ఎన్నికలు చిహ్నాలుగాని ఉంచడానికి అనుమతించం" అన్నాడొక గ్రామస్తుడు. ప్రతి వ్యక్తికీ, ప్రతి సంఘానికీ, కొన్ని లక్ష్యాలుండాలంటాడు అన్నా. వ్యక్తి తన పనికి అంకితమైపోవాలి. మృత్యువునైనా ఎదిరించగలిగే ధైర్యం ఉండాలి. సంఘం ఆదర్శగ్రామ నిర్మాణానికి అంకితం కావాలి. నీటిని నిలవచేయడానికి ప్రాధాన్యత యివ్వాలి. పర్యావరణం గురించిన లక్ష్యాలకే మొదటి ప్రాధాన్యత. వాటిని సాధించేమార్గాలు రెండవ స్థానం.

రాలేగాంవ్‌లో జరిగిన అభివృద్ధిని యితర గ్రామాలకి కూడా విస్తరింపచేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం "ఆదర్శ గ్రామయోజన" పథకాన్ని 1992లో ప్రారంభించింది. 300 గ్రామాల్ని రాలేగాంవ్ పద్ధతిలో అభివృద్ధి చేయాలనుకుంది. దానికి అన్నాయే మార్గదర్శకుడు. ఒక్కొక్క గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి 50 లక్షలు కేటాయించింది. ఈ నిధులు అన్నా ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామ కార్యాలయం వినియోగిస్తుంది. ఈ పథకం యొక్క ఉద్దేశం ప్రతి గ్రామం స్వయం పోషకంగా ఉండడం. దీనివల్ల వ్యక్తి, కుటుంబం, గ్రామం స్వయంసమృద్ధం అవుతుంది.

మహాత్మాగాంధీ యొక్క భావాలు యివే. "ఆదర్శగ్రామం" "స్వయంసమృద్ధి", "స్వయం పోషణ" అనేవి ఆయన సిద్ధాంతాలు. ఆ ఆదర్శాలనే రాలేగాంవ్‌లోను, యితర గ్రామాల లోను ప్రవేశపెట్టారు. స్వతంత్ర భారతదేశంలో విధానాలు రూపొందించడానికి యివి సహాయపడతాయి. కొన్ని నియమాల్ని పాటించడం వల్ల విజయం సాధించవచ్చు. ఆదర్శ వంతంగా తీర్చిదిద్దడానికి ప్రత్యామ్నాయం యింకొకటి లేదు. ఇటువంటి పద్ధతి వల్ల వ్యతిరేకతలుగాని, ఘర్షణలు గాని ఉండవు. అంతేకాక గ్రామాలు పరిపుష్టంగా, ప్రశాం తంగా ఉంటాయి.

"గ్రామ అభివృద్ధి అనే అంశాన్ని యింతటితో నేను ముగిస్తున్నాను. రాలేగాంవ్‌లో పూర్తి అభివృద్ధి జరిగింది. ప్రతి గ్రామం అటువంటి అభివృద్ధిని పొందుతుందనీ, తద్వారా భారతదేశం ఒక బలమైన దేశం అవుతుందనీ నేను మనసారా కోరుకుంటున్నాను. "ఆదర్శ గ్రామం, ఆదర్శ దేశం" అనే పోస్టర్లు రాలేగాంవ్‌లో చాలా ప్రదేశాలలో కనిపిస్తాయి. అన్నా కృషి వల్ల భారతదేశం ఒక పటిష్ఠమైన దేశంగా అవతరిస్తుంది. ఇది నిజం కావడానికి

పర్యావరణ రీత్యా గ్రామీణాభివృద్ధి జరగాలి. దేశమే అన్నాకి జీవన్మరణ సమస్య. 1962లో జరిగిన భారత–చైనా యుద్ధం వల్లా, 1965లో భారత–పాకిస్తాన్ యుద్ధం వల్లా దేశం అంటే అన్నా మనస్సులో ఒక ప్రత్యేకమైన రూపం ఏర్పడింది.



యుద్ధం, సైన్యం, శత్రువులు– వీటి గురించే ఎక్కువగా సమావేశాలలోను, గ్రామీణాభివృద్ధి విషయంలోను అన్నా మాట్లాడుతూ ఉంటాడు. దానికి కారణం ఉంది. 200 మంది ప్రజలు రాలేగాంవ్ నుంచే సైన్యంలో చేరారు. ఒక్కొక్క కుటుంబం నుండి కనీసం ఒక్కడైనా సైన్యంలో చేరారు. సమావేశాలలో మాట్లాడేటప్పుడు అన్నా జాతీయ పునరుజ్జీవనం గురించి, గ్రామీణాభివృద్ధి మొదలైన విషయాల్ని గురించి, గ్రామీణాభివృద్ధి మొదలైన విషయాల్ని గురించి తరచు మాట్లాడేవాడు. మనదేశాన్ని మనం కాపాడుకోకపోతే పాకిస్తాన్ లాక్కుంటుంది అనేవాడు. అందుకే మన వాళ్ళని సైన్యంలోకి పంపుతున్నామంటాడు. సైనికులు కలిసికట్టుగా శత్రువుతో ఎలా పోరాడుతారో అదే విధంగా గ్రామ సమస్యల గురించి మనం సంఘటితంగా పోరాడాలంటాడు. ఆ విధంగా సమావేశాలలో మాట్లాడడం వల్ల గ్రామస్తులు స్ఫూర్తిని పొందుతారు. ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉంటారు. అటువంటి లక్షణాలే ప్రస్తుతం దేశానికి అవసరం.

పర్యావరణ పరిశుభ్రత విషయంలోను, గ్రామీణాభివృద్ధి విషయంలోను నైతికత, నియమ నిబద్ధత కావాలి. "అన్నాహజారే నైతిక విలువలు గల వ్యక్తి. అతని నైతికత వల్లనే మహాత్మాగాంధీ మరణించిన 50 సంవత్సరాల తరువాత కూడా రాలేగాంవ్‌లో నైతిక విలువలు నిలిచి ఉన్నాయి" అంటాడు ఒక రచయిత. హిందూమత సిద్ధాంతాలలో త్యాగగుణమే ప్రధానమైనది. అన్నా యొక్క జీవిత అనుభవాలే అతని నైతికతకు ఆధారం. అయితే అన్నా యొక్క నైతికతే బలమైన జాతిగా భారతదేశం అవుతుందనడానికి అవకాశం లేదు. నైతికత అనేది సంస్కృతితో కూడా ముడిపడి ఉంది. అయినా నైతిక విలువలు

గల జాతి ఖచ్చితంగా బలపడుతుంది. అన్నా యొక్క ప్రభావం గ్రామస్తులపై పడడానికి కారణం అతడు వారికి నైతిక విలువలు గురించి బోధించడమే అనడానికి సందేహం లేదు. ఇలా బోధించడం వల్ల మద్యపానం, ధూమపానం మొదలైనవి లేకుండా పోవడమే కాక, ప్రజా జీవితం కూడా ఒక క్రమశిక్షణలో పడింది.

సంఘజీవితంలో పాటించవలసిన విలువలే నైతిక విలువలు. ఆ రెంటికీ అవినాభావ సంబంధం ఉంది. "సేవ చేయాలనే సంస్కారం ప్రతి వ్యక్తికి ఉండాలి. ప్రతి వ్యక్తి నిష్కామకర్మ చేయాలి. పేద, ధనిక భేదాలుంటాయి. కాని పేదలు ధనికులతో భాగస్వాములు కావాలి" అంటాడు అన్నా. విద్యార్థులకు నీతిని బోధించడం, దానిని ఆచరించడం, వ్యాయామం చేయించడం, దేశభక్తులుగా తీర్చి దిద్దడం, విధేయులుగా ఉండడం, సంస్కారాలను గురించి తెలియజేయడం, భారతీయ సంస్కృతి గురించి వివరించడం చేయాలి. సూర్యనమస్కారాలు చేయడం, ఓంకారాన్ని జపించడం వారు చేయాలి. స్త్రీలు గృహిణులుగా యింటిని చక్కదిద్దడమే కాక, సాంఘిక కార్యక్రమాలలో కూడా పాల్గొనాలి. స్త్రీ విశ్వమాత. చాలామంది స్త్రీలు మహాత్ములుకు జన్మనిచ్చారు. ఉదాహరణకి ఛత్రపతి శివాజీ మహారాజు, స్వామి వివేకానంద మొదలైనవారు. స్త్రీ పవిత్రతకి మారుపేరు. ధైర్య సాహసాలకు చిహ్నం. మానవుని దేవునిగా మార్చగల శక్తి ఆమెకుంది. ఆదర్శవంతమైన సంఘాన్ని తయారు చేయగల శక్తి ఉంది.

పాశ్చాత్య నాగరికత, పాశ్చాత్య జీవన విధానం, ప్రపంచం ఆధునికతని సంత రించుకోవడం మొదలైన వాటివల్ల భారతదేశంలో నైతిక విలువలు దిగజారి పోయాయి. అంతేకాక, అశ్లీలంగా ఉండే సినీమా పోస్టర్లు, టెలివిజన్, వీడియో ప్రదర్శనలు కూడా పతనానికి తోడ్పడ్డాయి. అలాగే అశ్లీల పుస్తకాలు, పాటలు మొదలైనవి కూడా కారణాల య్యాయి. అందువల్ల యిటువంటి వాటికి బానిసలు కాకుండా చేయాలనే తపన భారతీయులలో ప్రారంభమయ్యింది. వాటినుండి యువత విముక్తి కాకపోతే జాతి నిర్వీర్యమవుతుంది.

రాలేగాంవ్‌లో కొద్దిమంది మెహర్లు, మాతంగులు మొదలైనవారు ఉన్నా ఎక్కువమంది మహారాష్ట్రీయులే. అన్నా తన కృషి ప్రారంభం నుండీ అస్పృశ్యతా నిర్మూలన గురించే చెబుతూ వచ్చాడు. అంతేకాక, కులవ్యవస్థ నశించాలనీ, ముఖ్యంగా హరిజనులనబడేవారిని దూరంగా ఉంచవద్దనీ చెప్పాడు. హరిజనులకు ఆనాడు దేవాలయం ప్రవేశం ఉండేది కాదు. అన్నా దానిని గురించి పోరాడాడు. వారిని కూడా పండుగలకు అనుమతించాలని,

తమలో ఒకరిగా చేర్చాలని చెప్పాడు. అదేవిధంగా కమిటీలలో వారికి స్థానం కల్పించాలన్నాడు. అప్పుడప్పుడు వారు యితర కులాల వారికి వడ్డన చేయడం, పూజా కార్యక్రమాలలో పాల్గొనడం చేయించేవాడు. అన్నా కృషికి ఫలితంగా దళిత కుటుంబాలు బ్యాంకు నుండి తీసుకున్న 75,000 రూపాయిల అప్పుని అగ్రకులాల వారు తీర్చారు. ఏ ఆర్థిక లావాదేవిలలోనైనా వారి భాగస్వామ్యం ఉండేది. గ్రామం అంతా ఒక ఉమ్మడి కుటుంబంగాను, ప్రజలంతా దేవుళ్లే అనే భావన గ్రామస్తులలో కలిగించాడు. ఆ విధంగా గ్రామస్తులు హరిజనుల పట్ల శ్రద్ధ చూపించారు.

దళితుల దృక్కోణం యింకో విధంగా ఉన్నా, అందరూ కలిసికట్టుగానే ఉండేవారు. “మేము రాలేగాంవ్‌ని ఒక గ్రామంగా భావించడం లేదు. ఒక కుటుంబంగా భావిస్తున్నాం. ఈ కుటుంబానికి అన్నా యజమాని. మేమందరం యీ కుటుంబానికి సేవ చేసే వాళ్ళమే. ఇక్కడ హిందువులంటే మహారాష్ట్రులు మాత్రమే. నిమ్నకులాల వారిని హిందువులుగా చూసేవారు కాదు. అందువల్ల అందరూ సమానమని మేము ఎలా అనుకోగలం? భూస్వాములుగాని, మిలిటరీలో పనిచేసేవారుగాని ఉన్నవారి అభివృద్ధి యింకొక విధంగా ఉండేది. వారికి,  నాకు చాలా భేదం ఉంది” అంటాడు ఒక దళితుడు. ఇంకొక దళితుడు గ్రామానికి విద్యుత్తు కావాలనే ఉద్యమంలో పాల్గొన్నాడు. పోలీసులు కాల్పులు జరపగా గాయపడ్డాడు. అప్పుడు అన్నా అతనిని తల్లిలా సంరక్షించాడు. ఈ సంఘటనని ఆ దళితుడు ఎప్పుడూ గుర్తుంచుకుంటున్నాడు. అతడు, తన కులం వారు ఋణదాతల నుండి విముక్తి పొందారు. ఇప్పుడతడు అన్నాకి భక్తుడయ్యాడు. “మాకు ఆహారం ఉంది, దుస్తులున్నాయి, యిల్లు ఉంది. అంతేమీ యింకేమీ లేవు. పాదాలకి చెప్పులున్నాయి. కాని అక్కడే నిలిచిపోయాం. అంతకంటే ముందుకి పోలేదు. ఇలా ఉంది గ్రామం” అంటాడు ఆ దళితుడు.

భూమిలేని ఒక కార్మికుడు యిలా అంటాడు. “నేను డ్రైవరుని. నాకు వచ్చిన జీతంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. నేను యిదివరకూ, యిప్పుడూ కూడా పేదవానిగానే మిగిలిపోయాను. మేము యిదివరకు పస్తులు పడి ఉండేవాళ్ళం. ఇంకా ఆ పరిస్థితి అలాగే ఉంది. కాని మారలేదు. నా పిల్లలకి చదువు చెప్పించలేకపోతున్నాను. నేను నోరు మెదిపే పని లేదు. గ్రామం ఏమి చెబితే అది చేయాలి!! మాతంగులు ఆ గ్రామంలో మూడు కుటుంబాల వారు మాత్రమే ఉన్నారు. వారు తమ సాంప్రదాయ వృత్తులైన చీపుళ్ళు తయారీ, తాళ్ళ తయారీ, వ్యవసాయ కూలీలుగా చేస్తున్నారు. వాళ్ళకి కొంత అటవీ భూమి ఉంది. దాని నుండి పశుగ్రాసం తప్ప యింకేమీ రాదు.

"మాకు గ్రామంలో పని దొరుకుతుంది. కాని దానివల్ల జీవనం గడవదు. ఏదైనా పనిగాని, ఉద్యోగం గాని ఒక ఆధారం కావాలి. ఇంకొక మార్గం ఏమీ లేదు అయినా సంతోషంగా ఉండడానికి ప్రయత్నిస్తున్నాం" అంటాడు ఒక మాతంగుడు.

ఒకప్పుడు స్త్రీలే పంచాయితీలో ఉండేవారు. "మేము పంచాయితీని ఎలా నడపాలో నేర్చుకున్నాం. ఇక్కడ ఒక పురుషుడు కూడా లేడు, మేము స్వేచ్ఛగా మాట్లాడుకో గలుగుతున్నాం. కాని పురుషులకి స్త్రీలకి జీతభత్యాలు ఉన్న తేడాని గురించి ఏమీ చేయలేకపోతున్నాం. పురుషునికి రోజు కూలి 50రూ॥లు అయితే స్త్రీకి 30 రూపాయలు మాత్రమే" అంది ఒక పంచాయితీ సభ్యురాలు.

అక్కడక్కడ కొంతమంది అసంతృప్తిని వ్యక్తం చేశారు. నామ్‌దేవ్ అర్జున్ మహాఠీ అనే వ్యక్తి ఒక పేద మహారాష్ట్రీయుడు. అతనికి రెండు ఎకరాల భూమి ఉంది కాని అది రాళ్ళమయం. దానిలో పంట పండదు. అతడు తన ముగ్గురు కుమారులతో వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నాడు. "మేమందరం గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తున్నాం. ఇతర గ్రామస్తులతో కలిసి నేను కూడా శ్రమదానం చేశాను. మా గ్రామం, నీటి నిలవ కార్యక్రమం ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. కాని మా భూమిలోను, బావిలోను నీరు లేదు. గ్రామం అంతటా నీరున్నా మాకు ఏమీ లాభం కలగలేదు" అంటాడు అతడు.

రాలేగాంవ్‌లో ఉన్న దళితుల పరిస్థితి వేరుగా ఉంది. స్థానికంగాను, ఆర్థికంగాను వారు వారి అంతస్తుకీ, వారి సాంప్రదాయ వృత్తులకే పరిమితమై పోయారు. భూమిని పొందడం, నీటిని ఉపయోగించడం, కార్మిక సంబంధాలు, పనులు మొదలైనవి దళితులకు వ్యతిరేకంగానే ఉన్నాయి. దళితులు మురికిగా ఉంటారనే భావన కొనసాగుతూనే ఉంది. గ్రామసభలలో జరుగుతూన్న వాటికి ఎదురుచెప్పేవారు లేరు.

దళితుల్ని ఆదర్శగ్రామంలోకి కలుపుకోవడంలో రెండు విషయాలున్నాయి. కొన్ని పనులు చేయడానికి వారు ఉన్నారనేది మొదటిది. వారి వల్ల ఉపయోగం ఉందనేది రెండవది. ప్రతి గ్రామంలోను కనీసం ఒక్కొక్క తెగలో ఒక్కొక్కరైనా ఉండాలనేది మహాత్మాగాంధీ ఆశయం. వారు తమ తమ వృత్తుల్ని చేసుకుంటూ ఉండాలి. ఆ విధంగా ఉంటే గ్రామం తన కాళ్ళమీద తాను నిలవగలుగుతుంది. ఈ గాంధీగారి ఆశయాన్నే మేము యీ గ్రామంలో అనుసరిస్తున్నామంటాడు అన్నా.

బ్రాహ్మణుల మాదిరిగానే దళితులు కూడా వారితో సమానంగా ఉండాలనేది ఒక నిర్ణయం. ఆహారపు అలవాట్లలోను, దుస్తులులోను మాత్రమే కాక యితర విషయాలలోను

వారికి సమానస్థాయి యివ్వాలి. "ఆర్గనైజర్" అనే పత్రిక అన్నాహజారే యొక్క కృషిని గురించి, రాలేగాంఁవ్ యొక్క అభివృద్ధిని గురించి, దళితుల్ని చేర్చుకోవడం గురించీ గొప్పగా ప్రశంసించింది.

"మానవులందరూ ఒకే భగవంతుని బిడ్డలు. ఏ మాత్రం ఒకరికొకరు విచక్షణ చూపించినా భగవంతునికి యిష్టం ఉండదు అనే విషయాన్ని పదే పదే చెప్పి గ్రామస్తుల మనస్సులలో చెరగని ముద్ర వేశాడు అన్నాసాహెబ్ హజారే. ఆ గ్రామంలోని యువకులు హరిజనులందరినీ సమావేశపరిచారు. అందరూ గతం మరిచిపోవాలనీ, సాంఘిక సమానత్వాన్ని అమలుపరచాలనీ, శాంతియుతంగా అందరూ జీవించాలనీ నిశ్చయించు కున్నారు. హరిజనులు కూడా తాము మాంసాహారం తినమనీ, జూదం, తాగుడు మానివేస్తామనీ నిర్ణయించుకున్నారు. సమావేశం తరువాత అందరూ తమ యిళ్ళనూ పరిసరాలను శుభ్రం చేశారు. పిల్లలకు ఆరోగ్యం, పరిశుభ్రతలను గురించి వివరించారు" అంటుంది "ఆర్గనైజర్" పత్రిక.

దళితుల్ని గురించి అన్నాహజారే చాలా కృషి చేశాడు. దళితులు అందరితో కలి యాలని ఒక కార్యక్రమాన్ని నిర్వహించాడు. అగ్రకులాలవారు కూడా పాల్గొన్నారు. అందరూ పరిశుభ్రంగా, పవిత్రంగా ఉండాలనీ, కాలుష్యాన్ని లేకుండా చేయాలనీ అన్నా చెప్పాడు. ఆ కార్యక్రమంలో ఒకరికొకరు బహుమతులు యిచ్చుకున్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల సాంఘికంగాను, ఆర్థికంగాను సహకారం లభిస్తుంది. ముఖ్యంగా రాలేగాంఁవ్‌లో దళితులకు కార్యక్రమాలను గురించే కాక, సమైక్యత గురించి కూడా నూరిపోశాడు. అందరూ ఒకే కుటుంబంగా మెలగాలని చెప్పాడు. వారు పూర్తిగా అర్థం చేసుకోవడానికి మతం నుండి ఉదాహరణలు కూడా చెప్పాడు.

అన్నాహజారే విభిన్న కోణాలు, దృక్పథాలు ఉన్నా, సూత్రప్రాయంగా ఐకమత్యం అనేది కనపడుతుంది. అతని ఆదర్శ గ్రామాలు హరితంగా ఉండడం. అధికారం, హక్కు అనేవి కీలక సూత్రాలు. తరచుగా హక్కులు, ప్రజాస్వామ్యం, న్యాయం మొదలైనవి కుంటుపడుతూనే ఉన్నాయి. ఇంకా కొన్ని పరిమితులు కూడా ఉన్నాయి. వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ నైతికంగా ఉండాలనుకున్నా, స్వతంత్ర భావాలు గల వారిలో ఆ భావాలు ప్రవేశపెట్టడం కష్టమవుతుంది. నైతికత ఖచ్చితంగా ఉండాలనే విషయం క్లిష్టమైనదే. ఎందుకంటే అమలు చేయదలచుకున్న వ్యక్తికీ, గ్రామస్తునికీ మధ్య సంభాషణ జరగాలి. అప్పుడు గాని ఆ గ్రామస్తుని ఒప్పించడం తేలిక కాదు. ఇది అంతులేని విధానం. ఒకరి

ఆజ్ఞనిగాని ఆచరణలో పెట్టడం యీ విషయంలో అవసరం. అప్పుడే గ్రామం ఆదర్శ వంతమవుతుంది.

ప్రతి ఒక్కరినీ ఒప్పించడం వల్ల, నైతికతని పాటిస్తామనీ, నియమాల్ని పాటిస్తామనీ, సంఘశ్రేయస్సుకీ, జాతి శ్రేయస్సుకీ పాటుపడతామనీ అందరూ ప్రతిజ్ఞ చేశారు. ప్రకృతి వనరుల్ని సక్రమంగా ఉపయోగించుకోవడం, ఆక్రమణలు లేకుండా చేయడం మొదలైనవి నాయకుని ఆజ్ఞల్ని ఆచరణలో పెట్టడం వల్లనే జరుగుతుంది. అప్పుడే వారికి నాయకునిలో నమ్మకం  పెరుగుతుంది.

ఇటువంటి కార్యక్రమల్ని సత్యాగ్రహ స్ఫూర్తితో చేయడం వల్ల అన్నాహజారేని ఆధునిక గాంధీ అన్నారు. అన్నా అవినీతి మీద పోరాడాడన్నది అందరికీ తెలిసినదే. అది కృత్రిమ జాతీయవాదులు అసాంఘిక శక్తుల మీద చేసిన పోరాటం వంటిది కాదు. స్వార్ధరహితంగా అన్నా జరిపిన పోరాటాల వల్లనే ఆయన ఆధునిక గాంధీ అయ్యాడు. గాంధీజీ మాదిరిగానే అన్నా యొక్క కృషి ఆయన తెచ్చిన ఫలితాల్ని బట్టి దేశం నిర్ణయిస్తుంది. ఆయన ఆదర్శాలు ప్రపంచానికి  స్ఫూర్తినిస్తాయి.

# 10

# లోక్‌పాల్ బిల్లు

అన్నాహజారే అవినీతిపై పోరాడుతున్నాడనేది అందరికీ తెలిసిన విషయమే. అవినీతిని నిరోధించడానికి ఒక బలమైన చట్టం అవసరమని అభిప్రాయపడ్డాడు అన్నా. 2011వ సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన ఒక ఉద్యమాన్ని ప్రారంభించాడు. ప్రవేశపెట్టవలసిన బిల్లుని లోక్‌పాల్ బిల్లు అంటారు. అయతే లోక్‌పాల్ బిల్లు ప్రత్యేకంగా అవినీతిని నిరోధించడానికి ఉపయోగపడుతుంది. అన్నా ఉద్దేశప్రకారం దానిలో చాలా లోపాలున్నాయనీ, వాటిని తొలగించడానికి జన్‌లోక్‌పాల్ బిల్లుని ప్రవేశపెట్టాలనీ దీక్ష వహించాడు.

## లోక్‌పాల్ బిల్లుకీ, జన్‌లోక్‌పాల్ బిల్లుకీ గల తేడాలు

1. లోక్‌పాల్ బిల్లులో సుమోటోగా చర్య తీసుకునే అధికారం లేదు.
2. ప్రజల నుండి అవినీతి గురించి ఫిర్యాదులు తీసుకునే అవకాశం లేదు.

3. లోక్‌సభ స్పీకరు వద్ద నుండి వచ్చినవి గాని, రాజ్యసభ చైర్‌మన్ నుండి వచ్చినవి గాని చూస్తారు.


4. లోక్‌పాల్ ఒక సలహా సంఘంలాంటిది. అది సంబంధిత అధికారులకి నివేదికలు మాత్రమే పంపుతుంది.

5. లోక్‌పాల్‌కి పోలీసు పవర్ లేదు. FIR ని నమోదు చేసే అధికారం లేదు. క్రిమినల్ విచారణ చేయలేదు.

6. లోక్‌పాల్‌కి, CBI కి సంబంధం లేదు.

7. అవినీతికి శిక్ష 6 నెలలు కనీసం, 7 సంవత్సరాలు గరిష్ఠం.

2011లో అన్నా చేపట్టిన ఉద్యమంలో భాగంగా సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంతభూషణ్, కర్ణాటక లోకాయుక్త సంతోష్‌హెగ్డే, ఒక సీనియర్ లాయరు కలిసి లోక్‌పాల్ బిల్లు స్థానే యింకొక బిల్లును తయారు చేశారు. దానికి జన్‌లోక్‌పాల్‌బిల్లు అని పేరు పెట్టారు. (అంబుడ్స్‌మన్ బిల్లు). లోక్‌పాల్‌కి అధిక అధికారాలు దీనిలో యివ్వబడ్డాయి. అన్నా యీ జన్‌పాల్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టమని ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించాడు. జంతర్‌మంతర్ నుండి ప్రభుత్వానికి కొత్త బిల్లును తయారు చేసి ఆమోదించమని విజ్ఞప్తి చేశాడు. ఆ బిల్లు తయారు చేయడానికి ప్రభుత్వం నుండి ప్రతినిధులు, పౌర సంఘాల నుండి చేరి సంయుక్తంగా ఒక కమిటీ ఏర్పడాలని



సూచించాడు. లోక్‌పాల్‌కి లోకాయుక్త స్వతంత్ర ప్రతిపత్తి ఉండాలనీ, శిక్షలు కఠినంగా ఉండాలనీ కోరాడు. కాని అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ దానిని తిరస్కరించాడు. అప్పుడు హజారే తాను జన్‌లోక్‌పాల్ బిల్లు ఆమోదించబడే వరకు నిరాహారదీక్ష చేస్తానన్నాడు.

ప్రసార మాధ్యమాల ద్వారా యీ ఉద్యమం గురించి అందరికీ తెలిసింది. అన్నాహజారేకి వేలాదిగా జనం మద్దతు ప్రకటించారు. ఈ ఉద్యమంలో ఏ రాజకీయవేత్తా తన ప్రక్కన కూర్చోవద్దని చెప్పాడు. ఉద్యమం జరుగుతున్న ప్రదేశానికి ఉమాభారతి, ఓం ప్రకాష్ చౌతాలా వచ్చారు. ఆందోళనకారులు వారిని తరిమివేశారు. అన్నాహజారే చేస్తూన్న ఉద్యమానికి మేధాపాట్కర్ అరవింద్ కేజ్రీవాల్, కిరణ్‌బేడీ తమ మద్దతును తెలిపారు. చాలామంది తమ ట్విట్టర్ల ద్వారా, ఫేస్‌బుక్‌ల ద్వారా మద్దతు ప్రకటించారు. అలాగే ఆధ్యాత్మిక గురువులైన రవిశంకర్, స్వామి రాందేవ్, స్వామి అగ్నివేశ్, క్రికెటర్ కపిల్‌దేవ్ ట్విట్టర్ ద్వారా మద్దతు ప్రకటించారు. 2010 సంవత్సరంలో తయారైన లోక్‌పాల్ బిల్లుకి సంబంధించిన మంత్రులలో ఒకరైన శరద్‌పవార్ 2011, ఏప్రిల్ 6వ తేదీన రాజీనామా చేశారు. ఉద్యమానికి అమితంగా మద్దతు ప్రకటించారు యువకులు, యితరుల ఫేస్‌బుక్‌లు, ట్విట్టర్ల ద్వారా భారతదేశంలో బెంగుళూరు, ముంబయి, చెన్నై, అహమ్మదాబాదు, గువహటి, షిల్లాంగ్, ఐజ్వాల్ మొదలైనచోట్ల నిరసనలు తెలియజేశారు.

2011, ఏప్రిల్ 8వ తేదీన ప్రభుత్వం ఉద్యమం పేర్కొన్న డిమాండ్లు అన్నింటినీ అంగీకరించింది. 9వ తేదీన సంయుక్త కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు గెజిట్‌లో



ప్రకటించింది. ఆ కమిటిలో ఒక రాజకీయవేత్త చైర్మన్‌గాను, ఒక ఉద్యమకారుడు, రాజకీయాలతో సంబంధం లేని ఒక వ్యక్తి కో-చైర్మన్‌గాను ఉంటారు. ప్రకటన ప్రకారం ఆ డ్రాఫ్ట్ కమిటీకి ప్రణబ్ ముఖర్జీ చైర్మన్‌గాను, శాంతిభూషణ్ కో-చైర్మన్‌గాను అయ్యారు. ప్రభుత్వం నుండి నామినేట్ చేయబడిన అయిదుగురు మంత్రులు, అయిదుగురు పౌరుల నుండి ఎంపిక చేయబడ్డారు. ప్రణబ్‌ముఖర్జీ, చిదంబరం, వీరప్ప మొయిలీ, కపిల్‌సిబాల్, సాల్మన్‌ఖుర్షీద్ మంత్రులు. అన్నాహజారే, సంతోష్ హెగ్డే, శాంతి భూషణ్, ప్రశాంతభూషణ్, అరవింద్ కేజ్రీవాల్ పౌరులు.

ఏప్రిల్ 9, 2011న హజారే తన 97 గంటల నిరాహార దీక్షను విరమించాడు. మొదట హజారే తనకి మద్దతు యిచ్చిన వారికి మంచినీరు యిచ్చి దీక్ష విరమింపచేశాడు. తాను కూడా మంచినీరు తాగాడు. లోక్‌పాల్ బిల్లు ఆమోదించడానికి 15, ఆగస్టు, 2011 గడువుగా యిచ్చాడు. ఒకవేళ బిల్లు ఆమోదించక లేకపోతే తాను దేశం అంతా ఆందోళనలో పాల్గొనేటట్లు చేస్తానని హెచ్చరించాడు. ఇది రెండవ స్వాతంత్రోద్యమం అవుతుందన్నాడు.

# 11

# జన్‌లోక్‌పాల్ బిల్లు

మొదటి లోక్‌పాల్ బిల్లు 1969లో ఆమోదం పొందింది. తరువాత 1971, 1977, 1985, 1989, 1996, 1998, 2001, 2005, 2008 సంవత్సరాలలో మరికొన్ని లోక్‌పాల్ బిల్లులు ప్రవేశపెట్టారు. ఈ విధంగా 42 సంవత్సరాలు గడిచాయి. కాని అవి రాజ్యసభ యొక్క ఆమోదం పొందలేదు. అన్నా చేసిన నిరాహారదీక్ష నాలుగు రోజులు కొనసాగిన తరువాత మన్మోహన్‌సింగ్ బిల్లని 2011 శీతాకాలం సమావేశాలలో ప్రవేశపెడతామని చెప్పాడు.

## ఉద్దేశింపబడిన బిల్లులోని ముఖ్యాంశాలు

1. అవినీతి వ్యతిరేక సంస్థని "లోక్‌పాల్" అనే పేరుతో కేంద్ర ప్రభుత్వం స్థాపించాలి. రాష్ట్రస్థాయిలో "లోకాయుక్త" స్థాపించాలి.
2. సుప్రీంకోర్టు, కేబినెట్ సెక్రటేరియట్‌లలో మాదిరిగానే లోక్‌పాల్‌ని కూడా కేబినెట్ సెక్రటరీ, ఎన్నికల కమీషన్ పర్యవేక్షించాలి. దీని వల్ల లోక్‌పాల్ కార్యకలాపాలలో

ప్రభుత్వంగాని, మంత్రులుగాని జోక్యం కలగజేసుకోరు. దానికి స్వతంత్ర ప్రతిపత్తి ఉంటుంది.

3. నైపుణ్యం గల I.A.S. ఆఫీసర్లను, పౌరుల్ని, రాజ్యాంగ నిపుణుల్ని, న్యాయమూర్తులు నియమించాలి.

4. సెలక్షన్ కమిటీ యింటర్‌వ్యూలకి వ్యక్తుల్ని ఆహ్వానిస్తారు. ఎవరిని ఎన్నిక చేశారో తరువాత వీడియో రికార్డుంగుల ద్వారా అందరికీ తెలియజేస్తారు.

5. ప్రతినెలా వెబ్‌సైటు ద్వారా లోకాయుక్త చేపట్టిన కేసులు, వారు ఎలా వాటిని పరిష్కరించిందీ, వివరంగా తెలియజేయాలి. గత నెలలో కూడా జరిగినవి తెలియజేయాలి. అపరిష్కృతంగాఎన్ని ఉన్నాయో తెలియజేయాలి.

6. ప్రతి కేసు యొక్క విచారణ ఏడాదిలోగా పూర్తి కావాలి. ఇంకొక కేసులు మిగిలితే మరుచటి సంవత్సరంలో పూర్తి చేయాలి. అంటే రెండు సంవత్సరాలలోగా కేసులు పరిష్కారం కావాలి.

7. అవినీతిపరుని వల్ల ప్రభుత్వానికి ఏదైనా నష్టం కలిగితే అతనికి శిక్ష పడేటప్పుడే ఆ నష్టాన్ని భర్తీ చేయాలి.

8. ఒక పౌరుని వల్ల ప్రభుత్వము యొక్క పని యిచ్చిన గడువులోగా పూర్తికాకపోతే బాధ్యులైన వారికి లోక్‌పాల్ జరిమానా విధించవచ్చు. ఆ డబ్బుని ఫిర్యాదిదారునికి యివ్వవచ్చును.

9. లోక్‌పాల్ ఆఫీసర్ల మీద ఏవైనా ఫిర్యాదులు వస్తే వాటిని విచారణ చేసి, నిజమని ఋజువైతే, ఆ ఆఫీసరుని రెండు నెలల లోగా బర్తరఫు చేయాలి.

10. ప్రస్తుతం ఉన్న CBI తాలూకు డిపార్ట్‌మెంటల్ విజిలెన్స్ అండ్ ఏంటీ కరప్షన్ బ్రాంచ్‌లు "లోక్‌పాల్"లో కలపబడాలి. అప్పుడు లోక్‌పాల్‌కి పూర్తి అధికారం వస్తుంది. స్వతంత్రంగా విచారణ చేయగలదు. శిక్ష విధించగలదు.

11. అవినీతి సంఘటనల్ని గురించి హెచ్చరించే వారిని కొంతమంది నియమించాలి.

12. అవినీతి నిరోధక ఉద్యమాలలో ఆందోళనకారులను బాధపెట్టేవారికి లోక్‌పాల్ రక్షణ యివ్వాలి.

# 12

# జన్‌లోక్‌పాల్ బిల్లు యొక్క డ్రాఫ్ట్

అవినీతి నిరోధించడం, బాధితులకు పరిహారం చెల్లించడం, వారికి రక్షణ కల్పించడం యీ బిల్లు యొక్క లక్ష్యం.

**1. ఆరంభం, పేరు :**

1. దీనిని 2010వ సంవత్సరం "జన్‌లోక్‌పాల్ బిల్లు" అంటారు.
2. ఇది ఆమోదించబడిన 120వ రోజున అమలులోకి వస్తుంది.

**2. నిర్వచనాలు :**

1. తన విధ్యుక్తధర్మాన్ని ఒక ప్రభుత్వ ఉద్యోగి నెరవేర్చడానికి చేసే క్రియనే "చర్య" (action) అంటారు. అంతేకాక పని చేయకపోవడం, యిటువంటి విషయాల్ని కనుక్కోవడం మొదలైనవి చర్యకిందే వస్తాయి.
2. ఒక ప్రభుత్వోద్యోగి 1.తప్పుగా ప్రవర్తించినా, 2. అవినీతి చేస్తూ పట్టుబడ్డా "నేరారోపణ" అంటారు.
3. బాధితులు చేసే ఫిర్యాదులు, నేరారోపణ, లేక రక్షణ కోరడం మొదలైనవి "ఫిర్యాదు" కిందికి వస్తాయి.
4. ఏ చర్య భారతీయ శిక్షాస్మృతి ప్రకారం శిక్షించదగినదో, లేదా 1988వ సంవత్సరంలో చేయబడిన అవినీతి నిరోధక చట్టం ప్రకారం శిక్షించదగినదో, ప్రభుత్వ శాసనాలను ఉల్లంఘించి ప్రభుత్వం నుండి లాభం పొందే వ్యక్తిగాని, ఒక ప్రభుత్వ ఉద్యోగి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని అటువంటి వ్యక్తికి సహాయం చేసినా అతడు అవినీతికరమైన పనులు చేసి శిక్షార్హుడవుతాడు. దీనినే "అవినీతి" అంటారు.
5. ప్రభుత్వం లేక కేంద్రప్రభుత్వం అంటే "భారతప్రభుత్వం".
6. ఏ వ్యక్తి సివిల్ సర్వీసులోగాని, కేంద్రప్రభుత్వంలో గాని, హైకోర్టు, సుప్రీంకోర్టులలో గాని, డిప్యుటేషన్ మీద గాని, శాశ్వతంగా గాని, తాత్కాలికంగా గాని నియమితులైన వానిని "ప్రభుత్వోద్యోగి" అంటారు. దీనిలో న్యాయమూర్తులు చేరరు.

7. పరిపాలన తీరు సక్రమంగా లేనందువల్ల ఒక వ్యక్తికి అన్యాయం జరిగినా, అతడు కష్టాలు అనుభవించినా ఆ అనుభవాల్ని "బాధలు" అంటారు.

8. "లోక్‌పాల్" అంటే –

(a) చట్టంలో నిర్ణయించబడిన వాటిని ఆచరణలో పెట్టే సభ్యుల సంఘం.

(b) ఈ చట్ట ప్రకారం దానిలోని నియమాలు పాటిస్తూ, దానిలో చెప్పబడిన అంశాలను బాధ్యతాయుతంగా ఆచరిస్తూ, మితిమీరకుండడం, లేదా చట్టంలోని నియమాల్ని, అంశాల్ని పాటించే ఉద్యోగి.

(c) అన్ని విషయాలలోను చైర్‌పర్సన్, సభ్యులు ఏకగ్రీవంగా పనిచేయడం.

9. "సక్రమంగా పరిపాలన లేకపోవడం" అంటే –

(a) పాలనా విధానంలో జరిగే చర్య సహేతుకంగా లేకపోతే, అన్యాయంగా కనిపిస్తే, సక్రమంగా లేకపోతే, విచక్షణతో కూడుకుని ఉంటే, అధికారం చలాయించేటట్లు ఉంటే–

(b) ఒక చర్య జరగడంలో నిర్లక్ష్యం చూపినా, జాప్యం చేసినా, పాలనా విధానంలో అవకతవకలు జరిగినా –

(9a) "అల్పశిక్ష", "కఠినశిక్ష" అంటే –

CCS ప్రవర్తనా నియమావళిలో చెప్పబడినవి.

10. "దుష్ప్రవర్తన" అంటే –

ప్రవర్తనా నియమావళిలో చెప్పబడినవి.

11. "పబ్లిక్ అథారిటీ" అంటే – ఏ అధికారమైన ఒక సంఘం లేదా స్వీయ ప్రభుత్వం యీ క్రింది విధంగా నెలకొల్పబడితే.

(a) రాజ్యాంగ ప్రకారం

(b) పార్లమెంటు యొక్క చట్టం ప్రకారం

(c) ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన ప్రకారం

(d) ప్రభుత్వ స్వాధీనంలో, ప్రభుత్వనిధులతో నడపబడుతున్న వాటి ప్రకారం

12. "పబ్లిక్ సర్వెంట్" అంటే

(a) ప్రధానమంత్రి

(b) మంత్రి

(c) పార్లమెంటు సభ్యుడు

(d) హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు

(e) ప్రభుత్వ ఉద్యోగి

(f) చైర్‌మన్, వైస్ చైర్మన్, స్థానిక అధికారంలో ఉండే సభ్యుడు, కేంద్ర ప్రభుత్వం నడిపే కార్పొరేషన్ సభ్యుడు, పార్లమెంటు చట్ట ప్రకారం ఏర్పాటైన కో–ఆపరేటివ్ సంఘసభ్యుడు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంపెనీలోనివారు ప్రభుత్వం చేత స్థాపించబడిన కమిటీ లేక బోర్డులోని సభ్యుడు.

(g) 1988వ సంవత్సరంలో సెక్షన్ 2(c) ప్రకారం చేయబడిన చట్టం లోనివారు.

(h) కేంద్ర ప్రభుత్వం అప్పుడప్పుడు ప్రకటించిన అధికారులు

13. "విజిలెన్స్ ఏంగిల్" అంటే

(a) అవినీతికరమైన చర్యలు.

(b) ఇచ్ఛాపూర్వకంగా చేసే నిర్లక్ష్యం, ఖాతరు చేయకపోడం, నిర్ణయాలు చేయడంలో తులనాత్మకత లేకపోవడం, విధానాల్ని ఉల్లంఘించడం, నిర్ణయాలు ఆచి,తూచి చేయకుండా అతిగా చేయడం, అధికారికి విషయాల్ని సకాలంలో తెలియజేయకపోవడం.

(c) చర్య తీసుకోవడంలో జాప్యం చేయడం, అవినీతి గల ఉద్యోగులపై సరియైన చర్య సకాలంలో తీసుకోకపోవడం, విధిని నిర్లక్ష్యం చేయడం.

(d) విచక్షణను చూపించడం.

(e) సూచనలు యిచ్చేవారిని బాధించడం.

(f) ఒక కేసుని దీర్ఘకాలం అపరిష్కృతంగా ఉంచడం, విపరీతంగా అన్యాయంగా జాప్యం చేయడం.

(g) అవినీతికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవడంలో నేరస్తులకు సహాయం చేయడం, నైతికంగా ఉండే అమాయకుల్ని లక్ష్యం చేయడం.

(h) అప్పుడప్పుడు "లోక్‌పాల్" చేత ప్రకటింపబడిన అంశాలు

14. "విజిల్‌బ్లోయర్" యీ క్రింది విధంగా భయపెట్టబడతాడు.

   (a) ఉద్యోగంలో అపకారం, అంటే అనవసరంగా బదిలీ చేయబడడం, ప్రమోషన్ యివ్వకపోవడం, అవసరమైనవి సమకూర్చకపోవడం, డిపార్టుమెంటల్‌గా చర్య తీసుకోవడం, విచక్షణాయుతంగా ప్రవర్తించడం.

   (b) భౌతికంగా హాని తలపెట్టడం

   (c) లోక్‌పాల్‌కి ఫిర్యాదు చేయడం వల్లా, సమాచార హక్కు కావాలని దరఖాస్తు చేసుకోవడం వల్లా, అవినీతిని బహిర్గతం చేయడం వల్లా, చట్టపరంగా వెళ్ళడం వల్లా అతనికి హాని కలుగవచ్చును.

## 3. లోక్‌పాల్ సంస్థని స్థాపించడం, లోక్‌పాల్‌ని నియమించడం

1. లోక్‌పాల్ సంస్థకు ఒక చైర్‌పర్సన్, పదిమంది సభ్యులు ఉంటారు. వారితోపాటు ఆఫీసర్లు కూడా ఉంటారు.
2. చట్టంలో ఉన్న నియమాల ప్రకారం చైర్‌పర్సన్, సభ్యులు ఎంపిక చేయబడతారు.
3. లోక్‌పాల్ చైర్‌పర్సన్‌గాను, సభ్యులుగాను ఎంపిక చేయబడినవారు రాష్ట్రపతి ముందు ప్రతిజ్ఞ చేయాలి.
4. చైర్‌పర్సన్‌ని, సభ్యుల్ని రాష్ట్రపతి మొదటి లోక్‌పాల్‌ని నియమిస్తాడు. ఆరునెలల్లో అన్ని హంగులతోను అది పని చేయాలి.
5. ఈ క్రింది సందర్భాలలో చైర్ పర్సన్ యొక్క లేక సభ్యుని యొక్క ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేస్తుంది.

   (a) పదవీ విరమణ – పదవీ విరమణకు 3 నెలల ముందు భర్తీ చేయాలి.

   (b) ఆకస్మిక సంఘటన చోటు చేసుకున్నప్పుడు.

## 4. చైర్‌పర్సన్, లోక్‌పాల్ సభ్యులు :

ఈ క్రింది పదవుల్ని చైర్‌పర్సన్, సభ్యులు అలంకరించరాదు.

(a) పార్లమెంటులోగాని, రాష్ట్ర శాసనసభలోగాని సభ్యుడుగా ఉండకూడదు.

(b) లాభాలు వచ్చే ట్రస్టుకిగాని, యితర వాటికి గాని అధికారిగా ఉండకూడదు.

(c) ఒక వ్యాపారంగాని, యితర విధంగా ఆదాయం వచ్చే వాటిని గాని కలిగి ఉండకూడదు.

(d) ఒకవేళ అలా ఉన్నట్లయితే వాటికి వెంటనే రాజీనామా చేయాలి.

(e) వ్యాపారం చేస్తూ ఉంటే, దానితో సంబంధం ఉండకూడదు.

(f) ఇంకొక వృత్తిని చేపడితే వెంటనే విరమించుకోవాలి.

(g) లోక్‌పాల్‌గా చేసే పనులకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఆటంకం కలిగించే దానిని దేనినీ చేపట్టకూడదు. ఇదివరకు అలా చేపట్టిన వాటి వల్ల లోక్‌పాల్ కార్యక్రమాలకి ఆటంకం కలిగితే అటువంటి వానిని లోక్‌పాల్‌గా నియమించకూడదు.

**5. ఉద్యోగ కాలపరిమితి, షరతులు :**

1. నియమించబడి పగ్గాలు చేపట్టిన దగ్గర నుండి అయిదు సంవత్సరాలు పదవిలో ఉండవచ్చును. లేదా 70 సంవత్సరాల వయస్సు వరకు ఉండవచ్చు. (ఏది ముందయితే అది)
2. పదవీ విరమణ ముందే చేయదలచుకుంటే రాతపూర్వకంగా రాష్ట్రపతికి అంద జేయాలి.
3. చట్టంలో ఉన్న నియమాల ప్రకారం చైర్‌పర్సన్‌ని గాని, సభ్యునిగాని తొల గించవచ్చును.
4. చైర్ పర్సన్‌కి గాని, సభ్యునికి గాని ప్రధాన న్యాయమూర్తి జీతం, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జీతం యివ్వబడుతుంది.
5. చట్టంలో పొందుపరిచిన నియమాల ప్రకారం చైర్‌పర్సన్‌కీ, సభ్యునికీ ఎలవెన్సులు, పెన్షన్ యివ్వబడతాయి. వారికి అనుకూలంగా యీ చెల్లింపులు మార్చబడవు.
6. లోక్‌పాల్ యొక్క జీతాలు, ఎలవెన్సులు, యితర ఖర్చులు భారతదేశపు కన్సాలిడేటెడ్ నిధి నుండి చెల్లించబడతాయి.
7. "లోక్‌పాల్ నిధి" అనే ప్రత్యేక నిధి ఉంది. జరిమానాల ద్వారా వచ్చిన డబ్బుని దానిలో జమచేస్తారు. ప్రభుత్వానికి నష్టం జరిగితే పదిశాతం యిస్తారు. అది కూడా ఆ నిధిలో జమ చేస్తారు. ఆ డబ్బుని ఖర్చు చేసే అధికారం లోక్‌పాల్‌దే. లోక్‌పాల్‌ని అభివృద్ధి చేయడానికి యీ నిధిని ఉపయోగించవచ్చును.

8. చైర్‌పర్సన్‌గాని, సభ్యుడుగాని ఏ ప్రభుత్వ పదవులలో నియమితులు కాకూడదు. ఒకసారి చైర్‌పర్సన్‌గా గాని, సభ్యుడిగా గాని ఉన్నవారు ఆ పదవిలో అయిదు సంవత్సరాల కంటే ఎక్కువకాలం ఉండకూడదు. వారిని తిరిగి నియమించకూడదు.

## 6. చైర్ పర్సన్‌ని, సభ్యుని నియమించడం :

1. సెలక్షన్ కమిటీ నిర్ణయించిన వ్యక్తిని రాష్ట్రపతి చైర్‌పర్సన్‌గాను, సభ్యునిగాను నియమిస్తాడు.

2. ఈ క్రింది వారు నియమించడానికి అర్హులు కారు.

   (a) భారతీయ పౌరుడు కానివారు.

   (b) నేరారోపణ చేయబడి, శిక్షింపబడిన వ్యక్తి.

   (c) 40 సంవత్సరాలకు తక్కువ వయస్సున్నవారు.

3. లోక్‌పాల్‌లో కనీసం నలుగురు సభ్యులు న్యాయశాఖలో పనిచేసి ఉండాలి. లేదా యిద్దరు సభ్యులు చైర్మన్‌తో సహా సివిల్ సర్వెంట్సు అయి ఉండాలి.

4. నిజాయితీ గలవారు, అంతకు ముందు అవినీతిపై పోరాటం చేసినవారు నియమితులు కావడానికి అవకాశం ఉంది.

5. ఈ క్రింది వారిలో ఒక సెలక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలి.

   (a) భారత ఉపరాష్ట్రపతి.

   (b) లోక్‌సభ స్పీకర్

   (c) సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తులు యిద్దరు.

   (d) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు యిద్దరు

   (e) అయిదు నక్షత్రాలు కలిగిన విశ్రాంత సైనికులు

   (f) మానవ హక్కుల కమీషన్ యొక్క చైర్‌పర్సన్

   (g) కాంప్ట్రోలరు, ఆడిటర్ జనరల్

   (h) ప్రధాన ఎన్నికల కమీషనర్

6. ఉపరాష్ట్రపతి సెలక్షన్ కమిటీకి చైర్ పర్సన్‌గా ఉంటాడు.

7. ఎన్నిక యీ క్రింది పద్ధతిలో జరుగుతుంది.

   (a) రికమండేషన్ ప్రత్యేక ప్రకటనల ద్వారా ఆహ్వానింపబడతాయి.

   (b) అలా రికమండేషన్ చేసిన వారు తాము రికమండ్ చేసిన వ్యక్తిని ఎందుకు రికమండ్ చేశారో, ఆ వ్యక్తిగతంలో ఎటువంటి కార్యకలాపాలలో పాల్గొన్నాడో తెలియజేయాలి.

   (c) రికమండ్ చేసిన వారి పేర్లను వెబ్‌సైట్లో ఉంచుతారు.

   (d) ఎన్ని ఖాళీలున్నాయో అన్ని పేర్లను మాత్రమే సెలక్షన్ కమిటీ ఎంపిక చేయాలి.

   (e) ఎంపిక అయినవారి పేర్లు వెబ్‌సైట్లో పెడతారు.

   (f) ప్రజల నుండి అభ్యంతరాలు మొదలైనవి ఆహ్వానింపబడతాయి.

   (g) ఎంపిక చేయబడిన వ్యక్తుల గురించి సెలక్షన్ కమిటీ అదనపు సమాచారం సేకరించవచ్చు.

   (h) ఎంపిక చేయబడిన వ్యక్తుల సమాచారం సెలక్షన్ కమిటీలోని ప్రతి సభ్యునికి ముందుగా తెలియజేయాలి.

      (i) సమాచారం సేకరించిన ప్రతి అభ్యర్థి గురించి కమిటీ చర్చిస్తుంది. ఎక్కువ మంది సభ్యులు ఎంపిక చేసిన వ్యక్తి నియమింపబడతాడు.

      (j) సెలక్షన్ కమిటీ యొక్క సమావేశాలు వీడియోలో రికార్డు చేయబడి ప్రజలందరికీ తెలియజేయబడాలి.

8. సెలక్షన్ కమిటీ ఎంపిక చేసినవారిని ప్రధానమంత్రి వెంటనే రాష్ట్రపతికి తెలియజేస్తాడు. అతడు ఒక నెలలోగా ఆమోదముద్ర వేస్తాడు.

9. సెలక్షన్ కమిటీ అభ్యర్థుల్ని ఎంపిక చేస్తూన్న సమయంలో ఏ సభ్యుడైనా పదవీ విరమణ చేసినా, అతడు ఎంపిక పూర్తి అయ్యేవరకు కొనసాగవచ్చును.

## 7. చైర్‌పర్సన్‌ని గాని, సభ్యుల్ని గాని తొలగించడం :

1. రాష్ట్రపతి ఆజ్ఞ లేనిదే చైర్‌పర్సన్‌నిగాని, సభ్యునిగాని తొలగించకూడదు. తొలగించడానికి యీ క్రింది విషయాలు పరిగణనలోకి తీసుకోవాలి.

   (a) సత్ప్రవర్తన లేకపోవడం

   (b) వృత్తిరీత్యాగాని, మానసిక పరిస్థితి రీత్యా గాని అసమర్థత



P.G. 999/D/SRI LAKSHMI ANNA HA JARAE\ANNA HA JARAE\1 PROOF

(c) దివాలా తీయడం
(d) అనైతిక చర్య వల్ల నేరారోపణ చేయబడడం
(e) ఇంకొక వృత్తిని స్వీకరించడం
(f) ఆర్థిక లాభాలు పొందడం
(g) ఒక కేసులో ఎవరికైనా పక్షపాతం చూపడం
(h) ప్రభుత్వ ఉద్యోగుల్ని ప్రభావితం చేయడం.

(i) అవినీతి నిరోధక చట్టం ప్రకారం వాటి నియమాల్ని అతిక్రమించడం. లేదా ప్రవర్తన సరిగా లేకపోవడం

(j) చైర్‌పర్సన్‌గాని, సభ్యుడుగాని, ఒక పని ద్వారా స్వలాభం పొందితే అది దుష్ప్రవర్తన అవుతుంది.

2. లోక్‌పాల్‌లో ఏ సభ్యునినైనా లేదా చైర్‌పర్సన్‌నైనా తొలగించడానికి ఎవరైనా సూచిస్తే, యీ క్రింది విధంగా చేయాలి.

(a) ఏ వ్యక్తియైనా లోక్‌పాల్‌లోని చైర్‌పర్సన్‌గాని, సభ్యుని గాని తొలగించడానికి సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేయవచ్చును. అలా దాఖలు చేయడానికి గల కారణాలు స్పష్టంగా తెలియజేయాలి.

(b) సుప్రీంకోర్టు దానిని గ్రహించి యీ క్రింది విధంగా చేయవచ్చును.

(i) ప్రత్యేక విచారణ కమిటీని సుప్రీంకోర్టు నియమించి, దాని చేత విచారణ జరిపించవచ్చును. ఆ కమిటీ మూడు నెలల లోగా నివేదిక పంపాలి.

(ii) విచారణ జరుగుతూ ఉండగా సబ్‌క్లాజ్, ప్రకారం విచారణ చేస్తూన్న ఒక సభ్యునికి కొంత పనిని తీసివేయవచ్చును. లేదా పనిని పూర్తిగా తొలగించవచ్చును.

(iii) ఏ తప్పూ దొరకకపోతే దరఖాస్తుని కొట్టివేయవచ్చును.

(iv) తప్పు దొరికితే ఆ చైర్‌పర్సన్‌ని గాని, సభ్యుని గాని తొలగించవలసినదిగా రాష్ట్రపతికి రికమెండ్ చేయవచ్చును.

(v) అవినీతి నిరోధక చట్టం ప్రకారం అవినీతిపరుడు శిక్షార్హుడైతే, డైరక్టుగా కేసు రిజిస్టరు చేసి, ప్రత్యేక బృందం చేత విచారణ జరిపించవచ్చును.

(d) ఆ కమిటీలో సుప్రీంకోర్టు సీనియర్ ప్రధాన న్యాయమూర్తులు అయిదుగురు ఉంటారు.

(e) సుప్రీంకోర్టు పిటిషన్‌ని విచారణ జరపకుండా తిరస్కరించకూడదు.

(f) కొంటెతనంగా ఫిర్యాదు చేసినవారికి జరిమానా గాని, ఒక ఏడాది జైలుశిక్షగాని కోర్టు విధించవచ్చు.

(g) అవినీతి ఋజువైతే సుప్రీంకోర్టు ప్రధానమంత్రికి తెలియజేయవస్తుంది. వెంటనే అతడు అతనిని తొలగించవలసిందిగా రాష్ట్రపతికి రికమండ్ చేస్తాడు. రాష్ట్రపతి ఆమోదాన్ని తెలియజేస్తాడు. తొలగించడం ఒక నెలలోగా జరిగిపోవాలి.

## లోక్‌పాల్ యొక్క అధికారాలు, విధులు

### 8. లోక్‌పాల్ యొక్క విధులు :

1. లోక్‌పాల్ యీ క్రింది వాటికి బాధ్యుడవుతాడు.

(a) అవినీతి నిరోధక చట్టం క్రింద అవినీతిపరుల గురించి వచ్చిన ఫిర్యాదుల్ని స్వీకరిస్తాడు.

(b) ఒక ప్రభుత్వ ఉద్యోగి తప్పు చేస్తే వచ్చిన ఫిర్యాదుల్ని స్వీకరిస్తాడు.

(c) బాధితుల బాధలు

(d) అవినీతి గురించి తెలియజేసే వారి నుండి వచ్చిన ఫిర్యాదులు

(e) లోక్‌పాల్ సభ్యుల మీద వచ్చిన ఆరోపణలు

(1A) లోక్‌పాల్‌లో పనిచేసే వారందరూ నిజాయితీపరులుగా, ఉండేటట్లు చూడవలసిన బాధత్య లోక్‌పాల్‌ది. వారు తాత్కాలిక ఉద్యోగులైనా సరే.

2. లోక్‌పాల్ విచారణల నివేదిక వచ్చిన తరువాత యీ క్రింది విధంగా చర్య తీసుకోవచ్చును.

(a) ఫిర్యాదు సరిగా లేకపోతే కేసుని మూసివేయవచ్చు.

(b) అలా ఫిర్యాదు చేసిన వారిమీద తగిన చర్య తీసుకోవచ్చు.

(c) ప్రవర్తనా నియమావళి ప్రకారం తగిన శిక్ష విధించాలని రికమండ్ చేయవచ్చు. అవినీతి ఋజువైతే ఆ చట్టప్రకారం ప్రభుత్వ ఉద్యోగిని తొలగించవచ్చు.

(d) విచారణకి సంబంధించిన లీజునుగాని, ఒప్పందాన్ని గాని, అనుమతినిగాని మార్పు చేయడం లేదా రద్దుచేయడం గాని చేయవచ్చును.

(e) అవినీతికి పాల్పడిన కంపెనీనిగాని, కంట్రాక్టర్‌నిగాని బ్లాక్‌లిస్టులో పెట్టాలి.

(f) బాధితుల బాధల్ని తొలగించడానికి సంబంధిత అధికారులకి మార్గదర్శకాలు సూచించాలి.

(g) చట్టంలో ఉన్న నియమాల్ని తప్పక పాటించాలి.

(h) బాధితులకు సరియైన రక్షణ కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

3. సుమోటోగా తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలి.

4. అవినీతి లేకుండా చేయడానికి సంబంధిత అధికారులకి తగు మార్పులు, చేర్పులు విధానాలలో చేయడానికి తగిన సూచనలు యివ్వాలి.

5. లోక్‌పాల్ యిచ్చిన ఆర్డర్లను ప్రభుత్వం పాటించి తీరాలి. అటువంటి ఆర్డరు వచ్చిన ఒక వారంలోగా దానిని ఆచరణలో పెట్టాలి.

6. అవినీతి నిరోధక చట్టంలోని 19వ సెక్షన్‌ని తీసివేయాలి. ఈ చట్టప్రకారం, ఢిల్లీ ప్రత్యేక పోలీసు విభాగ చట్టంలోని సెక్షన్ A వర్తించదు.

7. ఈ చట్ట ప్రకారం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 197 వర్తించదు. లోక్‌పాల్ అనుమతి యిస్తేనే విచారణ జరపడానికి గాని, చర్య తీసుకోడానికి యిచ్చే అనుమతులు చెల్లవు.

## 9. వారంటు యివ్వడం మొదలైనవి :

1. సమాచారాన్ని పొందిన ఫలితంగా లోక్‌పాల్ యీ క్రింది విషయాలు నమ్మవచ్చును.

(a) (i) ఈ చట్టప్రకారం ఎవరికయితే సమనుగాని, నోటీసుగాని యివ్వబడుతుందో అతడు విచారణకి ఉపయోగపడే డాక్యుమెంటు సమర్పించడు.

(ii) డబ్బుగాని, యిల్లుగాని, విలువైన వస్తువులు గాని తన వద్ద ఉన్నట్లు సోదా చేసే సమయంలో బయటపెట్టడు.

(b) ఏ విచారణ నిమిత్తమైనా సాధారణ తనిఖీ జరుగుతుంది. ఆ తనిఖీ ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు ద్వారా జరుగవచ్చును.

(i) అతడు డబ్బు, డాక్యుమెంట్లు, ఆభరణాలు దాచి ఉంటాయనే అనుమానంతో యింట్లోకి ప్రవేశించి సోదా చేయవచ్చును.

(ii) అనుమానం ఉన్న ఏ వ్యక్తినైనా సోదా చేయవచ్చును.

(iii) తాళాలు లేకపోతే ఒక తలుపు యొక్క గాని, పెట్టె యొక్కగాని లాకర్ యొక్క గాని తాళాలు పగులగొట్టే అధికారం ఉంది. దొరికిన డబ్బుని, ఆభరణాల్ని, యితర విలువైన వస్తువుల్ని పట్టుకోవచ్చును.

(iv) దొరికిన వాటిపై గుర్తులు వేయడం గాని, వాటి నకళ్ళు తీయడంగాని చేయవచ్చును.

(v) లేదా ఏమేమి పట్టుబడ్డాయో రాసుకోవచ్చును.

2. 1973 సంవత్సరపు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో ఉన్న ప్రకారం చర్య తీసుకోవచ్చును.

3. ఇచ్చిన వారంటు 93వ సెక్షన్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 ప్రకారం కోర్టు యిచ్చిన వారంటుతో సమానం.

## 10. సాక్ష్యం :

1. ఈ చట్టప్రకారం ప్రాథమిక విచారణలో కూడా లోక్‌పాల్ ఎవరి వద్దనుండైనా కేసుకి సంబంధించిన వివరాలు సేకరించవచ్చు.

2. ఒక సివిల్ కోర్టుకి ఉన్న అన్ని అధికారాలు లోక్‌పాల్‌కి ఉన్నాయి. 1908వ సంవత్సరపు క్రిమినల్ కోడ్‌ని అనుసరించి యీ క్రింది విషయాలలో లోక్‌పాల్‌కి అధికారాలున్నాయి.

(a) హాజరు కావాలని సమన్లు జారీ చేయడం, ప్రతిజ్ఞ చేయించడం.

(b) ఋజువు చేయడానికి తగిన డాక్యుమెంట్లు కోరడం.

(c) అఫిడవిట్లు ద్వారా సాక్ష్యాధారాలు సేకరించడం.

(d) ఏ కోర్టు నుండి గాని, ఆఫీసు నుండి కాపీగాని, పబ్లిక్ రికార్డుగాని కోరడం.

(e) సాక్షుల్ని విచారించడానికిగాని, సాక్ష్యాల్ని పరిశీలించడానికి గాని కమీషన్లు వేయడం

(f) అబద్ధపు సాక్ష్యాలతో కేసు వేస్తే నష్టపరిహారం యిప్పించేటట్లు చేయడం.

(g) ఆలస్యానికి తగిన మూల్యం చెల్లించేటట్లు చేయడం

(h) ఇతర విషయాలు

3. భారతీయ శిక్షాస్మృతిలోని 193వ సెక్షన్ ప్రకారం లోక్‌పాల్ తీసుకునే చర్యలు కోర్టువారు తీసుకున్న చర్యలలాగే పరిగణించాలి.

## 11. లోక్‌పాల్ యొక్క నివేదికలు మొదలైనవి :

1. లోక్‌పాల్ తీసుకున్న చర్యల గురించి రాష్ట్రపతికి వార్షిక నివేదిక పంపాలి.
2. నివేదిక అందిన తరువాత వివరాలతో ఆ ప్రతిని పార్లమెంటుకి అందజేయాలి.
3. ప్రతినెలా లోక్‌పాల్ తన వెబ్‌సైట్‌లో ఎన్ని కేసులు స్వీకరింపబడ్డాయో, ఎన్ని పరిష్కరింపబడ్డాయో, గత నెలలో ఎన్ని కేసులు స్వీకరింపబడ్డాయో, పరిష్కరింపబడ్డాయో, ఎన్ని పెండింగులో ఉన్నాయో వివరాలు పొందుపరచాలి.

## 12. లోక్‌పాల్ ఒక పోలీసు ఆఫీసరుగా పరిగణింపబడతాడు :

1. క్రిమినల్ ప్రొసీజరు కోడ్, సెక్షన్ 36 ప్రకారం లోక్‌పాల్, సభ్యులు, విచారణ చేసేటప్పుడు పోలీసు ఆఫీసర్లుగా పరిగణింపబడతారు.
2. 1968వ సంవత్సరపు అవినీతి నిరోధక చట్ట ప్రకారం విచారణ జరపడానికి, ఏ నేరానికైనా చర్య తీసుకోవడానికి అధికారం ఉంది.

## 13. ఆజ్ఞల్ని ధిక్కరిస్తే తీసుకునే అధికారాలు :

1. ఏ ఆఫీసర్లు ఒక ఆజ్ఞని పాటించాలో లోక్‌పాల్ స్పష్టంగా వారి పేర్లు పేర్కొనాలి. వారు ఎలా ఆ ఆజ్ఞని పాటించాలో తెలియజేయాలి. ఎంతకాలంలో దానిని పూర్తి చేయాలో కూడా స్పష్టంగా తెలియజేయాలి.
2. అనుకున్న సమయంలో, అనుకున్న విధంగా ఆ పనిని ఆ ఉద్యోగులు పూర్తి చేయకపోతే, వారికి లోక్‌పాల్ జరిమానా విధించవచ్చు.

3. జీతాలు యిచ్చే ఆఫీసరు వారి జీతాల నుండి ఆ జరిమానాని వసూలు చేయాలి. అలా వసూలు చేయకపోతే జీతాలు యిచ్చే ఆఫీసరుకి కూడా జరిమానా పడుతుంది.
4. తన ఆజ్ఞల్ని ఖచ్చితంగా పాటించేటట్లు చూడడానికి లోక్‌పాల్ హైకోర్టు కోర్టు ధిక్కరణకి ఎలాంటి శిక్ష విధిస్తుందో అటువంటి శిక్ష విధించే అధికారం ఉంది.

**13A. అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 4 క్రింద ప్రత్యేక న్యాయమూర్తులు :**

1. ప్రతీ ఏడాది ఆ ఏడాది కేసులు పరిష్కారమవడానికి ఎంతమంది ప్రత్యేక న్యాయ మూర్తులు ఆయా ప్రదేశాలలో అవసరమో లోక్‌పాల్ ప్రభుత్వానికి తెలియజేయాలి. ఆ సంఖ్య అందిన మూడు నెలలలోగా ప్రభుత్వం అంతమంది న్యాయమూర్తుల్ని నియమించాలి.

   కొత్త నియామకాలు చేపట్టేటప్పుడు ప్రభుత్వం లోక్‌పాల్‌తో చర్చించి, నిజాయితీ పరులైన వారిని నియమిస్తుంది.

**13 B.** పెండింగ్ కేసుల గురించి లోక్‌పాల్ కమిటీ లేఖ రాయాలి.

**14. లోక్‌పాల్ పనిచేసే విధానం :**

1. చైర్మన్ లోక్‌పాల్‌ని సక్రమంగా నడిపించే బాధ్యత తీసుకోవాలి.
2. పాలసీ విధానాలు చర్చించడం, నియమావళి తయారుచేయడం, ఉద్యోగులు చేయవలసిన పనుల్ని నిర్ణయించడం, ఉద్యోగులకు పరిమిత అధికారాలు యివ్వడం మొదలైనవి లోక్‌పాల్, సభ్యులు కలిసి చేస్తారు.
3. చైర్‌పర్సన్ ప్రధానమంత్రితో ఏడాదికి ఒకసారి సమావేశం అవుతాడు. ఆ సమా వేశంలో లోక్‌పాల్ యొక్క ఆర్థిక అవసరాలు, ఎంతమంది ఉద్యోగుల్ని నియ మించాలి మొదలైన విషయాలు చర్చిస్తారు. ప్రభుత్వం వాటిని తీరుస్తుంది.

   3A వ్యయాన్ని కన్సాలిడేటెడ్ నిధి భరిస్తుంది.

   3B ఉద్యోగులు నిజాయితీగా వ్యవహరించేటట్లు విచారణలలో నిజాయితీ ఉండేటట్లు లోక్‌పాల్ తగిన చర్యలు తీసుకుంటాడు. దీనికోసం లోక్‌పాల్‌కి నియమావళిని తయారుచేయడానికి, పనిని పంచడానికి, అసమర్ధులైన

ఉద్యోగులపై చర్య తీసుకోడానికి, అవినీతిపరులైన ఉద్యోగుల్ని శిక్షించడానికి లోక్‌పాల్‌కి అధికారాలున్నాయి.

4. లోక్‌పాల్ గ్రూపులుగా పనిచేస్తుంది. ఒక్కొక్క గ్రూపులో ముగ్గురు అంతకంటె ఎక్కువమంది సభ్యులుంటారు. కేసులు ఆ గ్రూపులకు యిస్తారు. ఒక్కొక్క గ్రూపులో కనీసం ఒక న్యాయమూర్తి ఉండాలి.

5. ఇటువంటి గ్రూపులు

   (i) సంయుక్త కార్యదర్శికి, అంతకంటె పై అధికారికి శిక్షలు విధించడానికి అనుమతులిస్తాయి.

   (ii) తమ వద్ద పనిచేస్తున్న ఉద్యోగులపై వచ్చే ఫిర్యాదుల్ని పరిశీలిస్తాయి.

   (iii) లోక్‌పాల్ అప్పుడప్పుడు యిచ్చే ఆర్డర్లపై చర్చిస్తాయి. ఆచరణలో పెడతాయి.

   గ్రూపులతో కూడిన లోక్‌పాల్ ఏ గ్రూపులో ఏయే కేసులు స్వీకరించాలి, ఏ కేసులు ముఖ్య విజిలెన్స్ ఆఫీసర్లు చేపట్టాలి అనే విషయాల్ని నిర్ణయిస్తుంది. ఈ నిర్ణయాలు ప్రభుత్వానికి కలిగే నష్టాల మీద, నిందితుడి అంతస్తు మీద, ప్రజలకి కలిగే నష్టాల మీద ఆధారపడి ఉంటాయి.

6. సుమోటోగా ఏ కేసునైనా లోక్‌పాల్ స్వీకరించవచ్చును.

7. క్యాబినెట్ సభ్యునిపై విచారణ జరపడానికిగాని, చర్య తీసుకోవడానికి గాని లోక్‌పాల్‌లోని సభ్యులందరూ నిర్ణయించాలి.

8. కనీసం ఏడుగురు సభ్యులైనా అటువంటి నిర్ణయాలు తీసుకోవాలి.

9. లోక్‌పాల్ యొక్క కార్యకలాపాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.

## 15. లోక్‌పాల్‌కి ఫిర్యాదు చేయడం :

1. చట్టం యొక్క నియమాలకు లోబడి ఏ వ్యక్తియైనా లోక్‌పాల్‌కి ఫిర్యాదు చేయవచ్చును.

   ఫిర్యాదు చేసిన వ్యక్తి చనిపోతే అతని వారసుడు కొనసాగించవచ్చును. లేదా అతడు నిర్ణయించిన వ్యక్తి అయినా అతని తరఫున కొనసాగించవచ్చును. దేశంలో ఎక్కడ నుండి అయినా ఫిర్యాదు చేయవచ్చును. లోక్‌పాల్ ఆ ఫిర్యాదుని సరియైన ఆఫీసరు వద్దకు బదిలీ చేయాలి.

2. తెల్ల కాగితం మీద ఫిర్యాదు రాసి యివ్వవచ్చును. అయితే లోక్‌పాల్ చట్టంలోని నిబంధనలు పాటించాలి.

    2A పార్లమెంటుకి వార్షిక నివేదిక పంపిన తరువాత కాంప్ట్రోలరు, ఆడిటర్ జనరల్ ఆ కేసుల్ని లోక్‌పాల్‌కి పంపిస్తారు. చట్టప్రకారం లోక్‌పాల్ చర్య తీసుకుంటుంది.

3. ఫిర్యాదు అందగానే అది బాధింపబడిన వాని నుండి వచ్చిందా, రక్షణ కావాలని కోరడమా అనేది లోక్‌పాల్ నిర్ణయిస్తుంది.

4. వచ్చిన ఫిర్యాదుని తప్పనిసరిగా లోక్‌పాల్ పరిష్కరించాలి. ఫిర్యాదు యివ్వబడిన వ్యక్తి చెప్పిన వివరణ విన్న తరువాతనే కేసుని మూసివేయాలి. అతనికి చెప్పే అవకాశం యివ్వాలి.

## 16. లోక్‌పాల్ విచారించదగ్గ విషయాలు :

చట్టానికి లోబడి ఒక పబ్లిక్ సర్వెంటు చేత లేక ఆ పబ్లిక్ సర్వెంటుతో తీసుకొనబడిన ఫిర్యాదు అతని అంగీకారంతో విచారణ మొదలుపెట్టాలి. అది బాధితుని నుండి కావచ్చును లేదా నేరారోపణ అయి ఉండవచ్చును.

ఆ కేసుని సుమోటోగానైనా స్వీకరించవచ్చును. లేదా ప్రభుత్వం ఆదేశం ప్రకారమైనా స్వీకరించవచ్చును. అయితే అది నేరారోపణ కావచ్చును లేదా బాధితుని నుండి అయినా కావచ్చును.

## 17. విచారణ అక్కర్లేని విషయాలు :

1. ఈ చట్టప్రకారం లోక్‌పాల్ యీ క్రింది విషయాలలో విచారణ జరపకూడదు.

    (i) ఫిర్యాదు చేసిన వ్యక్తి యింకొక చట్టం ప్రకారం ఊరట పొందినప్పుడు

    (ii) న్యాయస్థానం ఆ కేసుని విచారించినప్పుడు

    (iii) ఆ కేసు ఒక కోర్టులో పెండింగ్‌గా ఉన్నప్పుడు

    (iv) ఎక్కువకాలం కేసు నడుస్తున్నప్పుడు

2. పార్లమెంటుకి చెందిన ప్రిసైడింగ్ ఆఫీసరు అంగీకారంతో వారు కేసుని తీసుకున్నప్పుడు

3. ప్రవర్తన సరిగా లేకపోయినా, అవినీతి జరిగినా, రక్షణ కోరినా యీ సెక్షన్ కింద లోక్‌పాల్ విచారణ జరపవచ్చును.

**18. ఫిర్యాదులు, విచారణలకు సంబంధించిన అవకాశాలు :**

i) (a) ఫిర్యాదు అందగానే అది నేరారోపణా, లేక బాధితుని వద్ద నుండి వచ్చినదా, లేదా స్వయంగా పెట్టినదా అనే విషయాన్ని డాక్యుమెంట్లు పరిశీలించి ప్రాథమిక విచారణ చేయాలా లేక నేరుగా విచారణ చేయాలా లోక్‌పాల్ నిర్ణయిస్తుంది. లేదా ప్రాథమిక విచారణ జరపడానికి ఎవరినైనా పంపవచ్చును. ఆ విచారణ జరపడానికి లేక జరిపించడానికి తగిన కారణం ఉందో లేదో పరిశీలిస్తుంది. ప్రాథమిక విచారణ ఫలితాన్ని ఫిర్యాదు చేసిన వానికి తెలియజేస్తుంది.

కేసు మూసిన వేసిన తరువాత దానికి సంబంధించిన డాక్యుమెంట్లు ప్రతి నెల వెబ్‌సైట్‌లో పెట్టి కేసు మూసివేయడానికి గల కారణాలు కూడా తెలియజేయాలి. ఆ వివరాలు ఏ వ్యక్తి కోరినా సమాచార హక్కు చట్టం ప్రకారం అతనికి అందజేయాలి.

ఫిర్యాదుదారుని ఉద్దేశాల ప్రకారంగా జరిగిందని భావించి, ఆ కారణం చేత ఫిర్యాదుని తిరస్కరించకూడదు. అన్నింటినీ వీడియో తీయాలి. ఎవరు అడిగినా తగిన పైకం చెల్లిస్తే వారికి నకలు యివ్వాలి.

(b) కేసు యొక్క పరిస్థితుల్ని బట్టి ప్రాథమిక విచారణ జరగాలి. అవసరమైతే పబ్లిక్ సర్వెంటు యొక్క వివరణ కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

ప్రాథమిక విచారణ పూర్తి చేసిన తరువాత ఆ కేసుని మూసివేయడమా లేక కొనసాగించడమా అనే నిర్ణయం ఒక నెలలోగా తీసుకోవాలి గరిష్టంగా మూడు నెలలోగా తీసుకోవాలి. ఒకవేళ నెలలోగా ప్రాథమిక విచారణ పూర్తి కాకపోతే దానికి గల కారణాలను రాతపూర్వకంగా తెలియజేయాలి. అందరికీ వాటిని అందుబాటులో ఉంచాలి.

(c) ఆకాశరామన్న ఫిర్యాదులు తీసుకోబడవు. ఎవరు ఫిర్యాదు చేశారో వారిని లోక్‌పాల్ గుర్తించాలి. ఒకవేళ ఫిర్యాదు చేసిన వ్యక్తి అజ్ఞాతంగా ఉండదలచుకుంటే అనుమతి యివ్వాలి.

(ii) ప్రత్యక్షంగా గాని, లేక ప్రాథమిక విచారణ జరిపిన తరువాతగాని విచారణ జరపదలచుకుంటే –

(a) డాక్యుమెంట్లు భద్రంగా ఉండేటట్లు చూడాలి.

(b) విచారణలో ఒక దశలో లేక విచారణ పూర్తయిన తరువాత ఫిర్యాదు యొక్క నకలును, లేదా విచారణ ఫలితం యొక్క నకలును పబ్లిక్ సర్వెంటుకి, ఫిర్యాదుదారునికి పంపాలి.

(c) పబ్లిక్ సర్వెంట్, ఫిర్యాదుదారు దాని మీద యిచ్చిన అభిప్రాయాల్ని వినాలి. వారికి చెప్పే అవకాశం యివ్వాలి. అలా వారు చెప్పిన దానిని అందరి ముందూ వినాలి. లేదా కొన్ని పరిస్థితులలో రాతలో ఉంచాలి. అది పబ్లిక్‌కి సంబంధించినది కాకపోయినా, న్యాయం కోసం దానిని కెమేరాలో బంధించి ఉంచాలి.

ఒక పబ్లిక్ సర్వెంటు మీద విచారణ జరిపేటప్పుడు, యింక ఎవరూ కూడా చర్య తీసుకోవడానికి వీలు లేదు.

(iv) ప్రాధమిక విచారణ జరుగుతూ ఉండగా, దానిని కొనసాగించాలని లోక్‌పాల్ అనుకుంటే, మధ్యగతంగా ఒక ఆర్డరు జారీ చేసి, పబ్లిక్ అథారిటీని చర్య తీసుకోకుండా ఉండమని రికమండ్ చేయాలి. దానివల్ల అపకారం జరగకుండా ఉంటుంది. అయితే పబ్లిక్ అథారిటీ ఆ ఆర్డరుని అనుమతించవచ్చును. లేదా తిరస్కరించవచ్చును. అది ఆర్డరు అందిన 15 రోజులలోగా జరగాలి. నిరాకరించడం సరికాదని అనుకుంటే లోక్‌పాల్ హైకోర్టుని ఆశ్రయించవచ్చును.

(v) విచారణ సమయంలో శిక్ష విధించడానికి అవకాశం ఉందని లోక్‌పాల్ భావిస్తే నిందితుల స్థిర, చరాస్తులు జాబితా తయారు చేసి ప్రకటించాలి. ప్రకటన జరిగిన తరువాత కేసును బదిలీ చేయడానికి వీలులేదు. శిక్ష ఖరారు అనుకున్నప్పుడు జరిగిన నష్టపరిహారాన్ని నిందితులు చెల్లించాలి.

(vi) ఒక పబ్లిక్ సర్వెంటు మీద విచారణ జరుగుతున్నప్పుడు ఆ పబ్లిక్ సర్వెంటుని పదవిలో ఉంచాలా, కొంతకాలం సస్పెండు చేయాలి అనేది లోక్‌పాల్ రికమండ్ చేస్తాడు. అలా పదవిలో కొనసాగిస్తే సాక్ష్యాల్ని అతడు తారుమారు చేయవచ్చు. పబ్లిక్ అథారిటీ అతని రికమండేషన్‌ని అంగీకరించవచ్చును. లేదా తిరస్కరించవచ్చును. తిరస్కరిస్తే లోక్‌పాల్ హైకోర్టును ఆశ్రయించవచ్చును.

(vii) విచారణ జరుగుతున్నప్పుడు ఏ దశలోనైనా లోక్‌పాల్ మధ్యంతర ఉత్తరువులు యిచ్చి, తగిన చర్య తీసుకోమని చెప్పవచ్చును. ఎందువల్ల అనగా–

(a) పబ్లిక్ సర్వెంటు పబ్లిక్ ప్రాపర్టీనీ లేదా పబ్లిక్ రెవెన్యూని వృధా చేయవచ్చును.

(b) పబ్లిక్ సర్వెంటు యొక్క ప్రభావాన్ని అరికట్టడానికి

(c) పబ్లిక్ సర్వెంటు అవినీతి ద్వారా సంపాదించిన దానిని దాచకుండా ఉండడానికి

అయితే పబ్లిక్ అథారిటీ లోక్‌పాల్ చేసిన రికమండేషన్‌ను అంగీకరించవచ్చును లేదా తిరస్కరించవచ్చును. ఆ పరిస్థితులలో లోక్‌పాల్ హైకోర్టును ఆశ్రయించవచ్చును.

(viii) విచారణ పూర్తయిన తరువాత పబ్లిక్ సర్వెంటు శిక్షార్హుడని లోక్‌పాల్ భావిస్తే అతడు పదవి నుండి తప్పుకునేటట్లుగా ఆర్డరు యివ్వవచ్చును. కాని యిటువంటి చర్య మంత్రులకు, పార్లమెంటు సభ్యులకు, న్యాయమూర్తులకు వర్తించదు. వారి విషయంలో లోక్‌పాల్ రాష్ట్రపతికి తన రికమండేషన్ పంపాలి. రాష్ట్రపతి దానిని అంగీకరించవచ్చును లేదా తిరస్కరించవచ్చును. ఈ కార్యక్రమం ఒక నెలలోగా పూర్తి కావాలి.

(ix) లోక్‌పాల్ యొక్క కార్యక్రమాలన్నీ అందరికీ తెలియజేయబడాలి. సమాచార హక్కు చట్టం క్రింద ఎవరు కోరినా వారికి యివ్వాలి. కాని అలా యివ్వడం వల్ల విచారణకు ఆటంకం కలగకూడదు.

### 19. నష్టపరిహారం, శిక్షలు :

1988వ సంవత్సరపు అవినీతి నిరోధక చట్టం ప్రకారం నిందితునికి శిక్షపడితే ప్రభుత్వానికి జరిగిన నష్టం గణించాలి. ఆ నష్టాన్ని నిందితులకు సమానంగా పంచాలి. వారి నుండి ఆ నష్టపరిహారాన్ని పొందాలి.

### 19(A) శిక్షలు :

నిందితుడని తేలితే రెండు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించాలి. అది జీవితఖైదు కూడా కావచ్చును. నిందితుడు సంయుక్త కార్యదర్శి అయినా, మంత్రి అయినా,

లోక్‌పాల్ అయినా, లోక్‌పాల్ సభ్యుడయినా పది సంవత్సరాలు కారాగార శిక్షకు తక్కువ కాకూడదు.

నిందితుడు వ్యాపారస్తుడైతే పబ్లిక్‌కి జరిగిన నష్టానికి పదిరెట్లు జరిమానా కట్టాలి. అతని వద్ద అంత ధనం లేకపోతే డైరక్టర్ల నుండి వసూలు చేయాలి.

**హైకోర్టు, సుప్రీంకోర్టుల న్యాయమూర్తులకు శిక్ష :**

**19B1.** హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్ని లోక్‌పాల్ చైర్‌పర్సన్‌ని విచారించాలి.

2. ఆ విచారణ మొదట ప్రాథమికంగా జరగాలి. దాని వల్ల చట్టప్రకారం సాక్ష్యాల వల్ల నిందితుడు అవునో కాదో తెలుస్తుంది. ఈ విచారణ లోక్‌పాల్ సభ్యుడు చేసి, లోక్‌పాల్ అంతటికీ ఫలితాన్ని తెలియజేయాలి.

3. లోక్‌పాల్ యొక్క ఫుల్‌బెంచి ఆమోదిస్తే తప్ప కేసుని విచారించకూడదు.

4. అటువంటి కేసును పోలీసు సూపరింటిండెంటు తన బృందంతో విచారణ జరపాలి.

5. శిక్ష విధించడానికి ఫుల్‌బెంచి యొక్క ఆమోదం కావాలి.

**20. ఫిర్యాదు చేసిన వానికి రక్షణ :**

1. వృత్తిరీత్యాగాని, భౌతికంగా గాని భయం కలిగితే లోక్‌పాల్ యొక్క రక్షణ కోరవచ్చును.

2. అటువంటి ఫిర్యాదు వస్తే లోక్‌పాల్ యీ క్రింది విధంగా పాటించాలి.

   (a) వృత్తిరీత్యా భయపెడితే, ఆ ఫిర్యాదు అందిన నెలలోగా ఆ ఫిర్యాదు నిజమైనదని ఋజువయితే, లోక్‌పాల్ యొక్క ఆర్డరుననుసరించి సంబంధిత అధికారులు చర్య చేపట్టాలి.

   (b) ఫిర్యాదు నిజమని తేలితే, ఒక నెలలోగా లోక్‌పాల్ అలా వేధించినవారికి (ప్రభుత్వోద్యోగులకి) చట్టప్రకారం శిక్ష విధించేటట్లు సంబంధిత అధికారులకు ఆర్డరు యిస్తాడు. అయితే నిందితునికి ఆ విషయం గురించి వివరించే అవకాశం యివ్వాలి. ఇవ్వకుండా శిక్ష విధించకూడదు.

   (c) భౌతికంగా బాధిస్తే లోక్‌పాల్ విచారణ జరపాలి. అది నిజమయితే లోక్‌పాల్ సంబంధిత అధికారులకు నిందితుల్ని చట్టప్రకారం శిక్షించమని ఆర్డరు



P.C. 222/D\SRI LAKSHMI\ANNA HAJARE\ANNA HAJARE\PROOF

పంపుతాడు. పోలీసులకు వారిపై క్రిమినల్ కేసులు పెట్టమని రికమండ్ చేస్తాడు. ఫిర్యాదుదారునికి తక్షణ భయం ఉంటే లోక్‌పాల్ వెంటనే స్పందిస్తాడు.

(d) ఫిర్యాదుదారు భౌతికంగా యిదివరకే బాధింపబడి ఉంటే, అది నిజమైనదని నిరూపిస్తే, 24 గంటలలో లోక్‌పాల్ సంబంధిత అధికారులకు చట్టప్రకారం నిందితులపై చర్య తీసుకోమని ఆదేశిస్తూ, ఫిర్యాదుదారుని భద్రత కోసం నిందితుల మీద క్రిమినల్ చర్యలు తీసుకోమని రికమండ్ చేస్తాడు. అప్పుడు ఫిర్యాదు చేసినవానికి భద్రత కలుగుతుంది.

(e) అవినీతి నిరోధక చట్టం ప్రకారం నేరచర్య ఉన్నట్లయితే, నిందితుడు శిక్షార్హుడైతే, ఆ ఫిర్యాదును ప్రత్యేక బృందానికి అప్పగించి నెలలోగా విచారణ పూర్తి చేయమని లోక్‌పాల్ ఆదేశిస్తాడు.

(f) అవినీతి నిరోధక చట్టప్రకారం కాక ఏ యితర చట్ట ప్రకారమయినా ఫిర్యాదు వస్తే లోక్‌పాల్ ఆ చట్టపరిధిలో ఉన్న సంబంధిత ప్రత్యేక బృందాన్ని నెలలోగా పూర్తి చేయమని ఆదేశిస్తాడు.

(g) పై (f) ప్రకారం లోక్‌పాల్ ఆదేశాలివ్వడమే కాక, ఆ బృందానికి విచారణ ఎలా జరపాలో సూచనలిస్తాడు.

(h) భౌతికంగా భయపెట్టబడిన వ్యక్తి లేదా భౌతికంగా బాధింపబడిన వ్యక్తి నేరుగా లోక్‌పాల్ చైర్‌పర్సన్‌ని కలవవచ్చును. చైర్‌పర్సన్ ఆ వ్యక్తిని 24 గంటలలోగా కలిసి చట్ట ప్రకారం చర్య తీసుకుంటాడు.

3. ఒక ఫిర్యాదుదారుడు తాను అజ్ఞాతంగా ఉండాలని కోరితే లోక్‌పాల్ అనుమతిస్తాడు. ఆ ప్రకారమే చర్య తీసుకోమని సూచనలిస్తాడు.

4. భౌతికంగా భయపెట్టడం, బాధించడం వంటివి మళ్ళీ జరగకుండా పబ్లిక్ అధికారులకి లోక్‌పాల్ ఆదేశాలిస్తాడు.

5. ఇటువంటి ఫిర్యాదులు స్వీకరించడానికి, పరిష్కరించడానికి తగిన నియమాల్ని లోక్‌పాల్ తయారు చేస్తాడు.

## 21. బాధితులకు పరిష్కార విధానాలు :

### సిటిజన్స్ ఛార్టర్ :

1. ఈ చట్టం అమలులోకి వచ్చిన సంవత్సరంలోగా ప్రతి పబ్లిక్ అధికారి సిటిజన్ ఛార్టరు తయారు చేసి, ఆచరణలోకి తీసుకుని రావాలి.
2. పౌరులకు ఏమి చేయాలో, ఏ సౌకర్యాలు కల్పించాలో ఛార్టర్‌లో వివరించాలి. ఎంతకాల పరిధిలో వాటిని కల్పించాలో కూడా తెలియజేయాలి.
3. ప్రతి పబ్లిక్ అధికారి ఒక పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ అధికారిని నియమించాలి. ఛార్టరు ఉల్లంఘన జరిగితే ఫిర్యాదుదారు ఆ అధికారిని కలియవచ్చును. ఆఫీసు ఉన్న చోట ఒక పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారి ఉండాలి. ఈ అధికారి హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంటు అయినా అయి ఉండాలి లేదా సీనియరు అయి ఉండాలి.
4. ప్రతి పబ్లిక్ అధికారి ఏడాదికి ఒకసారి సిటిజన్ ఛార్టర్‌లో పబ్లిక్ యొక్క సలహాల ప్రకారం ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసరు ముందు మార్పులు, చేర్పులు చేయాలి.
5. పబ్లిక్ అధికారిని తాను చెప్పిన ప్రకారం సిటిజన్ ఛార్టర్‌లో మార్పులు చేయమని లోక్‌పాల్ ఆదేశించవచ్చును. ఆ మార్పులు లోక్‌పాల్ త్రిసభ్య బెంచి ఆమోదించాలి. ఛార్టర్ యొక్క కాలపరిమితిని పెంచకూడదు. దానిలోని అంశాలు తగ్గించకూడదు.

## 21A. బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించడం పరిష్కరించడం :

1. ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసరు ఎంతమంది విజిలెన్స్ ఆఫీసర్లు కావాలో తెలియజేస్తారు. వారిని అపిలేట్ గ్రీవెన్స్ ఆఫీసర్లని అంటారు. వారు గ్రీవెన్స్ తీసుకుంటారు. పరిష్కరిస్తారు. వీరు ఆ పబ్లిక్ అధికారికి సంబంధించి ఉంటారు.
2. ఒక పౌరుని గ్రీవెన్స్‌కి నెలలోగా పరిష్కారం లభించకపోతే అతడు అపిలేట్ గ్రీవెన్స్ ఆఫీసరుకి ఫిర్యాదు చేయవచ్చును. ఆ ఫిర్యాదు వెంటనే పరిష్కరించవలసినది అయితే అతడు త్వరగానే ఆ ఫిర్యాదుని స్వీకరించవచ్చును.
3. ఫిర్యాదు సిటిజన్ ఛార్టర్‌కి సంబంధించినది కాకపోతే, అపిలేట్ గ్రీవెన్స్ ఆఫీసరు ఫిర్యాదు అందిన నెలలోగా ఆ ఫిర్యాదుని తిరస్కరించడమో లేదా పబ్లిక్ అధికారిని దానిని చట్ట ప్రకారం, కాల పరిమితిలో పరిష్కరించమని ఆదేశిస్తాడు. ఫిర్యాదుదారు చెప్పిన దానిని విన్న తరువాత సంతృప్తి చెందకపోతే తిరస్కరించవచ్చును.

4. అపిలేట్ గ్రీవెన్స్ ఆఫీసర్‌కి అందిన ఫిర్యాదు విజిలెన్స్ దృష్ట్యా జరుగుతుంది. అయితే రెండు షరతులున్నాయి.

    (i) పబ్లిక్ గ్రీవెన్స్ ఆఫీసరు సిటిజన్ ఛార్టర్‌లో ఉన్న సమస్యల్ని సంతృప్తికరంగా పరిష్కరించకపోతే –

    (ii) సిటిజన్ ఛార్టర్‌లో లేని సమస్యలు అపిలేట్ గ్రీవెన్స్ ఆఫీసరు యొక్క ఆర్డర్‌ను ఉల్లంఘిస్తే

5. ప్రతి కేసును యీ క్రింది విధంగా పరిష్కరించాలి.

    (i) గ్రీవెన్స్‌ని పరిష్కరించడానికి అందిన ఫిర్యాదు సరిగా పరిష్కరించబడకపోతే, ఫిర్యాదు చేసిన వాని వివరాలను విన్న తరువాత జీతాలు యిచ్చే అధికారికి అపిలేట్ గ్రీవెన్స్ అధికారి ఆ అధికారుల జీతాల నుండి డబ్బును తగ్గించి యిమ్మని ఆదేశాలిస్తాడు. అది ఒకరోజు ఆలస్యానికి 250/– రూపాయిలకు తగ్గకుండా ఉండాలి. సిటిజన్ ఛార్టర్‌లో విధించిన గడువులోగా వసూలు చేయాలి.

    (ii) ఆ విధంగా వసూలు చేసిన డబ్బుని ఫిర్యాదుదారునికి అందజేయమని ఆదేశిస్తాడు.

    (iii) అధికారులు నైతికంగా పరిష్కారం చేశామనీ, అవినీతి మార్గంలో వెళ్ళలేదనీ నిరూపణ కావాలి. అలా కాకపోతే అపిలేట్ గ్రీవెన్స్ ఆఫీసరు ఆ ఆఫీసర్లని శిక్షించవచ్చును.

**21B. శిక్షలలో తారతమ్యాలు :**

విజిలెన్స్ ఆఫీసర్లు యిచ్చే ఫిర్యాదులు స్వీకరించబడతాయి.

**21C. వాటిని యీ క్రింది విధంగా పరిష్కరించాలి.**

1. ఫిర్యాదు వచ్చిన మూడు నెలలలోగా విజిలెన్స్ ఆఫీసరు విచారణ జరపాలి. నివేదికను ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసరుకి పంపాలి.

2. నివేదిక అందిన 15 రోజులలోగా ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసరు త్రిసభ్య విజిలెన్స్ ఆఫీసర్లను నియమించాలి. వారు డిప్యూటీ విజిలెన్స్ ఆఫీసర్లై ఉండాలి. విచారణ జరపని వారై ఉండాలి.

3. ఆ త్రిసభ్య కమిటీ విచారణ చేసిన విజిలెన్స్ అధికారి చెప్పిన వివరాలు వింటారు.
4. ప్రతిరోజు త్రిసభ్య కమిటీ విజిలెన్స్ ఆఫీసరు చెప్పే వివరాలు వింటూ ఆ ప్రభుత్వ ఉద్యోగులకు చిన్న శిక్ష లేక పెద్ద శిక్షను విధిస్తారు. త్రిసభ్య కమిటీ ఏర్పడిన ఒక నెలలో ఆర్డర్లు పంపారు. ప్రభుత్వ ఉద్యోగులపై అధికారులకు ఏ శిక్ష విధించాలో రికమండ్ చేస్తారు.
5. త్రిసభ్య కమిటీ యిచ్చిన ఆర్డర్‌ని సవాలు చేస్తూ ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసరుకి తెలియజేయాలి. అతడు వారు చెప్పిన వివరాల్ని విని ఒక నెలలోగా ఆర్డరు యివ్వాలి.

## 22. లోక్‌పాల్‌లోని ఉద్యోగులు, అధికారులు :

### ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసరు :

1. ప్రతి పబ్లిక్ అథారిటీలోను ఒక ఛీఫ్ విజిలెన్స్ అధికారి ఉంటాడు. అతనిని లోక్‌పాల్ నియమిస్తాడు.
2. వారిని పబ్లిక్ అథారిటీ నుండి నియమించకూడదు.
3. అవినీతి కేసుల్ని నిజాయితీగా, సమర్ధవంతంగా పరిష్కరించగలిగినవాడై ఉండాలి.
4. అతడు ఫిర్యాదుల్ని స్వీకరించి, సంబంధిత పబ్లిక్ అథారిటీలకు ఫిర్యాదు అందిన రెండు రోజులలోగా పంపాలి.
5. లోక్‌పాల్ యిచ్చిన అన్ని బాధ్యతల్ని నెరవేర్చాలి. ఫిర్యాదుల్ని లోక్‌పాల్ చెప్పిన విధంగా పరిష్కరించాలి.

   ఫిర్యాదుల్ని విచారణ చేయడానికి లోక్‌పాల్ యొక్క విచారణ శాఖకి పంపాలి.

   సంయుక్త కార్యదర్శి, అంతకంటె ఎక్కువ హోదా కలిగినవారిని ఛీఫ్ విజిలెన్స్ అధికారి చేపట్టకూడదు. వాటిని లోక్‌పాల్ చేపట్టాలి. అటువంటి ఫిర్యాదుల విచారణకి లోక్‌పాల్ యితర పబ్లిక్ అథారిటీల నుండి ముగ్గురు ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్లతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తాడు.
6. లోక్‌పాల్ తరఫున ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసరు అన్ని గ్రీవెన్స్‌లను స్వీకరించి, పరిష్కరిస్తాడు. పబ్లిక్ గ్రీవెన్స్ ఆఫీసరు ద్వారా సంతృప్తికరమైన పరిష్కారం లభించకపోతే ఆ పౌరుడు లోక్‌పాల్‌కి దరఖాస్తు చేసుకోవాలి.

7. ఎంతమంది ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్లను నియమించాలో లోక్‌పాల్ నిర్ణయిస్తాడు.
8. ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్లు, విజిలెన్స్ ఆఫీసర్లు విచారణ చేసి శిక్షలు విధిస్తారు.

## 23. లోక్‌పాల్ ఉద్యోగులు మొదలైనవారు :

1. లోక్‌పాల్ యొక్క కార్యకలాపాలు నిర్వర్తించడానికి అవసరమైన ఆఫీసర్లు, ఉద్యోగులు నియమింపబడతారు.
2. ఎటువంటి ఆఫీసర్లు, ఉద్యోగులు కావాలో లోక్‌పాల్ నిర్ణయిస్తాడు.
3. ఉద్యోగుల వర్గీకరణ, నియామకం, ప్రత్యేక షరతులు, ప్రత్యేక జీతాలు లోక్‌పాల్ నిర్ణయిస్తాడు.

   నిజాయితీ లేనివారిని నియమించడు. డెప్యుటేషన్ మీద వచ్చి లోక్‌పాల్‌లో పని చేస్తున్నవారికి కూడా రెగ్యులర్ ఉద్యోగుల షరతులే వర్తిస్తాయి.
4. విచారణ నిమిత్తం లోక్‌పాల్ యీ క్రిందివారిని ఉపయోగించుకోవచ్చును.
   (a) కేంద్రప్రభుత్వంలోని ఆఫీసరైనా.
   (b) ఇతర ప్రభుత్వాల సమ్మతితో వారి ఆఫీసర్లనైనా
   (c) ప్రైవేటు విచారణ సంఘాల నుండైనా తీసుకోవచ్చును.
5. ఆ విధంగా తీసుకున్న ఆఫీసర్లు లోక్‌పాల్ యొక్క నియమ నిబంధనలకు లోబడి పని చేయాలి.
6. స్వంత ఆఫీసర్లను కూడా లోక్‌పాల్ ఉపయోగించుకోవచ్చును. ఇతర ప్రభుత్వాల నుండి వచ్చిన వారిని డెప్యుటేషన్ ద్వారా పరిమిత కాలానికిగాని, శాశ్వతంగాగాని ఉపయోగించుకోవచ్చును. ప్రైవేటు వ్యక్తులను కూడా తాత్కాలికంగాను, శాశ్వతంగాను ఉపయోగించుకోవచ్చును.
7. కేంద్ర ప్రభుత్వంలోని ఆఫీసర్లకు యిచ్చే జీతాలు, అలవెన్సులకంటె ఎక్కువగా యిచ్చి నిజాయితీపరుల్ని, సమర్థుల్ని నియమించవచ్చును. అయితే ప్రధానమంత్రి యొక్క సలహా తీసుకోవాలి.
8. వివిధ స్థాయిలలో ఉద్యోగుల సంఖ్యని పెంచడం లేదా తగ్గించడం గాని లోక్‌పాల్‌కి అధికారం ఉంది. పని భారం, ఆర్థిక పరిస్థితి, షరతులు మొదలైనవాటిని పరిగణనలోకి తీసుకోవాలి.

## 24. తొలగించడం, పొదుపు :

1. కేంద్ర విజిలెన్స్ కమీషన్ చట్టాన్ని మార్చవచ్చు, కొన్ని అంశాల్ని తొలగించవచ్చు.
2. అంతేకాక, యీ చట్టం కింద జరిగిన ఏ చర్య అయినా కొనసాగించవచ్చును, పూర్తి చేయవచ్చును.
3. కేంద్ర విజిలెన్స్ కమీషన్ వద్ద పెండింగుగా, అపరిష్కృతంగా ఉన్న విచారణలు, క్రమశిక్షణాచర్యలు మొదలైనవాటిని లోక్‌పాల్ కొత్తగా విచారణ మొదలు పెట్టవచ్చును.
4. కేంద్ర విజిలెన్స్ కమీషన్‌లో ఉన్న కార్యదర్శిగాను, యితర ఆఫీసర్ల పదవుల్ని తొలగించి వారిని లోక్‌పాల్ కార్యదర్శిగాను, యితర ఆఫీసర్లుగాను నియమించ వచ్చును. వారి జీతాలు మొదలైనవి మార్పు చేయనంతవరకు యిదివరకటి జీతాలు మాత్రమే వారికి యివ్వబడతాయి.
5. అదేవిధంగా కేంద్రప్రభుత్వ శాఖలన్నింటినీ, కేంద్రమంత్రుల్ని, కార్పొరేషన్లని, కంపెనీలని, స్థానిక అధికారుల్ని వాటి ఉద్యోగులతో సహా లోక్‌పాల్‌కి బదిలీ చేయవచ్చును.
6. విజిలెన్స్ శాఖలలో పని చేస్తున్న డెప్యుటేషన్ మీద లోక్‌పాల్‌కి బదిలీ అయితే వారు అయిదేళ్ళ కాలం అక్కడ పని చేయవచ్చును. లోక్‌పాల్ వారిని ఎపుడైనా తిరిగి పంపించివేయవచ్చును.
7. ఏ శాఖ నుండి ఆఫీసర్లు లోక్‌పాల్‌కి బదిలీ అయ్యారో ఆ ఆఫీసర్ల మీద మొదటి శాఖకి అధికారం ఉండదు.
8. లోక్‌పాల్ ఉద్యోగుల్ని విజిలెన్స్ శాఖలకు ఒకే శాఖ కాకుండా నియమిస్తూ ఉండవచ్చు. అయితే ఒకే శాఖకి చెందినవారిని అదే శాఖలో పని చేయించకూడదు.
9. విజిలెన్స్ యొక్క విచారణ ఏ ఆఫీసరు మీద జరిగితే ఆ ఆఫీసర్ని నియమించ కూడదు.

## 25. లోక్‌పాల్ యొక్క విచారణా విభాగం :

1. విచారణా విభాగం లోక్‌పాల్‌కి ఉంటుంది.
2. అవినీతి నిరోధక చట్టం ప్రకారం విచారణ విభాగం యొక్క ఆఫీసర్లకి లోక్‌పాల్ నిర్ణయించిన స్థాయిలలోని ఆఫీసర్లని విచారించడానికి ఢిల్లీ ప్రత్యేక పోలీసు సంస్థకి ఉన్న అధికారం ఉంటుంది.

3. విచారణకి సంబంధించిన ఢిల్లీ ప్రత్యేక పోలీసు బృందాన్ని లోక్‌పాల్‌కి ఉద్యోగులు, జీతాలు మొదలైన వాటితో సహా బదిలీ చేయవచ్చును.
4. అటువంటి ప్రత్యేక పోలీసు బృందం లోక్‌పాల్ యొక్క విచారణా విభాగం అవుతుంది.
5. బదిలీలు కాబడిన వారిపై కేంద్రప్రభుత్వానికి అధికారం ఉండదు.
6. జీతాలు, అలవెన్స్‌లు మొదలైనవి యధాతథంగానే ఉంటాయి.
7. ఈ ప్రత్యేక బృందం లోక్‌పాల్‌కి సంబంధించిన అన్ని కేసులను విచారించవచ్చును.
8. విచారణ పూర్తి అయిన తరువాత ఆ కేసుని లోక్‌పాల్ యొక్క సంబంధిత శాఖకు నివేదించాలి.

## 26. లోక్‌పాల్ యొక్క ఆఫీసర్లపైనా, ఉద్యోగుల పైనా ఫిర్యాదులు :

1. లోక్‌పాల్ యొక్క ఆఫీసర్లపైనా, ఉద్యోగులపైనా వచ్చిన ఫిర్యాదుల్ని ప్రత్యేకంగా విచారణ చేయాలి.
2. అటువంటి ఫిర్యాదులు అవినీతి, నిజాయితీ లేకపోవడం మొదలైనవాటికి సంబంధించి ఉండాలి.
3. అటువంటి నేరం జరిగినప్పుడు లోక్‌పాల్ యొక్క వెబ్‌సైట్‌లో వివరాలతో సహా ఉంచాలి. అది గుప్తంగా ఉండాలని నిందితుడు కోరితే గుప్తంగా ఉంచవచ్చు.
4. ఫిర్యాదు అందిన నెలలోగా దానిని పరిష్కరించాలి.
5. ఫిర్యాదుల్ని భారతీయ శిక్షాస్మృతి ప్రకారం విచారణ నిర్వహించాలి.
6. నేరం ఋజువయిందని భావిస్తే నిందితునికి గల అధికారాల్ని తొలగించాలి. కొంతకాలం పదవి నుండి తొలగించాలి.
7. నేరం ఋజువయితే లోక్‌పాల్‌లో ఆ వ్యక్తి పని చేయకూడదు. లోక్‌పాల్ ఉద్యోగి నేరస్తుడయితే అతనిని తొలగించవచ్చును. డెప్యుటేషన్ ఉద్యోగి అయితే తిరిగి అక్కడకు పంపిస్తూ అతనిని తొలగించవలసినదిగా రికమండ్ చేయవచ్చును. అయితే అతడు చెప్పిన వివరాల్ని విన్న తరువాతే శిక్ష విధించాలి. ఇటువంటి ఆర్డర్‌ని విచారణ పూర్తయిన 15 రోజులులోగా యివ్వాలి.

8. త్రిసభ్య కమిటీ విచారణ నిర్వహించాలి. కాని ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసరు. అంతకంటె ఎక్కువ స్థాయి గల ఆఫీసర్లని లోక్‌పాల్ యొక్క పూర్తి బెంచి నిర్వహించాలి.
9. లోక్‌పాల్ తన ఉద్యోగులపై వచ్చిన ఫిర్యాదుల్ని నిజాయితీగా పారదర్శకంగా విచారించాలి.

## 27. రక్షణ :

1. చైర్ పర్సన్ మీద గాని, ఉద్యోగుల మీద గాని వారు బాధ్యతతో కార్యకలాపాల్ని నిర్వహించినప్పుడు వారి మీద శిక్షగాని, చట్ట ప్రకారం చర్యగాని తీసుకోకూడదు.
2. చట్టం దృష్ట్యా నేరమని భావించినప్పుడు తప్ప ఏ యితర కారణాల చేతనైనా లోక్‌పాల్ యొక్క కార్యకలాపాలు బాగా లేవని నిందించకూడదు.

## 28. ఇతర విషయాలు :

పబ్లిక్ సర్వెంట్లు వారి ఆస్తి వివరాలు తెలియజేయాలి.

1. చట్టంలోని సెక్షన్2(12) (a) నుండి (c) వరకూ గల నియమాలకు చెందిన వారు కాక యితరులు ప్రతి యేడాది జూన్ 30వ తేదీలోగా తమ ఆస్తి వివరాల్ని తెలియజేయాలి. 2(12) (a) నుండి (c) వరకు గల సెక్షన్ల పరిధిలో ఉన్నవారు లోక్‌పాల్ నిర్ణయించిన రూపంలో పై విధంగానే ఆస్తి వివరాలు తెలియజేయాలి.
2. ఆ స్టేట్‌మెంట్లు అన్నింటినీ 31, ఆగస్టు నాటికి వెబ్‌సైట్‌లో ఉంచాలి.
3. అటువంటి వివరాలు సకాలంలో అందకపోతే వెంటనే సమర్పించవలసినదిగా పై ఆఫీసరు తెలియజేస్తాడు. మరుచటి నెలలో కూడా అతడు సమర్పించకపోతే అతని జీతం, అలవెన్స్‌లు అతడు సమర్పించేవరకు ఆపాలి.
4. సెక్షన్ 176 IPC సెక్షన్ క్రింద లోక్‌పాల్ అతని మీద చర్య తీసుకోవచ్చును.

## 28A. అవినీతి ద్వారా అక్రమార్జన :

1. ఆస్తి వివరాలు సమర్పించేముందే ఆస్తిని సంపాదిస్తే, దానిని తెలియజేయకపోతే అది అవినీతిగా అక్రమార్జనగా చెప్పవచ్చును. అవి స్థిరాస్తులుకాని, చరాస్తులు కాని కావచ్చు.
2. అటువంటి ఆస్తుల్ని పబ్లిక్ సర్వెంటు లేదా అతని కుటుంబం వద్ద గాని కనుక్కుంటే అవి అక్రమార్జనే.

3. అటువంటి ఆస్తి ఎలా వచ్చిందో అతడు వివరించడానికి అతనికి 15 రోజులు గడువు యిస్తారు.

   (a) సబ్‌సెక్షన్ (1) ప్రకారం అతడు ఆస్తి వివరాలు ముందే తెలియజేసినా
   (b) సబ్‌సెక్షన్ (2) ప్రకారం ఆ ఆస్తులు అతని స్వంతంగానే నిర్ణయించబడతాయి.

4. పబ్లిక్ సర్వెంటు ఆ ఆస్తిని గురించి సంతృప్తికరమైన వివరాలు చెప్పకపోతే, ఆ ఆస్తిని లోక్‌పాల్ స్వాధీనం చేసుకోవచ్చును.

5. ఈ ఆస్తుల్ని నోటీసు యిచ్చిన తరువాత యితరుల పేర్ల మీద బదిలీ చేస్తే ఆ బదిలీలు చెల్లవు.

6. లోక్‌పాల్ ఆ సమాచారాన్ని వృత్తి పన్ను విభాగానికి తెలియజేసి సరియైన చర్య తీసుకోమని కోరుతుంది.

7. లోక్‌పాల్ యిచ్చిన నోటీసును సవాలు చేస్తే, దానిని కోర్టువారు రెండు నెలలలోగా పూర్తి చేసి తీర్పు యివ్వాలి. అయితే కోర్టులో విచారణ పూర్తయిన 30 రోజులలోగా సవాలు చేయాలి.

8. స్వాధీనం చేసిన ఆస్తుల్ని వేలం వేసి వచ్చిన డబ్బులో సగం కన్సాలిడేటెడ్ నిధిలో జమ చేయాలి. మిగిలిన దానిని లోక్‌పాల్ స్వంత పరిపాలన కోసం వినియోగించవచ్చును.
   కోర్టులో సవాలు చేస్తే వేలం వేయకూడదు.

**28 B :**

1. పార్లమెంటుకి ఎన్నికలు జరిగిన మూడు నెలలలోగా లోక్‌పాల్ అభ్యర్థుల ఆస్తి వివరాల్ని వృత్తిపన్ను విభాగంతోను, ఎన్నికల కమీషన్‌తోను కలిసి పరిశీలిస్తుంది. రాబడి కంటె ఆస్తి ఎక్కువగా ఉంటే తగిన చర్యలు తీసుకుంటుంది.

2. పార్లమెంటు సభ్యుడు ఏ రకమైన అవినీతికి పాల్పడినా, లంచం తీసుకున్నట్లు ఋజువైనా అతని మీద లోకసభ స్పీకరుకి గాని, రాజ్యసభ చైర్ పర్సన్‌కిగాని ఫిర్యాదు చేయాలి. వాటిని క్రింది విధంగా పరిష్కరించాలి.

   (a) ఫిర్యాదుని ఎథిక్స్ కమిటీకి అందిన నెలలోగా పంపాలి.
   (b) ఎథిక్స్ కమిటీ ఒక నెలలోగా నిర్ణయం తీసుకుంటుంది.

## 29. పనులు పంచడం, అధికారాలు యివ్వడం :

1. లోక్‌పాల్‌లోని ఉద్యోగాలకి సరియైన అధికారాలు యివ్వడం, వారికి తగిన కార్యకలాపాలు యివ్వడం లోక్‌పాల్ చేస్తాడు.
2. వారు చేసిన కార్యక్రమాలన్నీ లోక్‌పాల్ చేసినట్లుగానే పరిగణింపబడతాయి.

ఈ క్రింది కార్యక్రమాల్ని యితరులకు యివ్వకూడదు. వాటిని బెంచీలే తీసుకోవాలి.

1. శిక్ష విధించడానికి అనుమతించడం.
2. ప్రభుత్వ ఉద్యోగిని తొలగించమని ఆజ్ఞ యివ్వడం

3. సెక్షన్ (10) ప్రకారం లోక్‌పాల్‌లోని ఆఫీసర్ల మీద, ఉద్యోగుల మీద వచ్చిన ఫిర్యాదుల మీద ఆదేశాలివ్వడం.
4. గ్రీవెన్స్‌లు కాక యితర ఫిర్యాదుల మీద ఆదేశాలివ్వడం.

## 30. కాలపరిమితులు :

1. ఫిర్యాదు అందిన నెలలోగా ప్రాధమిక విచారణ పూర్తి చేయాలి. అలా చేయకపోతే విచారణాధికారి వివరణ యివ్వాలి.
2. ఫిర్యాదు ఏ నేరారోపణ మీద వచ్చినా ఆరు నెలలలోగా లేక ఏడాదిలోగా విచారణ పూర్తి కావాలి.
3. లోక్‌పాల్ చేపట్టిన విచారణలు ఏడాదిలోగా పూర్తి చేయాలి. ప్రత్యేక పరిస్థితుల్లో మరికొంత వ్యవధి తీసుకోవచ్చు.

## 30A. సమాచార హక్కు యొక్క పారదర్శకత :

1. లోక్‌పాల్ ప్రతి సమాచారాన్ని వెబ్‌సైట్‌లో ఉంచాలి.
2. ఒక పౌరుడు సమాచారం కోసం లోక్‌పాల్ నియమించిన ప్రత్యేక సభ్యునికాని, కేంద్ర సమాచార కమీషన్‌ని కాని అడగవచ్చును. ఒకసారి అడిగిన తరువాత ఏ అధికారి వద్దకు వెళ్ళకూడదు.

## 31. కొన్ని రకాల ఫిర్యాదులకు శిక్షలు :

1. ఏ ఆధారం లేకుండా పరిహసించడానికి సమాచారం కోరితే లోక్‌పాల్ తగిన జరిమానా వేయవచ్చును. కాని ఆ సమాచారం అడిగిన వ్యక్తి సరియైన జవాబు చెప్పకపోతేనే జరిమానా విధించాలి.

2. అటువంటి జరిమానాల్ని భూ రెవెన్యూ చట్టప్రకారం వసూలు చేయాలి.
3. ఒకసారి ఫిర్యాదు చేస్తే దానిని వెనక్కి తీసుకోవడానికి వీలులేదు.

**31A. అవినీతి నిరోధక పద్ధతులు :**

1. లోక్‌పాల్ స్వయంగా గాని, యితరుల ద్వారా తన పరిధిలో ఉన్న ఉద్యోగుల గురించి తరచు పర్యవేక్షించాలి. భవిష్యత్తులో అవినీతి జరగకుండా చూడాలి.
2. ఫిర్యాదుదారులకి ఆర్థిక బహుమతులు యిచ్చే విధానాన్ని లోక్‌పాల్ తయారు చేయాలి. ఆ బహుమానం లోక్‌పాల్ స్వాధీనం చేసుకున్న ఆస్తిలో పది శాతానికి మించకూడదు.

**32. నియమాలు తయారు చేసే అధికారం :**

1. ప్రభుత్వం లోక్‌పాల్ యొక్క అనుమతితో సక్రమంగా చట్టంలోని అంశాలు అమలు జరిగేటట్లుగా నియమాలు తయారు చేసి గెజిట్‌లో ప్రకటించాలి.
2. ఆ నియమాలు యీ క్రింది వాటికి వర్తిస్తాయి.
   (i) లోక్‌పాల్ యొక్క చైర్‌పర్సన్‌కిగాని, సభ్యులకు గాని యిచ్చే అలవెన్సులు, పెన్షన్, పని నిబంధనలు
   (ii) సివిల్ కోర్టు యొక్క అధికారాలు లోక్‌పాల్‌కి ఉన్నాయి.

2A) లోక్‌పాల్ సక్రమంగా పని చేయడానికి లోక్‌పాల్‌ని నియమాలను తయారు చేయవచ్చును.
   (i) లోక్‌పాల్ యొక్క ఉద్యోగుల జీతాలు, అలవెన్సులు, ఉద్యోగుల నియామకాలు, వాటి షరతులు మొదలైనవాటికి
   (ii) లోక్‌పాల్ కేసుల్ని రిజిస్టర్ చేసే విధానం, శిక్షను అమలు జరపడం.
   (iii) ఇతర విషయాలను గురించి నియమాలు తయారు చేయడం.

3. ఈ చట్టం ప్రకారం ఏ నియమాన్ని తయారు చేసినా, ఆ నియమం చేయడానికి కారణాలు పార్లమెంటు ఉభయసభల ముందు ఉంచాలి.
4. కాల పరిమితులకు లోక్‌పాల్‌బద్ధులై ఉండాలి. దాని కోసం లోక్‌పాల్ పనిభారాన్ని బట్టి అన్ని స్థాయిలలోను ఎంతమందిని నియమించాలో, ఎంత ఖర్చు అవుతుందో చూడాలి.

## 33. ఆటంకాలు తొలగించడం :

రాష్ట్రపతి లోక్‌పాల్ సలహాతో యీ క్రింది అవకాశాలు కల్పించవచ్చును.

(i) చట్టంలోని అవకాశాలు సమర్ధవంతంగా పనిచేయడానికి.

(ii) కేంద్ర విజిలెన్స్ కమీషన్ వద్ద అపరిష్కృతంగా ఉన్న కేసుల విచారణను లోక్‌పాల్ కొనసాగించడానికి.

## 34. నిబంధనలు తయారు చేసే అధికారం :

సంస్థ సక్రమంగా పని చేయడానికి, సమర్ధవంతంగా పని చేయడానికి నిబంధనలు తయారు చేసే అధికారం లోక్‌పాల్‌కి ఉంది.

## 35. ఇతర చట్టాలన్నింటికీ యీ చట్టందే పై చేయిగా ఉంటుంది.

## బిల్లుకి సవరణలు

**ఈ బిల్లులో తరువాత చేసిన మార్పులు :**

1. లోక్‌పాల్‌ని ఎన్నుకోవడంలో రాజకీయ జోక్యం ఉంది. దీనిలో ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, యిద్దరు సుప్రీంకోర్టు యువన్యాయమూర్తులు, యిద్దరు హైకోర్టు యువన్యాయమూర్తులు, కాంప్ట్రోలరు, ఆడిటరు జనరల్, ప్రధాన ఎన్నికల కమీషనరు సభ్యులుగా ఉంటారు.

   మార్పు చేయకముందు ఉపరాష్ట్రపతి, లోక్‌సభ స్పీకరు, యిద్దరు సుప్రీంకోర్టు సీనియరు న్యాయమూర్తులు, యిద్దరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, విశ్రాంత సైన్యాధికారి (అయిదు నక్షత్రాల జనరల్) జాతీయ మానవ హక్కుల కమీషన్ చైర్ పర్సన్, కాంప్ట్రోలర్, ఎన్నికల కమీషనర్ ప్రధాన అధికారి మొదలైన వారు సభ్యులుగా ఉండేవారు. (దీనిని చాలామంది విమర్శించారు)

2. ఎంపిక చేసే విధానంలో యిదివరకు ప్రకటనల ద్వారా ఎంపిక చేసేవారు. కొత్త విధానంలో, ఒక సెర్చ్ కమిటీలో అయిదుగురు సభ్యులుంటారు. వారిని ఆడిటర్ జనరల్, ప్రధాన ఎన్నికల కమీషనర్ మొదలైన వారి నుండి ఎంపిక చేస్తారు. సెర్చ్ కమిటీ ఖాళీల సంఖ్యకి మూడు రెట్లు ఎక్కువమంది సభ్యుల్ని ఎంపిక చేస్తారు.



D.G. 999/D\SRI LAKSHMI\ANNA HA JARAE\ANNA HA JARAE\1 PROOF

ఇదివరకు ప్రకటనల ద్వారా తీసుకునేవారు. వారి రికమండేషన్‌తో అభ్యర్థుల జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచుతారు. కమిటీయే వారి నుండి ఎంపిక చేస్తుంది.

3. ఇదివరకు సంయుక్త కార్యదర్శి, అంతకు ఎక్కువ స్థాయి నిందితులకి పదేళ్ళు కారాగార శిక్ష ఉండేది. దీనిలో శిక్ష చాలా కఠినంగా ఉండాలని మార్పు చేయడం జరిగింది.

   ఇదివరకు రెండేళ్ళు కఠిన కారాగార శిక్ష లేదా జీవిత ఖైదు శిక్ష ఉండేది. దీనిలో శిక్ష ఒక సంవత్సరం మాత్రమే.

4. లోక్‌పాల్‌కి ఉండవలసిన అర్హతలు యిదివరకు అతడు నేర చరితుడు కాకూడదు. 40 సంవత్సరాలకి తక్కువ ఉండకూడదు అని ఉంది. దీనిలో అతడు భారతపౌరుడై ఉండాలని చేర్చబడింది.

   ముఖ్యమైన అంశాలు మార్చలేదు. లోక్‌పాల్ నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తూంది. సుమోటోగా చర్య తీసుకునే అధికారం ఉంది. పోలీసు అధికారాలున్నాయి.

# 13

## ప్రభుత్వ లోక్‌పాల్ బిల్లుకి, సివిల్ సొసైటీ లోక్‌పాల్ బిల్లుకి తేడాలు

1. ప్రభుత్వ బిల్లులో లోక్‌పాల్‌కి నేరుగా పబ్లిక్ నుండి ఫిర్యాదులు స్వీకరించే అధికారం గాని సుమోటోగా చర్య తీసుకునే అధికారం లేదు. ప్రజలు తమ ఫిర్యాదుల్ని లోక్‌సభ స్పీకర్‌గాని, రాజ్యసభ చైర్‌పర్సన్‌కి గాని ఫిర్యాదు చేస్తారు. వారు లోక్‌పాల్‌కి పంపిన ఫిర్యాదుల్ని మాత్రమే లోక్‌పాల్ విచారణ చేస్తుంది. దీనివల్ల లోక్‌పాల్ యొక్క అధికారం తగ్గుతుంది. ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా ఉంటుంది. ముఖ్యంగా ప్రభుత్వం పంపించే కేసులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండేవారిని గురించే ఉంటాయి. ప్రభుత్వం తన పక్షాన్ని రక్షించుకుంటుంది.

   సివిల్ సొసైటీలో లోక్‌పాల్‌కి సుమోటోగా విచారణచేసే అధికారం ఉంది. నేరుగా ఫిర్యాదులు స్వీకరించే అవకాశం ఉంది. ఎవరి అనుమతి అవసరం లేదు.

2. ప్రభుత్వ బిల్లులో లోక్‌పాల్ ఒక సలహా సంఘంలాంటిదే. ఒక కేసుని విచారించిన తరువాత నివేదికను సంబంధిత అధికారికి పంపాలి. లోక్‌పాల్ పంపిన నివేదిక

మీద చర్య తీసుకోవాలా లేదా అనే అధికారం ఆ అధికారికే ఉంది. క్యాబినెట్ మంత్రుల విషయంలో ప్రధానమంత్రికే అధికారం ఉంది. ప్రధానమంత్రి విషయంలో, పార్లమెంటు సభ్యుల విషయంలో, లోక్‌సభకి గాని రాజ్యసభకిగాని అధికారం ఉంది. సంయుక్త ప్రభుత్వమైతే లోక్‌పాల్ పంపిన నివేదిక మీద చర్య తీసుకోవడానికి ప్రధానమంత్రి తన క్యాబినెట్ మంత్రుల మీద ఆధారపడవలసి ఉంటుంది.

సివిల్ సొసైటీలో లోక్‌పాల్ ఒక సలహా సంఘంకాదు. విచారణ చేయడానికిగాని, శిక్ష విధించడానికిగాని అధికారం ఉంది. ఏ ప్రభుత్వ ఉద్యోగి మీదనైనా క్రమశిక్షణ చర్య తీసుకోవచ్చు.

3. ప్రభుత్వ బిల్లుకి సరియైన చట్టభద్రత లేదు. లోక్‌పాల్‌కి పోలీసు అధికారం యివ్వలేదు. F.I.R. తయారు చేయడానికి అవకాశం లేదు. ప్రాధమిక విచారణకే పరిమితం. లోక్‌పాల్ యొక్క నివేదికను అంగీకరించిన, F.I.R. ఎవరు తయారు చేస్తారు? శిక్ష ఎవరు వేస్తారు? లాయర్‌ని ఎవరు నియమిస్తారు?

   సివిల్ సొసైటీలో లోక్‌పాల్‌కి పోలీసు అధికారాలు ఉన్నాయి. F.I.R. తయారు చేయవచ్చును. క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చును. శిక్షలు విధించవచ్చును.

4. ప్రభుత్వ బిల్లులో C.B.I. యొక్క పాత్ర ఏమిటో వివరించలేదు. C.B.I. లోక్‌పాల్ ఒకే కేసుని విచారించగలరా? C.B.I. కి రాజకీయ నేతల్ని విచారించే అధికారం పోతుంది. అందువల్ల వారు సురక్షితంగా ఉండగలరు.

   సివిల్ సొసైటీలో ఏ C.B.I. శాఖ అయితే అవినీతి కేసుల్ని విచారణ చేస్తుందో అది లోక్‌పాల్‌తో కలిసి పోతుంది. అది స్వతంత్రంగా, న్యాయబద్ధంగా చర్య తీసుకోగలదు.

5. ప్రభుత్వ బిల్లులో అకారణంగా ఫిర్యాదు చేసేవారిపై కఠిన శిక్షలుంటాయి. అటువంటి ఫిర్యాదు చేసిన వారిని లోక్‌పాల్ జైలు శిక్ష విధించే అధికారం ఉంది. ఫిర్యాదు నిజమైతే జైలుకి పంపడానికి వీలు లేదు. ఈ బిల్లు అటువంటి అబద్ధపు ఫిర్యాదుల్ని భయపెట్టడానికి మాత్రమే పనికి వస్తుంది.

   సివిల్ సొసైటీలో అబద్ధపు ఫిర్యాదు చేసిన వారికి జరిమానా విధించవచ్చు. లోకాయుక్త శిక్ష విధించడానికి, క్రమశిక్షణా చర్య తీసుకోవడానికి అధికారాలు ఉన్నాయి.

6. ప్రభుత్వ బిల్లులో లోక్‌పాల్ యొక్క పరిధి పార్లమెంటు సభ్యులు, ప్రధానమంత్రుల వరకే. ఉద్యోగుల మీద లేదు. అవినీతి కేసులలో ఆఫీసర్లు, రాజకీయ నాయకులు జోక్యం కలుగజేసుకుంటారు. కాబట్టి ప్రభుత్వం యొక్క ప్రతిపాదన ప్రకారం ఛీఫ్ విజిలెన్స్ కమీషన్, లోక్‌పాల్ విచారణ చేస్తాయి. విజిలెన్స్ కమీషన్ ధనవంతుల గురించి విచారిస్తే, లోక్‌పాల్ రాజకీయ నాయకుల గురించి విచారిస్తుంది. అందువల్ల కేసు యొక్క రికార్డులు ఒకరి వద్దనే ఉండిపోతాయి. ప్రభుత్వం దానిలో కలగజేసుకోదు. కాని యిద్దరు విచారిస్తే వ్యతిరేక ఫలితాలు రావచ్చు.

సివిల్ సొసైటీలో లోక్‌పాల్ యొక్క పరిధి రాజకీయ నాయకులు, ఉద్యోగులు, న్యాయమూర్తులు వరకు ఉంది. ఛీఫ్ విజిలెన్స్ కమీషన్ లోక్‌పాల్‌లో కలిసిపోతుంది.

ప్రభుత్వ బిల్లులో ముగ్గురు న్యాయమూర్తుల త్రిసభ్య కమిటీ ఉంది. వారు విశ్రాంత న్యాయమూర్తులై ఉండాలి. న్యాయస్థానానికే ఎందుకు పరిమితమయిందో తెలియదు. విశ్రాంత న్యాయమూర్తుల మీద ప్రభుత్వం యొక్క ప్రభావం ఉంటుంది.

సివిల్ సొసైటీలో లోక్‌పాల్‌లో పదిమంది సభ్యులుంటారు. ఒక ఛైర్ పర్సన్ ఉంటాడు. సభ్యులలో నలుగురు న్యాయవాదులై ఉండాలి. వారు న్యాయమూర్తులే కానక్కర్లేదు. మిగిలిన వారిని ఎవరినైనా సభ్యులుగా తీసుకోవచ్చును.

8. ప్రభుత్వ బిల్లులో సెలక్షన్ కమిటీలో ఉపరాష్ట్రపతి ప్రధానమంత్రి ఉభయసభల నాయకులు, ప్రతిపక్ష నాయకులు, న్యాయశాఖామంత్రి, హోం శాఖామంత్రి ఉంటారు. ఉపరాష్ట్రపతి తప్ప మిగిలినవారందరూ రాజకీయనాయకులే. వారి అవినీతిని లోక్‌పాల్ విచారిస్తుంది. అయితే ప్రత్యక్షంగా తేడాలు రావచ్చు. సెలక్షన్ కమిటీ ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతుంది. ప్రభుత్వమే చివరిగా ఎంపిక చేస్తుంది. అందువల్ల ప్రభుత్వం బలమైన లోక్‌పాల్‌ని నియమించదు.

సివిల్ సొసైటీలో సెలక్షన్ కమిటీలో న్యాయవ్యవస్థ ఉంటుంది. ఛీఫ్ ఎన్నికల కమీషనర్, కాంప్ట్రోలరు, ఆడిటర్ జనరల్, అంతర్జాతీయ బహుమతి పొందినవారు (నోబెల్ బహుమతి మొదలైనవి) మేగ్‌సేసే బహుమతి పొందినవారు ఉంటారు. కాబట్టి సెలక్షన్ పారదర్శకంగా ఉంటుంది.

9. ప్రభుత్వ మిల్లులో లోక్‌పాల్‌కి ప్రధానమంత్రిని విచారణ చేసే అధికారం లేదు.

సివిల్ సొసైటీలో అటువంటి ఆంక్షలు లేవు.

10. ప్రభుత్వ బిల్లులో విచారణ జరపడానికి ఆరు నెలల నుండి ఒక ఏడాది వరకు గడువు యిచ్చారు. ప్రస్తుతం పాటించడం లేదు.

సివిల్‌సొసైటీలో ఒక ఏడాదిలోగా విచారణ పూర్తి చేయాలి. తప్పనిసరి అయితే యింకొక ఏడాదిలోగా పూర్తి చేయాలి.

11. ప్రభుత్వ బిల్లులో ధనవంతుల అవినీతి స్పృశించలేదు. వారు వారి ఉద్యోగాలలో ఏ చర్యా జరగకుండా కొనసాగుతారు.

సివిల్ సొసైటీలో లోక్‌పాల్ వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారం ఉంది. వారిని పదవి నుండి తొలగించవచ్చు.

12. ప్రభుత్వబిల్లులో న్యాయమూర్తులపై చర్య గురించి ప్రస్తావించలేదు.

సివిల్‌లో అటువంటి అవకాశం ఉంది.

13. ప్రభుత్వ బిల్లులో లోక్‌పాల్ ఏ ఫిర్యాదుల్ని విచారణ చేయాలో స్పీకరు నిర్ణయిస్తాడు.

సివిల్‌లో పౌరుల నుండి వచ్చే వాటిని లోక్‌పాల్ తిరస్కరించలేదు.

14. ప్రభుత్వ బిల్లులో పౌరుల గ్రీవెన్స్‌లను పరిష్కరించే విధానం సక్రమంగా లేదు. పౌరులు లంచాలు యివ్వవలసి వస్తుంది.

సివిల్‌లో ఒక కాల పరిమితిలో లోక్‌పాల్ పౌరుల ఫిర్యాదులకు పరిష్కారం చూపించాలి. జరిమానాలు విధించి ఆ డబ్బుని ఫిర్యాదుదారునికి యివ్వవచ్చును.

15. ప్రభుత్వ బిల్లులో అవినీతికి వ్యతిరేకంగా ఆందోళన చేసేవారికి రక్షణ కల్పించే అధికారం లేదు.

సివిల్‌లో అటువంటి రక్షణ కల్పించబడింది.

16. ప్రభుత్వ బిల్లులో అక్రమార్జన చేసినవారి నుండి డబ్బు వసూలు చేయడం లేదు. అవినీతిపరుడు జైలుకు వెళ్ళి తిరిగి వచ్చిన తరువాత ఆ డబ్బుని అనుభవిస్తున్నాడు.

సివిల్‌లో ఆ డబ్బుని వసూలు చేసే అవకాశం ఉంది.

17. ప్రభుత్వ బిల్లులో అవినీతికి చాలా తక్కువ శిక్ష ఉంది. 6 నెలల నుండి 7 సంవత్సరాలు వరకు జైలుశిక్ష ఉంది.

సివిల్‌లో కనీసం అయిదు సంవత్సరాల నుండి జీవిత ఖైదు వరకు ఉంది.

# 14


# అన్నాకి మద్దతు పలికిన వ్యక్తులు

అన్నాలో వజ్ర సంకల్పం ఉందని బయటికి తెలియదు. గాంధీజీలాగే ఆయన నిరాహార దీక్షలు చేపట్టాడు. అయిదు రోజుల్లోనే చిన్న విప్లవాన్ని లేవదీయగలిగాడు. అతడు రాలేగాంవ్‌ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దాడు. ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌కి ప్రజల సంక్షేమం గురించీ, అవినీతిని తొలగించడం గురించీ లేఖలు రాశాడు.

అయిదు అంశాలతో ప్రధానికి లేఖ రాశాడు. 1. ఇతరులు తనను ప్రోత్సహించడం వల్ల ఉద్యమం చేపట్టానని 2. తనకు ఓర్పు లేదనీ, 3. ప్రభుత్వానికి తాను ఎదురు తిరిగాననీ, 4. ప్రభుత్వ లోక్‌పాల్ బిల్లుని వ్యతిరేకిస్తున్నాననీ 5. ప్రభుత్వం తనతో మాట్లాడాలనుకున్నా తాను అవకాశం యివ్వలేదనీ– మొదలైన విషయాలకు తగిన సమాధానాలు యిచ్చాడు.

**అమీర్‌ఖాన్ మద్దతు :**

అన్నాహజారే చేపట్టిన ఉద్యమానికి అందరూ మద్దతు ప్రకటించాలని అమీర్‌ఖాన్ ప్రకటించాడు. అతడు అన్నాకి 2011వ సంవత్సరం, ఏప్రిల్ 6వ తేదీన లేఖ రాశాడు. దానిలో అన్నాకి పూర్తి మద్దతు యిస్తున్నాననీ, తాను ప్రధానమంత్రికి లేఖ రాశాననీ, అన్నా చేపట్టిన ఉద్యమాన్ని నిర్లక్ష్యం చేయవద్దనీ రాశాడు.



**బాలీవుడ్ నుండి మద్దతు :**

1. ప్రితీష్‌నంది అనే సినీ నిర్మాత 2. అనుపమ్‌ఖేర్ 3. విశాల్‌దడ్లానీ అనే గేయ రచయిత 4. మధుర్ భండార్కర్ 5. అతుల్‌కస్బేకర్ 6. శోభాడే 7. శిల్పాశెట్టి 8. బిపాసాబసు 8. పూరబ్ కోహ్లి 9. అనుభవ్ సిన్హా 10. దయామీర్జా 11. ఉదయ్‌చోప్రా 12. మంది రాబేడీ 13. శేఖర్ కపూర్

**ఇతరులు :**

1. అరవింద్‌కేజ్రీవాల్ 2. కిరణ్‌బేడీ 3. స్వామి అగ్నివేశ్

ఆమరణ నిరాహారదీక్ష ముగించి వచ్చిన అన్నాకి రాలేగాంవ్ గ్రామస్తులు అఖండ స్వాగతం పలికారు. స్వాగత కార్యక్రమం యాదవ్‌బాబా మందిరంలో జరిగింది. ఒక ఏనుగు, అయిదు గుర్రాలు ఊరేగింపులో పాల్గొన్నాయి.

# 15

# అవార్డులు

1. పద్మభూషణ్ – 1992, ఏప్రిల్ 6న రాష్ట్రపతి ఆర్. వెంకట్రామన్ చేతుల మీదుగా సంఘ సేవకు యివ్వబడింది.
2. పద్మశ్రీ – 1990, మార్చి 24న రాష్ట్రపతి ఆర్. వెంకట్రామన్ చేతుల మీదుగా సంఘ సేవకు యివ్వబడింది.
3. ప్రియదర్శిని వృక్షమిత్ర – భారత ప్రభుత్వం యిచ్చింది.
4. కృషిభూషణ్ – మహారాష్ట్ర ప్రభుత్వం యిచ్చింది.
5. యంగ్ ఇండియా, మ్యాన్ ఆఫ్ ద ఇయర్ – 1988లో యివ్వబడింది.
6. పాల్‌మిట్టల్‌నేషనల్ అవార్డు – 2000లో నెహ్రూ సిద్ధాంత్ కేంద్ర ట్రస్ట్, లూధియానా వారు యిచ్చారు.
7. ట్రాన్స్‌పెరెన్సీ, ఇంటర్నేషనల్ ఇంటెగ్రిటీ అవార్డు – 2003లో యిచ్చారు.
8. గాంధీగ్రామ్ డాక్టరేట్ డిగ్రీ – గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్ 2005లో దిండిగల్ వారు యిచ్చారు.

9. వివేకానంద సేవా పురస్కార్ - 1996లో సంఘసేవకు యిచ్చారు (కలకత్తా).
10. శిరోమణి అవార్డు - 1997, ఫిబ్రవరి 22న సంఘ సేవకు సంగ్మా యిచ్చారు.
11. మహావీర్ పురస్కార్ - 1997, ఏప్రిల్2న సంఘసేవకు యిచ్చారు.
12. దివాలిబెన్ మెహతా అవార్డు - 1999, జనవరి 8న సంఘసేవకు యిచ్చారు.
13. కేర్ ఇంటర్నేషనల్ అవార్డు-1998, మే 8న అభివృద్ధి కార్యక్రమాలకు యివ్వబడింది.
14. జెయింట్స్ ఇంటర్నేషనల్ అవార్డు - 2000, సెప్టెంబరు 4న యిచ్చారు.
15. బసవశ్రీ ప్రశస్తి అవార్డు - 2000, జూన్4న యిచ్చారు.
16. నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు - 1999, ఫిబ్రవరి 14న యిచ్చారు.
17. విశ్వ-వాత్సల్యం, సంత్‌బల్ అవార్డు - నైతికతకు, మానవతకు యిచ్చారు.
18. జన్‌సేవా పురస్కార్ - 1998, ఫిబ్రవరి 28న యిచ్చారు.
19. రోటరీ ఇంటర్నేషనల్ మానవ సేవా పురస్కార్ - 1998, ఫిబ్రవరి 21న యిచ్చారు.

# 16

# అన్నా సూక్తులు (జంతర్‌మంతర్ నుండి)


1. ఆనందం అనేది బయట నుండి రాదు. లోపలి నుండి మానవ సేవ ద్వారా కలుగుతుంది.
2. అవినీతిపరులైన మంత్రులు దేశద్రోహులు.
3. నిన్న నా రక్తపోటు తగ్గిపోయింది. కాని యీ రోజు యధాస్థితికి వచ్చింది. కారణం నాకు జాతి యొక్క బలం ఉంది.
4. ఈ రోజు మనం గాంధీజీ వలె లేము. మన కోరికల్ని తీర్చకపోతే ఛత్రపతి శివాజీ అవుతాం.
5. నేను దేశం కోసం బ్రతుకుతాను, దేశం కోసమే మరణిస్తాను.
6. యువకులు దేశాభ్యుదయం కోసం నడుం బిగించాలి.
7. ఎవరైతే తన గ్రామాన్ని మార్చుతారో వారికే ఎన్నికలలో నిలబడే హక్కు ఉంది.
8. ఈ ఉద్యమంలో నాకు మద్దతు యిచ్చిన వారందరికీ కృతజ్ఞతలు. ఈ ఆమరణ నిరాహార దీక్ష ఉన్నంతకాలం ప్రతి ఒక్కరినీ శాంతియుతంగా ఉండమని కోరుతున్నాను. అహింసాయుతంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుని వెళ్ళండి.



అరుణ్ జైట్లీతో అన్నాహజారే



నిరాహారదీక్ష విరమణ సందర్భంగా...




రాలేగాఁవ్ సిద్ధి ముఖద్వారం

# అన్నాహజారే



విక్టరీ పబ్లిషర్స్
# 30-17-3ఎ, వారణాసి వారి వీధి, సీతారాంపురం,
విజయవాడ - 520 002. ఫోన్ : 0866-2444156